: fb.com/vaartha Digital
WWW.VAARTHA.COM
epaper.vaartha.com
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు
7-6-2025 శనివారం
సంపుటి: 31 సంచిక: 126
పేజీలు: 12 వెల: 6.50

# మరో ముంబయిలా విశాఖ



స్టేట్ ఎనర్జీ ట్రాన్సిషన్ రోడ్ మ్యాప్‌పై ఏపీ, నీతి ఆయోగ్, ఐఎస్ఈజీ ఫౌండేషన్ మధ్య ముఖ్యమంత్రి సమక్షంలో అవగాహనా ఒప్పందం జరిగిన దృశ్యం

### వచ్చే ఏడేళ్లలో సత్వర అభివృద్ధికి చర్యలు
### 8 జిల్లాలతో విశాఖ ఎకనమిక్ రీజియన్
### 2032 నాటికి 120 బిలియన్ డాలర్ల ఎకానమీ
### మూలపేట-కాకినాడ మధ్య బీచ్‌రోడ్డు అభివృద్ధి
### నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం చంద్రబాబు

**అమరావతి, జూన్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** సంపదను సృష్టించే ఆదాయవనరుల రాష్ట్రాబివృద్ధికి కీలకమని, తమ ఆలోచన విధానాలు నిరంతం ఆ దిశలో ఉంటాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను ఆంధ్రప్రదేశ్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తీర్చిదిద్దాలని అధికాకులకు సూచించారు. 2032 నాటికి 120 బిలియన్ డాలర్ల సంపద సృష్టి ఈ రీజియన్ నుంచి జరగాలని అధికారులకు సూచించారు. వచ్చే ఏడేళ్లలో విశాఖను మరో ముంబై నగరంలా తీర్చిదిద్దాలని నిర్దేశించారు. విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ పరిధిలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, ఏఎస్ఆర్, మన్యం.. మొత్తం 8 జిల్లాల పరిధిలో ఎకనమిక్ యాక్టివిటీ పెరిగేలా ప్రాజెక్టులు నెలకొల్పాలన్నారు. 8 జిల్లాల్లో వివిధ ప్రాజెక్టుల కోసం లక్ష ఎకరాలు గుర్తించాలని అధికారులను ఆదేశించారు. 36 వేల చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం, 15.5 మిలియన్ జనాభా కలిగివున్న విశాఖ రీజియన్‌లో ప్రస్తుతం 49బిలియన్ డాలర్ల జీడీడీపీ నమోదవు తోందని, 2032 నాటికి 20 నుంచి 24 లక్షల మేర ఉద్యోగాలు పెరిగేందుకు అవకాశం ఉండటంతో ఈ ప్రాంతం రాష్ట్ర పురోగతిలో కీలకం కానుందన్నారు. శుక్రవారం సచివాలయంలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో 'విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్‌గా అభివృద్ధి చేసే అంశంపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. 6 పోర్టులు, 7 మాన్యుఫాక్చరింగ్ నోడ్లు, 17 మేజర్ వ్యవసాయ క్షేత్రాలు, 6 సర్వీస్ హబ్స్, 12 పర్యాటక హబ్స్‌తో విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. దీనిపై నీతి ఆయోగ్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పోర్టు, ఐటీ, వ్యవసాయం, పర్యాటకం, హెల్త్ కేర్, పట్టణీకరణ, మౌలికవసతుల కల్పన ఇలా 7 గ్రోత్ డ్రైవర్లుగా రూపొందించిన ప్రణాళికలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం అత్యంత ప్రాధాన్యమైన 41 ప్రాజెక్టులను చేపట్టాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలోదేశంలోని టాప్ 3 స్టీల్ పరిశ్రమలతో స్టీల్ హబ్‌గా తీర్చిదిద్దడం అలాగే పెట్రో కెమికల్స్, గ్యాస్ గ్రిడ్, పోర్టుల అభివృద్ధి, పెట్రోకెమికల్స్ మెడికల్ టెక్, షిప్ బిల్డింగ్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, క్లీన్ టెక్, లేబర్ ఇంటెన్సివ్ మాన్యుఫాక్చరింగ్‌పై దృష్టి పెట్టాలని నిర్ణయం.

వచ్చే 7 ఏళ్లలో ఐటీ రంగంలో కనీసం 4 నుంచి 5 లక్షల ఉద్యోగాల కల్పన జరిగేలా లక్ష్యం. డేటా సెంటర్లు, స్టార్టప్‌లుఇన్నోవేషన్ సెంటర్లు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడం. ప్రస్తుతం కొనసాగుతున్న 4 రైల్వే ప్రాజెక్టులతో పాటు అదనంగా 2032 కల్లా మరో 7 కొత్త రైల్వే ప్రాజెక్టులు పూర్తిచేయడం. మాన్యుఫాక్చరింగ్ నోడ్స్, పోర్టులకు అనుకూలించేలా కొత్తగా 9 రోడ్డు ప్రాజెక్టులు చేపట్టడం. 202830 కల్లా 77 కి.మీ. మేర నిర్మించే వైజాగ్ మెట్రో ప్రాజెక్టుపై చర్చించారు.దేశంలోని టాప్ 3స్టీల్ పరిశ్రమలతో స్టీల్ హబ్‌గా తీర్చి దిద్దడం. అలాగే పెట్రో కెమికల్స్, గ్యాస్ >>2



ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన జమ్ము-కాశ్మీర్‌లోని చీనాబ్ వంతెనను శుక్రవారం ప్రారంభించిన అనంతరం త్రివర్ణ పతాకాం చేతపట్టుకుని వంతెనపైనుంచి నడిచి వెళ్లిన ప్రధాని మోడీ

## జమ్ముకాశ్మీర్ పర్యాటకరంగంపై పాకిస్థాన్ కుట్రలు: ప్రధాని మోడీ 2లో

## కర్ణాటక సిఎం కార్యదర్శి, ఇంటెలిజెన్స్ చీఫ్ ఔట్ 2లో



## ఆగస్టు 3న 'నీట్' పిజి పరీక్ష
### 'సుప్రీం' అనుమతి

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** వైద్య విద్యలోని పోస్ట్ గ్రాడ్యుయేట్ (పిజి) కోర్సుల ప్రవేశాలకు నిర్వహించే నీట్ పిజి-2025 పరీక్షను దేశ వ్యాప్తంగా ఆగస్టు 3న నిర్వహించనున్నారు. నీట్ పిజి-2025 పరీక్షను నిర్వహించడానికి నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్(ఎన్ఇడి)కి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. నీట్ పిజి పరీక్షకి సంబంధించి సుప్రీంకోర్టు మే 30న కీలక ఆదేశాలు జారీచేస్తూ.. జూన్15న జరగనున్న నీట్ పిజి- 2025 పరీక్షను ఒక షిఫ్ట్‌లోనే నిర్వహించాలని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ ఎన్.వి. అంజారియా ధర్మాసనం స్పష్టం చేసింది. మే 30న సుప్రీంకోర్టు జారీచేసిన ఆదే శాల మేరకు తమ టెక్నాలజీ భాగస్వామి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) లిమిటెడ్ సాధ్యమై నంత త్వరగా పరీక్షను నిర్వహించడానికి అనువైన తేదీగా ఆగస్టు 3ను నిర్ణయించిందని.. ఈ తేదీన పరీక్షను నిర్వహించడానికి అనుమతి ఇవ్వాలని ఎన్‌బిఇ శుక్రవారంసుప్రీంకోర్టును కోరింది. శుక్రవారం వాదనల సందర్భం >>2

# ఎఐలో యువతకు శిక్షణ

### మంత్రి లోకేష్ సమక్షంలో ఎన్ విడియా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం
### 10వేల మంది విద్యార్థులకు శిక్షణ, 500 ఎఐ స్టార్టప్‌లకు లబ్ధి



శుక్రవారం మంత్రి లోకేష్ సమక్షంలో కుదిరిన ఒప్పంద దృశ్యం

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే ఏఐ ఆధారిత పరిశోధన, నవీన ఆవిష్కరణలు, నైపుణ్య అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) యూనివర్సిటీ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఏఐలో యువతకు నైపుణ్య శిక్షణ సహా ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు సహకరించేలా ప్రపంచ ప్రఖ్యాత ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) కంప్యూటింగ్ సంస్థ "ఎన్ విడియా(విజు।దీ।తి)"తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉన్నత విద్య అధికారులు, ఎన్ విడియా ప్రతినిధులు అవగాహన ఒప్పందం చేసుకున్నారు.

ఈ ఒప్పందం ద్వారా 10వేల మం ది విద్యార్థులకు ఏఐలో నైపుణ్య శిక్షణ అందించనున్నారు. దీంతో పాటు 500 ఏఐ ఆధారిత స్టార్టప్‌ల అభివృద్ధికి మద్దతు ఇవ్వనున్నారు. గతేడాది అక్టోబర్ లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. ఎన్ విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ తో ముంబైలో సమావేశం అయ్యారు. అమరావతిలో ఏర్పాటుచేయబోయే ఏఐ యూనివర్సిటీకి సహకరించాల్సిందిగా కోరారు. ఇందుకు హువాంగ్ సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో ఎన్ విడియాతో ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఆంధ్రప్రదేశ్ ను ఏఐ పరిశోధనల కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంఈ ప్రాజెక్టులో భాగంగా ప్రముఖ ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాలతో రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులకు ఆధునిక ఏఐ నైపుణ్యాలను అందించనున్నారు.

రాబోయే సంవత్సరాల్లో 10 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం, 500 ఏఐ ఆధారిత స్టార్టప్‌ల అభివృద్ధికి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏఐ యూనివర్శిటీకి అత్యాధునిక కంప్యూటింగ్ వనరులు, సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫామ్ లు, హార్డ్‌వేర్ సామర్థ్యాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. పరిశ్రమలు, ప్రభుత్వం, విద్యా రంగం మధ్య బలమైన భాగస్వామ్యానికి ఈ ఒప్పందం వేదికగా మారనుంది. విద్యార్థులకు ప్రాజెక్టులు, పరిశోధన, మార్కెట్ అవకాశాలు, మెంటార్‌షిప్ వంటి అనేక అవకాశాలను కల్పించనున్నారు. ముఖ్యంగా ఏఐ, స్టార్టప్‌ల అభివృద్ధికి ఇది బలమైన వేదికగా నిలవనుంది.

ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అడ్వాన్స్డ్ ఏఐ రీసెర్చ్ హబ్‌గా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ ఒప్పందం కీలకమైన ముందడుగు కానుంది. ఈ కార్యక్రమంలో "ఎన్ విడియా(విజు।దీ।తి)" సౌత్ ఏసియా ఎండీ విశాల్ దూపర్, స్ట్రాటజిక్ బిజినెస్ డైరెక్టర్ గణేష్ మహబాల, ఏపీపీ ప్రైమస్ పార్ట్నర్ శ్రీమతి సుమన్ కసానా, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, ఏపీఎస్ హెచ్ఈ ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### ఏడు మార్కెట్ యార్డుల ద్వారా
## హెచ్‌డి బర్లీ పొగాకు కొనుగోలు
### వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,జూన్ 6,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఏడు మార్కెట్ యార్డుల ద్వారా హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉమ్మడి గుంటూరు,ప్రకాశం జిల్లాల్లోని పర్చూరు, ఇంకొల్లు, మార్టూరు, పెద నందిపాడు, ప్రత్తిపాడు, చిలకలూరిపేట, మద్దిపాడు యార్డులద్వారా శుక్రవారం నుంచే సేకరణ ప్రారంభిం చనున్నారు. ఇక ప్రాసెసింగ్ రకం మామిడికి కిలో రూ.12 చొప్పున చెల్లించి కొనుగోలు చేయాలని ఆహారశుద్ధి పరిశ్రమలు,ట్రేడర్లను ఆదేశించింది. ఇందులో వ్యాపారులు రూ.8, ప్రభుత్వం రూ.4 చొప్పున భరించాలని నిర్ణయించింది. కోకో రైతులకు కిలోకు రూ.500 దక్కేలా, వ్యాపారులు రూ.450,ప్రభుత్వం రూ.50 చొప్పున చెల్లించనుంది. పొగాకు, మామిడి, కోకో పంటలకు గిట్టుబాటు ధర లపై ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సిఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు విలేకరులకు వివరించారు. గిట్టుబాటు ధరలతో కొనుగోలు చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై రూ.550 కోట్ల వరకు భారం పడుతుందన్నారు. హెచ్‌డీ బర్లీ,పొగాకును ఐటీసీ,జీపీఐ సంస్థలు కలిపి 25 మిలియన్ కిలోలు,చిన్న కంపెనీలు 20 మిలియన్ కిలోల చొప్పున కొనాలి. రెండు, మూడు గ్రేడ్లరకాలు కొనేలా కంపెనీలతో మాట్లాడాలి.ప్రధాన రకాన్ని క్వింటాలుకు రూ. 12వేలకు తగ్గకుండా సేకరించాలి. >>2

### చల్లపల్లి రాజవంశీకుడు
### మాజీ ఎంపి అంకినీడు ప్రసాద్
## కన్నుమూత



అంకినీడు ప్రసాద్ (ఫైల్)

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ఎంపీ యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ (86) మృతి చెందారు.కోయంబత్తూరులోని ఆయన నివాసంలో శుక్రవారం తుదిశ్వాస విడిచారు.ఆయన మృతి పట్ల సీఎం చంద్రబాబు నాయుడు.మాజీ సీఎం జగన్ వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర సంతాపం ప్రకటించారు. (శనివారం) చల్లపల్లికి భౌతికకాయం తరలింపు ఎస్ఆర్‌వైఎస్‌పీ జూనియర్ కళాశాల కరస్పాండెంట్‌గా సేవలు అంకినీడు ప్రసాద్ మృతికి బుద్ధప్రసాద్, కొనకళ్ల సంతాపం ప్రజాసేవలో, విద్యాభివృద్ధిలో ఆయనది చెరగని ముద్ర అని వెల్లడి చల్లపల్లి రాజా కుటుంబానికి చెందిన ప్రముఖ వ్యక్తి, మచిలీపట్నం పార్లమెంటు మాజీ సభ్యులు యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ బహద్దూర్ (86) శుక్రవారం కన్నుమూశారు. తమిళనాడులోని కోయంబత్తూరులో ఉన్న తన స్వగృహంలో ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మరణ వార్త కృష్ణాజిల్లా వాసులను, ముఖ్యంగా చల్లపల్లి ప్రాంత ప్రజలను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. అంకినీడు ప్రసాద్ భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం శనివారం కృష్ణా జిల్లాలోని చల్లపల్లికి తీసుకురానున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆయన చల్లపల్లిలోని శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామప్రసాద్ బహద్దూర్ (ఎస్ఆర్‌వైఎస్‌పీ) జూనియర్ కళాశాలకు కరస్పాండెంట్‌గా వ్యవహరిస్తూ విద్యాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారు.మాజీ ఎంపి >>2

# పోలవరం-బనకచర్ల టెండర్లు త్వరలో

### 365 రోజులు పంటలతో పచ్చగా ఉండాలి
### బుడమేరులో పూడిక తొలగించాలని అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

**విజయవాడ, జూన్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా, గోదావరి డెల్టాలో పంటల సాగు వెంటనే చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తుఫాన్ల కంటే ముందుగానే పంటలు చేతికొచ్చేలా పంటల సాగు కాలంలో మార్పులు తీసుకురావాలని సూచన చేశారు. భూగర్భ జలాలు పెంచడం, రిజర్వాయర్లు నింపడం, జలవనరుల సమర్థ వినియోగంపై అధికారులు ప్రధానంగా దృష్టి పెట్టాలని సూచించారు. 365 రోజులు భూమి పచ్చగా ఉండేలా, 3 పంటలు నిరంతరం పండించేలా చూడాలన్నారు. భూగర్భ జలాల వివరాలు తెలుసుకునేందుకు ఉపయోగించే పిజియో మీటర్లు, ఇంకా ఏడబ్ల్యుఎస్ సెన్సర్లు రాష్ట్రంలో కొన్ని చోట్ల పనిచేయకపోవడంపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.శుక్రవారం సచివాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి పలు మార్గదర్శకాలు జారీరేసారు.తక్షణం నూతన పరికరాలు కొనుగోలు చేసేందుకు రూ.30కోట్లు విడుదల చేయాలని ఆదేశాలు ఇచ్చారు. నిర్వహణా లోపాలు సరిచేసుకుని వాటర్ ఆడిట్ శాస్త్రీయంగా చేపట్టాలని చెప్పారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర సహా రాష్ట్రంలో నిర్మించాల్సి న అన్ని ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేయాలన్నారు.

**భూగర్భ జలాల వివరాలతో బులిటెన్లు :** జలవనరుల లభ్యతను బట్టి నీటి సమర్థ వినియోగం జరగాలి. భూగర్భ జలాలు 20 మీటర్ల కన్నా తక్కువ ఉన్న మండలాలు, 820 మీటర్ల మధ్య భూగర్భ జలాలు ఉన్న మండలాల వివరాలు అందించాలి. బేసిన్లు, జిల్లాల వారీగా, సెంట్రల్‌లోకల్ బులిటెన్లు రిలీజ్ చేయాలి. రాష్ట్రంలో సగటు భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి. సీలేరు నీరు కృష్ణా డెల్టాకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలి. హంద్రీనీవా మెయిన్ కెనాల్ వైడనింగ్ పనుల్లో వేగం పెంచాలి. వెలిగొండ స్టేజ్ 1 పనులు 2026 జూన్ కల్లా పూర్తి కావాలి. కేంద్ర ఆర్థిక సాయం కోసం సాస్కిలో పెట్టండి. శ్రీశైలం ప్రాజెక్టు ప్లంజ్ పూల్ మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టండి. బుడమేరు ప్రవాహానికి అడ్డంకులు లేకుండాపూడికతీత, ముళ్ల కంపలు తొలిగించండి. ఒక్క ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసినా ఆ నీటితో 3, 4 ఏళ్లు కరువొచ్చినా వాటర్ మేనేజ్మెంట్ జరగాలి. క్రాప్ ప్యాట్రన్ మార్చి తడి ఆరుతడి పంటలసాగుకు యాక్షన్ ప్లాన్ రూపొందించండి. జల సంరక్షణ కోసం వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు నిర్మించాలని చెప్పారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి అటవీపర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం తదితరాలు అన్నీ అనుకున్న సమయానికల్లా జరగాలని, భూసేకరణకు కూడా సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. హైబ్రీడ్ యాన్యుటీ విధానంలో పోలవరం బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును చేపట్టాలని చెప్పారు. అలాగే, టెండర్లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీతో డ్రాఫ్ట్ డాక్యుమెంట్ రూపొందించడం, సాంకేతిక నిపుణల పర్యవేక్షణ అనంతరం టెండర్లు పిలవడం ఈ నెలాఖరు కల్లా పూర్తి కావాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు.

**బనకచర్లకు రుణ సమీకరణ ఇలా:** జలహారతి కార్పొరేషన్‌కింద పోలవరం >>2

## రేషన్ వద్దంటే నగదు పంపిణి!
### ప్రభుత్వం కొత్త ఆలోచన

**విజయవాడ, జూన్ 6 ప్రభాతవార్త ప్రతినిధి:** రేషన్ బదులు నగదు వచ్చే విషయంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన ఆలోచన చేస్తోంది. ఏపీలో గతంలో ఉన్న విధానానికి స్వస్తి చెప్పారు.ఈ నెల 1వ తేదీ నుంచి షాపుల ద్వారా రేషన్‌ను పంపిణీ చేస్తోంది కూటమి సర్కార్ ఈ క్రమంలో ప్రభుత్వం ముందుకు మరో కీలక ప్రతిపాదన వచ్చిందట ఒకవేళ ఎవరైనా రేషన్ వద్దనుకుంటే వారికిడబ్బులు ఇవ్వాలనే ఆలోచన చేస్తోందట. ఈ దిశగా రేషన్ బియ్యం తీసుకునే విధానంలో మార్పులు చేయడంపై దృష్టి సారించింది ప్రభుత్వం. ఇక బియ్యం వద్దనుకునే వారికి ఆ డబ్బులు కాకుండా అందుకు సరిపడా నిత్యావసర వస్తువులు ఇవ్వాలనే ప్రతిపాదనలు కూడా వచ్చినట్టుగా తెలుస్తోంది. మరోవైపు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 1న కోనసీమ జిల్లా పర్యటనలో బియ్యం వద్దనుకునే వారికి డబ్బులు ఇస్తామని ప్రకటించారు. రేషన్ బదులు నగదు >>2

### మరో మావోయిస్టు అగ్రనేత
## భాస్కర్ ఎన్‌కౌంటర్‌లో హతం
### కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్



**చర్ల,జూన్ 6,ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేత పరంపర కొనసాగుతుంది. ఆపరేషన్ బ్లాక్ హిల్స్ ను రెండు నెలలపాటు కొనసాగించిన కేంద్ర ప్రభుత్వం భద్రతా బలగాలు అక్కడ సైతం మావోలడెన్లను నేలమట్టం చేసారు. కర్రిగుట్టల్లో మావోయిస్టులు లేరని నిర్ధారించుకున్న పోలీస్ ఉన్నతాధికారులు అక్కడ సెర్చ్ ఆపరేషన్ నిలిపివేసారు.మావోలకు పట్టున్న మాడ్ ఏరియా నేషనల్ పార్క్ అటవి ప్రాంతాలపై నిఘాను కట్టుదిట్టం చేసారు.ఈ క్రమంలో మళ్లీ ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి. గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు టెండ్ లక్ష్మీ నరసింహాచలం ఆలియాస్ సుధాకర్ మృతిచెందగా శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో రాష్ట్రకమిటి >>2

## ఇక యేటా డిఎస్సీ: మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో ఇకపై ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహించి టీచర్ల పోస్టులు భర్తీ చేస్తామని ఏపీ విద్యాశాఖా మంత్రి నారాలోకేష్ ప్రకటించారు. నేటి నుంచి ప్రారంభమైన మెగా డీఎస్సీ పరీక్షల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో విద్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు. టీచర్ల బదిలీలు, పదోన్నతులు అన్ని పారదర్శకంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో నాలుగు వేల మందికి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఏపీలో వందశాతం అక్షరాస్యత సాధించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికీ 81 లక్షల మంది నిరక్షరాస్యులు ఉన్నారన్నారు. అంటే రాష్ట్ర జనాభాలో సుమారు 19 శాతం ఉన్నారన్నారు.

## 5వేలు దాటిన కరోనా కేసులు
### 55కు పెరిగిన మృతులు

**న్యూఢిల్లీ, జూన్ 6:** భారత్‌లో కరోనా వైరస్‌వ్యాప్తి ఆందోళనకరంగా మారుతోంది. కొంతకాలంగా తగ్గుముఖం పట్టిన మహమ్మారి, తిరిగి విజృంభిస్తుండటంతో ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య ఐదు వేల మార్కును దాటింది. గడిచిన 24 గంటల వ్యవధిలో దేశవ్యాప్తంగా 498 కొత్త కరోనా కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. నలుగురు వ్యక్తులు ఈ వైరస్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో, దేశంలో ఇప్పటివరకు కొవిడ్ కారణంగా మరణించిన వారి మొత్తం సంఖ్య 55 కు చేరింది. ప్రస్తుతం దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 5,364గా ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు.

## అఖండ గోదావరి ప్రాజెక్టుకు 19న శంకుస్థాపన

**విజయవాడ,జూన్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వ సహకారంతో మంజూరైన అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టును ఈ నెల 19న డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, రాజమండ్రి ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి శంకుస్థాపన చేస్తారని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సాస్కి 202425 ( స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్)స్కీమ్ కింద మంజూరైన రూ.97కోట్లతో రాజమహేంద్రవరం, ధవళేశ్వరం, కడియం, కొవ్వూరు, నిడదవోలు ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. పవిత్ర గోదావరి పుష్కరాలలోపే ప్రాజెక్టు పనులు పూర్తవుతాయన్నారు. చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని తెలిపేలా సందర్శకులకు మెరుగైన వసతుల కల్పనతో పాటు మంచి అనుభూతిని అందించడం జరుగుతుందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. 127 ఏళ్ల చరిత్ర కలిగి వారసత్వ సంపతకు ప్రతీకగా నిలిచిన చారిత్రాత్మక హేవలాక్ బ్రిడ్జిని ఆధునీకరిస్తామన్నారు.

7-6pg2exHMNWJQE.qxd:7-6pg2exHMNWJQE.qxd 01/01/01 10:31 AM Page 1





శుక్రవారం జమ్ముకాశ్మీర్‌లో చీనాబ్ వంతెనను ప్రారంభించి పరిశీలిస్తున్న ప్రధాని మోదీ

# జమ్ముకాశ్మీర్ పర్యాటకరంగంపై పాకిస్థాన్ కుట్రలు

## కాట్రా సభలో ప్రధాని మోడీ

**కాట్రా (జమ్ముకశ్మీర్),జూన్ 6:** కశ్మీర్‌లో పర్యాటకాన్ని ధ్వంసం చేయాలని పాకిస్తాన్ కుట్ర పన్నుతోందని ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పొరుగు దేశం పర్యాటకానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్‌లోని పేదలపై పాక్ కుట్రలు చేస్తోందని, ఇక్కడి పేదల పొట్టగొట్టాలని పాక్ చూస్తోందని దుయ్యబట్టారు. ఉగ్రవాదంపై పోరాటంలో వెనక్కి తగ్గేదిలేదని ప్రధాని స్పష్టం చేశారు. పాక్ కుయుక్తులను ఎప్పటికప్పుడు భారత్ ఎండగడుతూనే ఉంటుందన్నారు.మన పహల్గామ్ హీరో ఆదిల్‌హుస్సేన్ అని చిన్నచిన్న గుర్రాలపై పర్యాటకులను తీసుకువెళ్లే వృత్తిలో ఉన్న ఆదిల్ పహల్గామ్ దాడిలో పర్యాటకులను రక్షించేక్రమంలో ప్రాణాలు అర్పించారని కొనియాడారు. పర్యాటకులను కాపాడేందుకు చేసినయత్నం దేశం గుర్తుంచుకుంటుందని అన్నారు. కశ్మీర్ లోయకు రైలును నడపాలన్న కల నేటికి సాకారమైందని మోదీ హర్షం వ్యక్తంచేశారు. చీనాబ్ వంతెన ప్రారంభం సందర్భంగా కాట్రాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని మోదీ కీలకోపన్యాసం చేశారు. భారతీయ ఇంజనీర్ల నైపుణ్యానికి అంజీ ఖాడ్ రైల్వే తీగలవంతెన ఒక నిదర్శనమన్నారు. మాతా వైష్ణోదేవి ఆశీర్వాదం వల్ల జమ్ము కశ్మీర్‌ను మరింత అభివృద్ధి చేసుకుంటున్నాం. దాదాపు రూ.40వేలకోట్లతో జమ్ముకశ్మీర్‌లో అభివృద్ధికి బాటలు వేశాం. బ్రిటీష్ కాలం నాటి ప్రాజెక్ట్ నేటికి కార్యరూపం దాల్చింది. అందుకే చీనాబ్ రైల్వే బ్రిడ్జ్, అంజీర్ వంతెనలు జాతికి అంకితం చేశాం. మాటల్లో కాదు చేతల్లో అభివృద్ధి చేసి చూపించాం. ఇకపై జమ్మూకశ్మీర్ అభివృద్ధి మరింతగా కొత్త పుంతలు తొక్కుతుందని అన్నారు. జమ్మూకశ్మీర్ సహా దేశాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. కానీ కొన్ని రాజకీయ పార్టీలు పేదలను రాజకీయాల కోసం వాడుకుంటున్నాయని ఆయన విమర్శించారు. ఉగ్రవాదానికి భారత్ తలవంచదన్న మోదీ ఈసభలోనే పాకిస్తాన్‌పై నిప్పులు చెరిగారు. ఇకపై ఆపరేషన్ సిందూర్ పేరు విన్నప్పుడల్లా పాకిస్తాన్‌కు ఓటమి గుర్తుకువస్తుం దన్నారు. ఉగ్రవాదానికి భారత్ ఎన్నటికీ తలవం చదని స్పష్టం చేశారు. అయితే ఈ పోరాటంలో జమ్మూకశ్మీర్ యువత ఐక్యంగా ఉండాలని మోదీ పిలుపునిచ్చారు. అలాగే పాక్ సరిహద్దు వెంబడి ఉన్న గ్రామాల ఇళ్లల్లో పాక్ జరిపిన అప్రకటిత కాల్పులవల్ల దెబ్బతిన్న కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తామని అన్నారు. భారత్‌పాక్ ఉద్రిక్తతల సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో ఇళ్లు దెబ్బతిన్నవారికి అదనంగా రూ.2 లక్షలు అందించనున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించారు. పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్ల కోసం రూ.1 లక్ష ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయిం చిందన్నారు.

## చీనాబ్ వంతెనను ప్రారంభించిన ప్రధాని

**కాట్రా (జమ్ముకాశ్మీర్),జూన్ 6:** జమ్ము కశ్మీర్‌లో కేంద్రం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి చీనాబ్ రైలు వంతెన ను ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. జెండా ఊపి రైల్వే వంతెనపై రాకపోకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే బ్రిడ్జిపై పరుగులు తీసిన కోచ్‌లో ప్రధాని ప్రయాణించారు. చీనాబ్ రైలు వంతెనను భారతీయ రైల్వే ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించింది. ఈ వంతెన జమ్ము కశ్మీర్‌లోని జమ్మూ డివిజన్ రియాసి జిల్లా బక్కల్ - కౌరీ మధ్య ఉంది. కశ్మీర్‌ను భారత్‌లోని మిగతా ప్రాంతాలతో అనుసంధానించేందుకు చేపట్టిన ఉధంపూర్ శ్రీనగర్ బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టులో భాగంగా చీనాబ్ వంతెనను నిర్మించారు. తన పర్యటనలో భాగంగా సుమారు రూ.46,000 కోట్ల ప్రాజెక్టులకు కాట్రాలో మోడీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఉక్కు, కాంక్రీట్‌తో నిర్మించిన చీనాబ్ వంతెన నదీ గర్భం నుంచి 359 మీటర్ల ఎత్తులో చీనాబ్ నదిపై 1,315 మీడర్ల పొడవైన వంతెనను నిర్మించారు. చైనాలోని బెయిపాన్ నదిపై నిర్మించిన 275 మీటర్ల పొడవైన షుబాయ్ రైల్వే వంతెన పేరుపై ఉన్న ప్రపంచ రికార్డును ఇది అధిగమించింది. ఇక పారిస్‌లోని ప్రఖ్యాత ఈఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 30 మీటర్లు ఎక్కువగా ఉండటం విశేషం. 2003లో వాజ్‌పేయి ప్రభుత్వం వంతెన నిర్మాణానికి ఆమోదం తెలుపగా పూర్తి కావడానికి 22 ఏండ్లు పట్టింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా కశ్మీర్ లోయకు దేశంలోని మిగిలిన ప్రాంతాలకు రైల్వే అనుసంధానం ఏర్పడింది. భూకంపాలు, గంటకు 260 కిలో మీటర్ల వేగంతో వీచే బలమైన గాలుల్ని తట్టుకో గల ఈ వంతెన జీవితకాలం 120 ఏండ్లు. ఆర్చ్ ఆకృతిలో నిర్మించిన ఈ రైల్వే వంతెన పొడవు 1,315 మీటర్లు. నదీగర్భం నుంచి ఈ బ్రిడ్జి 1,178 అడుగుల ఎత్తులో ఉంది. వంతెన నిర్మాణం కోసం 28 వేల టన్నుల స్టీల్,6 లక్షల బోల్ట్‌లు వాడారు. నిర్మాణ వ్యయం రూ.1483 కోట్లు. వంతెనకు ఇరువైపులా 93 డెక్ సెగ్మెంట్స్‌ను ఉపయోగించగా, ఒక్కోటి 85 టన్నుల బరువు ఉంటుంది. ఉధంపూర్ శ్రీనగర్ బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మించిన ఈ వంతెన జాతి సమగ్రత, ఇంజినీరింగ్ అద్భుతానికి ఓ చిహ్నం.

## పామాయిల్,రసాయనాలు కల్తీతోనే నకిలీ నెయ్యి సరఫరా!

### బోలేబాబాడెయిరీదే పాపం! 17 లోపే సూత్రధారుల అరెస్టులు తప్పవా?!

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి లడ్డూల తయారీకి నెయ్యిసరఫరా చేయడంలో కీలకంగా వ్యవహరించిన ఉత్తరాఖండ్ బోలేబాబాడెయిరీ పామాయిల్, రసాయనాలు,ముడిపదార్థాలతో నకిలీనెయ్యి తయారుచేసి సరఫరా చేసిందనే నిర్ధారణకు సిబిఐ సిట్ అధికారులు తేల్చారు. ఆ డెయిరీకి పాలు సేకరణ గానీ, నెయ్యి ఉత్పత్తిచేసే వ్యవస్థలేదని స్పష్టం చేసింది. ఈ కల్తీ వ్యవహారంలో బోలేబాబాడెయిరీ షోమిల్‌జైన్ అనుచరుడు కోల్‌కత్తాలో నూనెల పరిశ్రమ నడుపుకుంటున్న పారిశ్రామికవేత్త జ్యోతిష్‌ను సిట్ అధికారులు విచారణ చేయడంతో మరిన్ని కీలక ఆధారాలు వెలుగు చూశాయి. దీంతో ఈ కేసు ఇప్పుడు మరో ప్రధాన మలుపుతిరిగింది. టిటిడికి నకిలీనెయ్యిని ఆ డెయిరీ యాజమాన్యం తమిళనాడులోని ఏఆర్‌డెయిరీ, వైష్ణవీడెయిరీ నుండి సబ్‌టెండర్లు దక్కించుకుని పూర్తిగా కల్తీచేసిన నెయ్యిని సరఫరాచేయడంలో ప్రధాన పాత్ర పోషించిందనేది సిట్ తేల్చింది. 2019-24మధ్య కాలంలో ఐదేళ్ళలో టిటిడికి అవసరమైన నెయ్యి సరఫరాకు టెండర్లు దాఖలు చేయాలని ప్రోత్స హించిన సూత్రధారులు ఇప్పుడు తెరపైకి రానున్నారు. అసలు ఆ డెయిరీ కార్యకలాపాలు తనిఖీ చేయకుండానే టిటిడి అధికారులు కాగితాలపైనే ఎలా అనుమతులిచ్చారనేది కీలకం కానుంది. టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు అప్పన్న నుండి సేకరించిన సమాచారం కూడా సిట్ అధికారులు పరిశీలిస్తున్నారు. 2022 సంవత్సరంలోనే బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిన డెయిరీలు మళ్ళీ నెయ్యి సరఫరాచేయడానికి ఎలా,ఎవరు అంగీకరించారనేది తేలాల్సి ఉంది. కల్తీనెయ్యి బాగోతంలో సిబిఐ సిట్ అధికారులు గత పదినెలలుగా కీలకంగా లోతుగా చేపట్టిన దర్యాప్తులో ఇప్పుడు బాధ్యులైన పెద్దలకు నోటీసులు జారీచేయడానికి సిద్ధమయ్యారు. 2023-24 ఆరునెలలకాలంలో 10లక్షల కిలోల నెయ్యిసరషరాకు ఏఆర్ డైరీకి గత ఏడాది మే 15న ఆర్డర్ ఇచ్చామని, జూన్ 12,20, 25తేదీలతోబాటు జులై 6వతేదీ 4ట్యాంకర్ల కల్తీ నెయ్యి సరఫరా చేసిందనేది ఫిర్యాదులో కీలక అంశం. అయితే ఆలస్యంగా జులై 22,23,27తేదీల్లో ఆ డెయిరీకి షోకాజ్ నోటీసులు జారీచేశామనేది అప్పట్లోనే జిఎం కొనుగోళ్ళు తెలిపిన సమాచారం. ముందుగానే ఒప్పందం చేసుకున్నారనేది కూడా ఆధారాలు రాబట్టారు. **వాట్సాప్ ఛాటింగే నకిలీనెయ్యిబాగోతం బయటకు:** నకిలీ నెయ్యి సరఫరాకు పక్కా ఆధారాలు లభించాయన్నారు. బోలేబాబాడెయిరీ, కోల్‌కత్తా జ్యోతిష్ మధ్య వాట్సాప్ చాటింగ్ వివరాలు సేకరించామన్నారు. అయితే ఈ విచారణను ఈనెల 17కు న్యాయస్థానం వాయిదా వేయడంతో ఆ లోపు అసలు సూత్రధారులను పట్టుకుని అరెస్టుచేసినా ఆశ్చర్యపోవలసిన విషయం లేదనేది టిటిడి వర్గాల్లో సంచలనంగా మారింది. టిటిడి నుండి ప్రభుత్వానికి చేరిన రిపోర్టులో కల్తీ నెయ్యి తప్పిదాలకు ఎవరు బాధ్యత వహిస్తారనేది వెల్లడికావలసిన విషయం.

## 'నీట్' పిజి పరీక్ష

>> గా నీట్ పరీక్షను నిర్వహించడానికి రెండు నెలల కంటే ఎక్కువ సమయం కోరడాన్ని మొదట ప్రశ్నించిన జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం.. ఆతర్వాత కారణాలు నిజాయ తీగా ఉన్నాయని పేర్కొంది. అయితే పరీక్షను నిర్వహించడానికి ఎన్ఇబికి ఇక సమయం ఇవ్వబోమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మే 30న సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదే శాల ప్రకారం, పరీక్షను ఒకేషిఫ్ట్‌లో నిర్వహిం చాల్సి ఉందని ఎన్ఇబి కోర్టుకు తెలిపింది. అందువల్ల దాదాపు 1,000 పరీక్షా కేంద్రాలు అవసరమని ఎన్ఇబితరపు న్యాయవాది కోర్టుకి చెప్పారు. దీంతో జూన్ 15న జరగాల్సిన పరీక్షను వాయిదా వేసిన నేపథ్యంలో ఆగస్టు 3న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల మధ్య నిర్వహిస్తామని ఎన్ఇబి కోర్టుకి తెలిపింది. విచారణ సందర్భంగా ఆగస్టు 3వతేదీన నీట్ పిజి-2025 పరీక్ష జరపడానికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. నీట్ పిజి-2025 పరీక్షద్వారా ఎంఎస్ కోర్సుల్లో 12, 690, ఎండీ కోర్సుల్లో 24,360.. పిజి డిప్లొమా కోర్సుల్లో 922 సీట్లను భర్తీ చేయనున్నారు.

# మరో ముంబయిలా విశాఖ

>> గ్రిడ్, పోర్టుల అభివృద్ధి, పెట్రోకెమికల్ మెడికల్ టెక్, షిప్ బిల్డింగ్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, క్లీన్ టెక్, లేబర్ ఇంటెన్సివ్ మాన్యుఫ్యాక్చరింగ్‌పై దృష్టి పెట్టాలని నిర్ణయం. వచ్చే 7 ఏళ్లలో ఐటీ రంగంలో కనీసం 4 నుంచి 5 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం. డేటా సెంటర్లు, స్టార్టప్‌లుఇన్నోవేషన్ సెంటర్లు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడం. ప్రస్తుతం కొనసాగుతున్న 4 రైల్వే ప్రాజెక్టులతో పాటు అదనంగా 2032 కల్లా మరో 7 కొత్త రైల్వే ప్రాజెక్టులు పూర్తిచేయడం.మాన్యుఫ్యాక్చరింగ్ నోడ్స్, పోర్టులకు అనుకూలించేలా కొత్తగా 9 రోడ్డు ప్రాజెక్టులు చేపట్టడం. 202830 కల్లా 77 కి.మీ. మేర నిర్మించే వైజాగ్ మెట్రో ప్రాజెక్టుపై చర్చించారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ ప్రణాళికలు అమలు చేయగలిగితే వచ్చే 7 ఏళ్లలో 7.5 లక్షల గృహాలు, 10,000 హోటల్ రూములు, 20 వరకు ఇన్నోవేషన్ సెంటర్లు, 10 కాలేజీలు, 7,000 ఆస్పత్రి బెడ్స్, 20,000 హెక్టార్ల పరిధిలో పరిశ్రమలు, 80 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యాలయ సముదాయం, 60 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో గోదాములు అదనంగా సమకూరతాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

**సముద్ర తీరం - సంపద నిలయం:** మూలపేటవిశాఖపట్నం, విశాఖపట్నంకాకినాడ మధ్య బీచ్ రహదారులు నిర్మిస్తాం. వీటిని జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. సముద్ర తీరం సంపద నిలయం దానిని మరింత వినియోగించుకునేలా చూడాలి. పర్యాటకాన్ని పరిశ్రమగా గుర్తించాం, నూతన పాలసీ పెట్టుబడిదారులకు ఎంతో అనుకూలం. భవిష్యత్ అవసరాల దృష్ట్యా యువతకు నిరంతరాయంగా నైపుణ్య శిక్షణ అందిస్తాం. వర్క్ ఫ్రమ్ హోమ్ నాలెడ్జ్ ఎకానమి అవుట్ సోర్సింగ్ విధానాలు అవలంభిస్తున్నాం. వర్క్ ఫ్రమ్ హోమ్ కింద 20 లక్షల మందికి అవకాశం కల్పించాలని ప్రయత్నిస్తున్నాం, అని ముఖ్యమంత్రి అన్నారు.

**ఏపీ విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శం:** 1998లో విద్యుత్ సంస్కరణలు దేశంలోనే తొలిసారిగా తీసుకువచ్చాం. 2014లో రెన్యువబుల్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇచ్చాం. ఇప్పుడు అదే అత్యంత చవకైన విద్యుత్ ఉత్పత్తికి అవకాశం కల్పించింది. టెక్నాలజీ పరిధి పెరిగింది. దీనిని విద్యుత్ రంగంలో వినియోగించే అద్భుతాలు సాధించాం. ఇప్పుడు ప్రజలే ఉత్పత్తిదారులువినియోగదారులుగా చేసేలా నూతన విధానాలు అమలు చేస్తున్నాం. ఎవరి విద్యుత్ వాళ్లే ఉత్పత్తి చేసుకుంటే విద్యుత్ సరఫరా నష్టాలు అనేవి ఉండవు. ఈవీ వాహనాలకు అందరూ మళ్లితే రవాణా ఖర్చులు కూడా పూర్తిగా తగ్గిపోతాయి. సోలార్, విండ్ పవర్‌తో పాటు పంప్డ్ ఎనర్జీ, బ్యాటరీ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇందుకుతగ్గవనరులు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ఆశయం నెరవేరేందుకు నీతి ఆయోగ్ సహకారం కూడా కోరుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**విద్యుత్ ఉత్పత్తి సామర్థం పెంచేలా ప్రణాళికలు :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ ట్రాన్సిషన్ రోడ్ మ్యాప్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీతి ఆయోగ్, ఐఎస్ఈజీ ఫౌండేషన్ మధ్య ముఖ్యమంత్రి సమక్షంలో అవగాహనా ఒప్పందంకుదిరింది. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థం 27.3 గిగావాట్లుగా ఉంది. రాష్ట్రంలో 2019లో 55.6 బిలియన్ యూనిట్లుగా ఉన్న విద్యుత్ డిమాండ్ 2025 నాటికి 69.7 బి.యూ.కు చేరింది. ఇందులో పరిశ్రమలో రంగంలో 4.8 శాతం, గృహ వినియోగానికి 5.1 శాతం మేర డిమాండ్ పెరిగింది. వచ్చే ఏడాదికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 88.6 బి.యూ నుంచి 2035 నాటికి 163.9 బి.యూ. కు చేరుకోనుంది. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 2029 నాటికి 78.50 గిగావాట్ల సోలార్ విద్యుత్, 35 గిగావాట్ల విండ్, పంప్డ్ స్టోరేజ్ 22 గిగావాట్లు, గ్రీన్ హైడ్రోజన్ 1.50ఎంఎంపీటీఏ, బ్యాటర్ స్టోరేజ్ 25 గిగావాట్లు, ఎథనాల్ 1,500 కెఎల్‌పీడీ, 5,000 ఈవీ చార్జింగ్ స్టేషన్లు, 10,000 టీపీడీ బయో సీఎన్జీసీబీజీ లక్ష్యం క్లీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి ఇప్పటిదాకా రూ.5.78 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దీంతో 57.7 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. ఈసమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యం, సీఎస్ విజయానంద్, ఐఎస్ఈజీ ఫౌండేషన్ ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



కీర్తిచక్ర అవార్డు గ్రహీత మేజర్ మల్లా రాంగోపాల్ నాయుడుకు జ్ఞాపికను అందిస్తున్న మంత్రి నారా లోకేష్

## మంత్రి లోకేష్‌ను కలిసిన మేజర్ మల్లా రాంగోపాల్ నాయుడు

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే ప్రతిష్టాత్మక కీర్తిచక్ర అవార్డు పొందిన ఆర్మీ మేజర్ మల్లా రాంగోపాల్ నాయుడు కుటుంబ సభ్యులతో సహా ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం నగిరిపెంటకు చెందిన మల్లా రాంగోపాల్ నాయుడు మరాఠా లైట్ ఇన్ ఫాంట్రీ, 56వ బెటాలియన్, రాష్ట్రీయ రైఫిల్స్ మేజర్‌గా పనిచేస్తుండగా జమ్ముకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వద్ద దేశం కోసం ప్రాణాలకు తెగించి నలుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టడంతో పాటు తోటి సైనికులను రక్షించారు. దీంతో మేజర్ రాంగోపాల్ నాయుడును ఈ ఏడాది మే 22వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శౌర్య పురస్కారమైన కీర్తి చక్రతో సత్కరించారు. ఈ అవార్డుకు ఎంపికైన మొట్టమొదటి తెలుగు వ్యక్తిగా రాంగోపాల్ నాయుడు నిలిచారు. దేశం కోసం అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించి కీర్తి చక్ర అవార్డు పొందిన రాంగోపాల్ నాయుడును ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందించారు. దేశంతో పాటు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావడం గర్వకారణంగా ఉందని ప్రశంసించారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోలు

>> మిగతా రెండు రకాలకు పరిస్థితులను బట్టి ధర నిర్ణయిస్తాం. ఈ పొగాకు కొనుగోళ్ళతో ప్రభుత్వంపై రూ.300-350 కోట్ల భారం పడనుంది.+ఈ ఏడాది చిత్తూరు,తిరుపతి,అన్నమయ్య జిల్లాల్లో 5.5 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి ఉత్పత్తి వచ్చింది. ఇదంతా ప్రాసెసింగ్ రకం.ఇప్పటికే ప్రాసెసింగ్ సంస్థల వద్ద 43 వేల టన్నుల మామిడి గుజ్జు నిల్వలున్నాయి. పార్లే ఆగ్రో,కోకోకోలా,పెప్సికో సంస్థల నుండి ఆర్డర్లు రాకపోవడమే సమస్యకు కారణం.రైతులు,ట్రేడింగ్ కంపెనీలు,ప్రొఫెసర్లను రిజిస్టర్ చేయాలి. రికార్డులు నిర్వహించాలి. కంపెనీలు కిలోకు రూ.8 ఇస్తే,ప్రభుత్వం రైతుల ఖాతాల్లో నేరుగా కిలోకు రూ.4 చొప్పున జమ చేస్తుంది. ఇందులకు రూ.100-150 కోట్ల వరకు భరించనుంది.రైతుల నుంచి ఇప్పటికే 465 టన్నుల కోకో కొనుగోలు చేశారు. ఇంకా 745 టనున్నల నిల్వలు రైతుల వద్దే ఉన్నాయి. కనీసం కిలోకు రూ.500 దక్కేఆ చేసేందుకు ప్రభుత్వం కిలోకు రూ.50 చొప్పున చెల్లించనుంది. మొత్తం రూ.10.50 కోట్లు ఖర్చవుతుంది.రాష్ట్రంలో కోకో పాలసీ తీసుకురావాలి.నాణ్యత కల్గిన ఉత్పత్తులు వచ్చేలా రైతుల్ని చైతన్యపర్చాలి.ౠతుబజార్లను 116 నుండి 200కు పెంచాలి.మొబైల్ మార్కెట్లు తీసుకురావాలి.పీఎం కిసాన్ డేటాకు అనుగుణంగా అన్నదాతా సుఖీభవ లబ్ధిదారుల జాబితా రూపొందించాలి.పామోలిన్‌పై దిగుమతి సుంకం తగ్గించడం వల్ల రైతులు ఎలా నష్టపోతున్నారో కేంద్రం దృష్టికి తీసుకెళ్ళాలి. నిర్ణయం వెనక్కి తీసుకునేలా కేంద్రాన్ని ఒప్పించే భాధ్యతను కేంద్ర మంత్రులు ఎంపీలు తీసుకోవాలి.ధరలు లేనప్పుడు ప్రత్నామ్యాయ పంటల వైపు రైతుల్ని మళ్ళించే భాధ్యత వ్యవసాయ శాఖదేనన్నారు.

## పోలీసు విచారణలో మాజీ మంత్రి కాకాణి

**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త :** అక్రమ మైనింగ్ కేసులో అరెస్ట్ అయిన మాజీ మంత్రి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి వెంకటగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధిస్తూ తీర్పు నిచ్చింది. 14 రోజుల అనంతరం నెల్లూరు జిల్లా జైలు నుండి నెల్లూరు జిల్లా ఐదవ అదనపు కోర్టులో గురువారం విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ తరపు న్యాయవాదులు విచారణ నిమిత్తం మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీస్ కస్టడీకి అప్పగించాలని తెలిపారు. కోర్టు ఉత్తర్వులు మేరకు ఈరోజు ఉదయం నెల్లూరు సెంట్రల్ జైలు నుండి ముత్తుకూరు కృష్ణపట్నం పోర్టు పోలీస్ స్టేషన్‌కు మధ్యాహ్నం 2 గంటలకు భారీ బందోబస్తు నడుమ కాకాణి గోవర్ధన్ రెడ్డిని తీసుకువెళ్లారు. అక్రమ క్వర్జ్ తవ్వకాల్లో ఏ 4గా నిందితుడిగా మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని మూడు రోజుల పోలీస్ కస్టడీకి ఇవ్వడంతో నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పోర్టు పోలీస్ స్టేషన్లో మొదటి రోజు విచారణ కొనసాగిస్తున్నారు. అత్యంత గోప్యంగా పోలీస్ బందోబస్తుతో నడుమ న్యాయవాదుల సమక్షంలో విచారణ కొనసాగుతుంది. సుమారు 7 గంటలకు కొనసాగిన విచారణలో అనేక ప్రశ్నలతో సంధించినట్టు సమాచారం. ఈ విచారణలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఏమి వివరాలు తెలిపారు అన్నది తెలియాల్సి ఉంది.

## కర్ణాటక సిఎం కార్యదర్శి,ఇంటెలిజెన్స్ చీఫ్ ఔట్

### తొక్కిసలాట కేసు: ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ అరెస్టు

**బెంగళూరు,జూన్6:** నగరంలో జరిగిన తొక్కిస లాట నేపథ్యంలో బెంగళూరు పోలీస్ కమిషనర్ మరియు మరికొందరు కీలక పోలీసు అధికారులను సస్పెండ్ చేసిన మరుసటిరోజే కర్ణాటక ముఖ్య మంత్రి సిద్ధరామయ్య రాజకీయ కార్యదర్శి కె. గోవిందరాజ్‌ను తొలగించి, నిఘా విభాగం అధిపతి హేమంత్ నింబాల్కర్‌ను బదలీ చేసింది. బుధ వారం ఉదయం ముఖ్యమంత్రి ఇంట్లో జరిగిన కీలక సమావేశంలో తొక్కిసలాటకు కొన్ని గంటల ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయో త్సవ వేడుకలకు అనుమతి ఇవ్వాలని పోలీస్ కమిషనర్ నిరాకరించినప్పటికీ, విజయోత్సవ కవాతుకు అనుమతి ఇవ్వలేమని చెప్పినం దున గోవిందరాజ్ తన ఉద్యోగాన్ని కోల్పోయారని వర్గాలు తెలిపాయి.రాష్ట్ర శాసనసభ సముదాయం, విధాన సౌధ మరియు చిన్నస్వామి స్టేడియం వద్ద రెండు కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని గోవిందరాజ్ ఒప్పించారు. బుధవారం మధ్యాహ్నం జరిగిన తొక్కిసలాటలో 14 ఏళ్ల బాలికతో సహా 11 మంది మరణించగా, 47 మంది గాయపడిన సంగతి తెలిసిందే.



శుక్రవారం రాజభవన్ ఆవరణలో మొక్కను నాటుతున్న గవర్నర్ జస్టిస్ సయ్యద్‌అబ్దుల్ నజీర్

## మాతృమూర్తి పేరుతో ఒక మొక్క నాటాలి

### గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్

**విజయవాడ ,జూన్ 6 ప్రభాతవార్త ప్రతినిధి:** మాతృమూర్తి పేరు మీద ఒక మొక్క నాటాలని గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. ఇదే లక్ష్యంతో ప్రధాని మోదీ ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. వనమహోత్సవాల్లో భాగంగా ఆయన రాజ్‌భవన్ ఆవరణలో సపోట మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం ప్రకృతి పట్ల మనకున్న గౌరవం అంకితభావాన్ని చూపించే ప్రయత్నం. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని గవర్నర్ పేర్కొన్నారు. మొక్క నాటడం వలన ప్రకృతి మన సహవాసం బలపడుతుందన్నారు.ప్రతి పౌరుడు వనాలను పరిరక్షించడాన్ని కనీస బాధ్యతగా స్వీకరించాలన్నారు.గవర్నర్ సంయుక్త కార్యదర్శి పి.సూర్యప్రకాష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ వద్దంటే నగదు పంపిణి!

>> ఇచ్చే విషయంపై కసరత్తు ప్రారంభించి ఏపీ ప్రభుత్వం. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పద్ధతులకు సంబంధించి అధ్యయనం చేస్తోందట. గతంలో పాండిచ్చేరి ప్రభుత్వం అమలు చేసిన వివరాలు సేకరిస్తున్నారు అధికారులు .ఒక వేళ రేషన్ బదులుగా నగదు ఇస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి అందే సహకారంపై కూడా దృష్టి సారించింది ఏపీ ప్రభుత్వం. అయితే అక్రమ బియ్యం అరికట్టడానికి రేషన్ బదులు నగదు అమలు కూడా మంచిదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో సాధ్యాసాధ్యాలపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది. దీనిపై త్వరలో స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు.

# భాస్కర్ ఎన్‌కౌంటర్‌లో హతం

>> సభ్యుడు మైలారపు ఆడెల్లు ఆలియాస్ బాస్కర్ మృతిచెందాడు.అతని వద్ద నుండి ఏకే 47 తుపాకీని స్వాధీనం చేసుకున్నారు.ఇతని స్వస్థలం అదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచెర గ్రామం. సుమారు మూడు దశాబ్దాల క్రితం మావోయిస్టు ఉద్యమాల పట్ల ఆకర్షితుడై అనేక పోరాటాల్లో పాల్గొని రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎదిగారు కాగా నేషనల్ పార్క్ ఏరియాలో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నారనే సమాచారం సెర్చ్ ఆపరేషన్ చేపట్టినట్లు బస్తర్ ఐజీసుందర్ రాజ్.పి గురువారం మీడియాకు తెలిపారు. ఈసెర్చ్‌ఆపరేషన్‌ని ఏడిజివివేకానంద సిన్హా,బస్తర్CRPF ఐజి రాకేష్‌అగర్వాల్

## మాజీ ఎంపీ అంకినీడు ప్రసాద్ కన్నుమూత

>>అంకినీడు ప్రసాద్ మృతి పట్ల పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పందిస్తూ, "జమిందారు వ్యవస్థలోనూ, ప్రజాస్వామ్య వ్యవస్థలోనూ ప్రజలకు సేవ చేసిన ఘన చరిత్ర చల్లపల్లి జమిందారు వంశీయుల సొంతం" అని అన్నారు. "చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల అనువంశిక ధర్మకర్తలుగా ఈ ప్రాంతంలోని మోపిదేవి, శ్రీకాకుళం, పెదకళ్లేపల్లి, యార్లగడ్డ, శివగంగలోని ప్రముఖ ప్రాచీన దేవాలయాల అభివృద్ధి, నిర్వహణలో శ్రీమంతురాజా యార్లగడ్డ శివరామప్రసాద్ బహద్దూర్ అడుగుజాడల్లో అంకినీడు ప్రసాద్, వారి సోదరులు విశేష కృషి చేశారు" అని తెలిపారు. అంతేకాకుండా, "ఎస్ఆర్‌వైఎస్‌పీ ఉన్నత పాఠశాల, కళాశాల ద్వారా వేలాది మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు. అంకినీడు ప్రసాద్ మృతి చల్లపల్లి ప్రాంతానికి తీరనిలోటు" అని బుద్ధప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ కూడా అంకినీడు ప్రసాద్ మృతికి సంతాపం తెలియజేశారు. "మాజీ ఎంపీ అంకినీడు ప్రసాద్ మాకు అత్యంత సన్నిహితులు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా ఎవరు వెళ్లినా సమస్యలు విని సహాయం చేసే గొప్ప మనిషి. వివాదరహితుడిగా అన్ని వర్గాల ప్రజల ప్రేమాభిమానాలు పొందిన మానవతావాది, అరుదైన రాజకీయ నేత" అని ఆయన కొనియాడారు. "ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి" అని కొనకళ్ల నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రులు కొల్లి రవీంద్ర, కొలుసు పార్థసారథి,అవనిగడ్డ శాసనస భ్యులు మండలిబుద్ధప్రసాద్,ఎంపీవల్లభనేని శౌరి, మాజీ మంత్రి పేర్నివెంకట్రామయ్య(నాని) తదిత రులు అంకినీడు మృతికి విచారం వ్యక్తం చేసారు.

## పోలవరం-బనకచర్ల టెండర్లు త్వరలో

>> బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుండగా, దీనికోసం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఇప్పటికే ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఆర్థిక వనరుల సమీకరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం ప్రతిపాదనలు పంపించింది. మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే రూ.81,900 కోట్ల వ్యయంలో 50 శాతం అంటే రూ.40,950 ఈఏపీ రుణంగా పొందాలని నిర్ణయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్‌గా 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు సమకూర్చుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీగా 10 శాతం నిధులు రూ.8,190 కోట్లు, హ్యామ్ విధానంలో మరో 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు ఖర్చు చేయనున్నారు. **ఈ ఏడాది చివరికల్లా పోలవరం డయాఫ్రమ్ వాల్ :** మరోవైపు పోలవరం ప్రాజెక్టు సివిల్ నిర్మాణం పనులు ఇప్పటివరకు 81.70 శాతం పూర్తయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో కేవలం 3.84 శాతం పనులు మాత్రమే చేయగా, 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలల కాలంలో 5.93 శాతం పనులు జరగడం విశేషం. డయాఫ్రమ్ వాల్ 64 శాతం, బట్రెస్ డ్యామ్ 91 శాతం, ఇసుక గట్టి పరిచే వైబ్రో కంప్రాక్షన్ పనులు 54 శాతం పూర్తయ్యాయి. ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికల్లా డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి కానుంది. మరోవైపు, పోలవరం ప్రాజెక్టు పనులు అనుకున్న సమయానికి పూర్తయ్యేలా కాంట్రాక్టర్లతో చర్చించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, పంచాయితీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్, సీఎం కార్యదర్శి రాజమోళి, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, సీసీ ఎల్ ఏ జయలక్ష్మి హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

తేది : 07-06-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
ద్వాదశి పూర్తి
చిత్త ఉ.9.39
వర్జ్యం మ.3.57-5.45
దు.తె.5.35-7.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** పనులు నత్తనడకన సాగుతాయి. మిత్రుల నుండి విమర్శలు ఎదుర్కొంటారు. సోదరుల కలయిక.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలు ముందుకు సాగవు. గృహ నిర్మాణ ఆలోచనలు స్థిరంగా వుండవు.

**మిథునం:** భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్య పరుస్తాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**సింహం:** అందరిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందుతారు ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కన్య :** ఉద్యోగులకు ఊహించని బాధ్యతలు పెరుగుతాయి, వాటిని సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**తుల :** ఇంటర్వ్యూలకు హాజరవుతారు. ఉద్యోగాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మీ నైపుణ్యానికి గుర్తింపు పొందుతారు.

**ధనుస్సు:** రాజకీయ, కళారంగాల లోని వారు సన్మాన, సత్కారాలు పొందుతారు. వాహన సౌఖ్యం.

**మకరం:** ఆర్థికపరమైన లావాదేవీలు సంతృప్తికరంగా వుంటాయి. ఋణాలు తీరి ఊరటచెందుతారు.

**కుంభం:** ప్రతి విషయంలోనూ ఆలోచించి ముందుకు సాగడం శ్రేయస్కరం. ధనలాభం.

**మీనం :** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. పనులు అనుకున్న రీతిలో పూర్తిచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

gnt 3rd page.qxd:07-06Pg3exHMNWJQELRP.qxd 01/01/01 10:23 AM Page 1



## సంప్రదాయ కళలకు ప్రోత్సాహాన్నందిస్తున్న ఐసిసిఆర్

**విజయవాడ,జూన్ 6,ప్రభాతవార్త ప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సంప్రదాయ కళలను ప్రోత్సహించి అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శించే అవకాశాలు కల్పించేందుకు ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (ఐసీసీఆర్)ముందుకొచ్చింది. ఈ విషయంలో అవసరమైన సహకారం అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శి,ఐసీసీఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మనీషా స్వామి,ఏపీ సాంస్కృతికశాఖ డైరెక్టర్ మల్లిఖార్జునరావు ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీసీఆర్ డైరెక్టర్ జనరల్ నందిని సింగ్లా,ఏపీ భవన్ ప్రత్యేక రెసిడెంట్ కమీషనర్ అర్జా శ్రీకాంత్ పాల్గొన్నారు.



ఎపి ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది

# ఎపి ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం

**సచివాలయం,జూన్ 6,ప్రభాతవార్త :** ప్రపంచ యోగా దినోత్సవం (జూన్21) ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన యోగ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా,ఏపి స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఏపిఎస్పీఎఫ్) ఈరోజు ఎన్‌టిటిపిఎస్,ఇబ్రహీంపట్నంలో ఘనంగా సామూహిక యోగ కార్యక్రమాన్ని నిర్వహించింది.కార్యక్రమంలో ఏపి ఎస్పీఎఫ్‌కి చెందిన సుమారు 300మంది అధికారులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.శాంతివన్ యోగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు లంకె జనార్ధన్ మార్గనిర్దేశనలో ఏపిఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సి.ఎం.త్రివిక్రమ్ వర్మ,ఐపిఎస్ పర్యవేక్షణలో ఈ యోగా కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ యోగ యొక్క శారీరక,మానసిక లాభాలు,మరియు దాని అవసరాన్ని గురించి సిబ్బందికి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు.కార్యక్రమంలో ఐజి బి.వెంకటరామిరెడ్డి, కమాండెంట్ ఎం.శంకరరావు, డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ రామాంజనేయులు, ఇతర ఉన్నతాధికారులు, అసిస్టెంట్ కమాండెంట్ లు, ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ యోగ కార్యక్రమం ద్వారా ఎస్పీఎఫ్ సిబ్బందిలో ఆరోగ్యపరమైన చైతన్యం,ఒత్తిడి నివారణ,మరియు మానసిక స్థైర్యం పెంపొందించే దిశగా అద్భుతమైన అడుగు వేయడం జరిగింది.

## ఐదేళ్ల నిధుల వ్యయంపై సమగ్ర విచారణ

### - టిటిడిలో ముఖ్యతనిఖీ అధికారిగా సాయిప్రసాద్

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతి దేవస్థానంలో బడ్జెట్ రూపకల్పన ఆదాయం,వ్యయాలకు సంబంధించి ,అభివృద్ధి పనులు నిధులు వ్యయం తదితర అంశాలపై తనిఖీచేయడానికి ప్రభుత్వం సీనియర్ ఐఎఎస్ అధికారి జి.సాయిప్రసాద్‌ను నియమించింది. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని వైసిపి పాలకమండలి కూడా నిధులు దుబారా,వ్యయంపై ఈయన విచారణ చేసే అవకాశం ఉందనేది తెలుస్తోంది. టిటిడి పాలనా వ్యవహారాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. టిటిడిలో తొలిసారిగా సీనియర్ ఐఎఎస్ అధికారి, సిఎం కార్యాలయంలో ప్రత్యేక సిఎస్ హోదాలో ఉన్న సాయిప్రసాద్‌ను నియమించడం ఆసక్తికర చర్చనీయాంశంగా మారింది .2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆయనను టిటిడిలో ముఖ్య ఇన్‌స్పెక్టింగ్ (తనిఖీ)అధికారిగా నియమితులయ్యారు. 2010 తరువాత వెలువడిన చీఫ్ ఇన్స్‌పెక్టింగ్ అధికారి నియామకంతో ఆయన తిరుమల,తిరుపతికి చేరుకుని టిటిడికి చెందిన అన్ని వభాగాల అధికారులతో సమావేశం కానున్నారు. టిటిడిలో పాలన, ఆదాయం, నిధులు వ్యయంపై ఆరా తీయనున్నారు.

# విశాఖ రైల్వే జోన్ జిఎంగా సందీప్ మాధుర్

**గుంతకల్లు రైల్వే,జూన్ 6,ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ మొట్టమొదటి జనరల్ మేనేజర్‌గా సందీప్ మాధూర్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం రైల్వే బోర్డు సంయుక్త కార్యదర్శి విక్రమసింగ్ దహియ ఆదేశాలు జారీ చేశారు. 1988వ బ్యాచ్‌కు చెందిన సందీప్ మాధూర్ భారతీయ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ క్యాడర్‌కు చెందిన అధికారి. ప్రస్తుతం రైల్వే బోర్డులో సిగ్నలింగ్ వ్యవస్థ ఆధునీకీకరణ ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు.

# తుడా నిధులతో శ్రీకాళహస్తి అభివృద్ధి పనులు

### ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జూన్ 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి తుడా పరిధిలో ఉంది కాబట్టి ఇక్కడ తుడా నిధులతో ఏం ఏం పనులుచేయవచ్చునో పరిశీలించి తుడా చైర్మెన్‌తో కలసి నిధులు సాధనకు కృషి జరుగుతుందని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పంచాయతీరాజ్ అతిధి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన శ్రీకాళహస్తి అభివృద్ధికి సంబంధించి వివరించారు. ముఖ్యంగా తుడా నిధుల సాధనకు కృషి చేస్తున్నామన్నారు.శ్రీకాళహస్తి మున్సిపాలిటి అభివృద్ధికి సంబంధించి చక్కటి ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పన్నుల విధానం అస్తవ్యస్తంగా ఉందన్నారు.ఎవరైతే పన్నుల చెల్లింపులకు సంబంధించిన ప్రక్షాళను చేయాల్సి ఉందన్నారు. శ్రీకాళహస్తిలోని ఏరియా ఆసుపత్రిని తుడా నిధులతో అభివృద్ధి చేయుటకు పరిశీలిస్తున్నట్లు వివరించారు. ప్రాథమిక అంచనాల మేరకు రూ.15కోట్లతో ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఇక గత ప్రభుత్వం శివం టు శివం రోడ్డు నిర్మాణానికి రూ.44కోట్లుతో సొమ్ములు స్వాహా చేయటానికి సిద్దం చేసారని అయితే కానీ తాము అధికారంలోకి వచ్చిన తరువాత దానిని రూ.29కోట్లకు టెండర్లు పిలిచామన్నారు.అయితే పట్టణంలోని మురుగునీరు తరలించుటకు మరో రెండు మూడు కోట్లతో కొత్తగాడ్రైనేజ్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్దం చేయని ఆదేశించినట్లు సుధీర్‌రెడ్డి వివరించారు. తాను ఎన్నికల ప్రచారానికి వెళ్ళి నపుడు 4,6,7 వార్డుల్లో మంచినీటి సమస్యను వివరించారన్నారు. అయితే కొండమిట్ట ఎన్‌టి ఆర్ నగర్ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా పైప్‌లైన్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని నడిరోడ్డులో విద్యుత్ స్థంభాలున్నాయని వాటిని సరిదిద్దుటకు మున్సిపల్ అధికారులకు ఆదేశించామన్నారు. ముఖ్యంగా కొండమిట్ట ప్రాంతంలో మంచినీటి సరపరాకు ఒకే పైప్ లైన్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు తెలిపారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కలిసికట్టుగా కృషిచేద్దాం: కలెక్టర్ డా. జి.లక్ష్మీశా



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై పోస్టరును ఆవిష్కరిస్తున్న దృశ్యం

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్ చాంబర్లో శుక్రవారం కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (సిఆర్ఏఎఫ్) ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై రూపొందించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యతిరేక మాసం సందర్భంగా ఈనెల 30వ తేదీ వరకు కార్మిక, పోలీస్, స్వచ్ఛంద సంస్థలు ,రెవెన్యూ, శాఖల అధికారులు స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించాలన్నారు. బాల, కౌమార కార్మిక నిషేధం, నియంత్రణ చట్టం మేరకు 14 సంవత్సరాల లోపు బాలలను, 14 నుంచి 18 ఏళ్ల లోపు వయస్సు వారిని ప్రమాదకర పనుల్లో పెట్టడం నేరమన్నారు. బాలల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. బాలలను, కౌమార బాలలను, బాల కార్మికులుగా పనిచేస్తున్నట్లు గుర్తిస్తే ఫోన్:100, 1098, 1800 102 7222 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.

# సంకల్పబలం కలిగిన నాయకుడు విద్యాసాగర్

### విజయవాడ ఎంపి కేశినేని చిన్ని

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** గత మూడు దశాబ్దాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికీ సుపరిచితులు, ఎన్టీఆర్ జిల్లా వాసి అలపర్తి విద్యాసాగర్ ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం అభినందనీయమని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. విజయవాడలోని పార్లమెంటు సభ్యుని కార్యాలయంలో ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత అలపర్తి విద్యాసాగర్ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్నిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌ను చిన్ని ఘనంగా సత్కరించారు.అనంతరం చిన్ని మాట్లాడుతూ సామరస్య పూర్వక ధోరణితో సమస్యలను చాకచక్యంగా పరిష్కరించగలగే ఏకైక నేతగా విద్యాసాగర్ ను అభివృద్ధిచారు. విద్యాసాగర్ ఎన్నికతో రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు వేగవంతంగా పరిష్కారం అవుతాయని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఉద్యోగుల మనోభావాలకనుగుణంగా, వారితో స్నేహపూర్వక సంబంధాలు కలిగిన విద్యాసాగర్ లాంటి వారు రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చక్కని పునాది అన్నారు. ప్రధానంగా ఒక ఉద్యోగ నాయకుడికి ఉండాల్సిన లక్షణాలు అన్ని విద్యాసాగర్ లో ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. పోరాట పటిమ కలిగిన నాయకులు కనుమరుగు అవుతున్న ప్రస్తుత కాలంలో విద్యాసాగర్ లాంటి వారు అరుదుగా ఉంటానన్నారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహపూర్వక సంబంధాలు అవలంబిస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పట్ల తనకు కొంతమేర అవగాహన ఉందన్నారు. తిరువూరు లోని ఎన్జీజీవో నాయకులు ఇటీవల ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారని తెలిపారు


VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.10/VMC/CDB/2025-26, Dt.06-06-2025

Roads, Pipe lines, Toilets, Drain, Culvert, Water supply, repairs (Total 122 works)-Est. Amount Rs.2540.30 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.

S/d-
For COMMISSIONER

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

PROCUREMENT SHORT TENDER NOTICE

| Sl. No. | NIT No. | Name of Work |
|---|---|---|
| 1 | 26/PROC/MAU61-FA0REV(null)/4/ 2025-ACC/2nd Call Dt.06.06.2025. | RFP for Engaging Programme Auditor for World Bank & ADB funding programme in APCRDA for F.Y.2025-26 |
| 2 | 36/PROC/MAU61-USI0HB(OTH)/135/ 2025-HB Dt.06.06.2025 | Providing Architectural finishes, Electro-mechanical, Plumbing works to three (3) nos. of PEB structures to accommodate all the balance departments under Municipal Administration & Urban Development wing of GoAP near APCRDA Project Office at Amaravati, Andhra Pradesh. Est. Cost - Rs.48.60 Crores |

The bid can be downloaded on AP e-procurement portal from 09.06.2025 to 17.06.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 17.06.2025 up to 15.00 Hrs. Technical bid opening 17.06.2025 @ 16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.

E-PROCUREMENT TENDER NOTICE

| S.No. | NIT No. | Name of Work |
|---|---|---|
| 1 | NIT No. 44/ MAU 61-PLG0AUD/1/ 2025-PLG, Dt. 06.06.2025 | APCRDA - "RFP for engagement of Landscape Architect for providing Comprehensive Designs for Landscape, Waterways, Bridges etc., in Amaravati Government Complex". |

The bid can be downloaded on AP e-procurement portal from 09.06.2025 to 24.06.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 24.06.2025 up to 15.00 Hrs. Technical bid opening 24.06.2025 @ 16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.

Sd/- Commissioner, APCRDA, Vijayawada

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1) శ్రీమతి యెరిచెర్ల విజయ రాణి, భర్త : విష్ణు మూర్తి, డి నెం.6-202/A, జాగర్లమూడివారి పాలెం, ముప్పవరం, అద్దంకి మండలం, బాపట్ల జిల్లా-523201, ఆంధ్రప్రదేశ్.
2) శ్రీ తెలగతోటి విష్ణుమూర్తి, తండ్రి : హనుమయ్య, డి నెం.6-202/A, జాగర్లమూడివారి పాలెం, ముప్పవరం, అద్దంకి మండలం, బాపట్ల జిల్లా-523201, ఆంధ్రప్రదేశ్.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, అద్దంకి బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ ఋణగ్రహీత/సంస్థ శ్రీమతి యెరిచెర్ల విజయ రాణి & శ్రీ తెలగతోటి విష్ణుమూర్తి (ఋణగ్రహీత పేరు) మరియు తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలుపబడిన పేర్లు) వారిని బకాయి రూ.11,38,816.50/- (అక్షరాల పదకొండు లక్షల ముప్పై ఎనిమిది వేల ఎనిమిది వందల పదహారు రూపాయల యాభై పైసలు) మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, అద్దంకి బ్రాంచ్ అధీకృత అధికారి చట్టం నందలి సెక్షన్ 13(2) క్రింద 05.11.2022 వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.19.04.2023 న మీ సెక్యూర్డ్ ఆస్తులను చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక / భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును సాక్షి (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.22.04.2023 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది.05.11.2022 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ.11,38,816.50/- (అక్షరాల పదకొండు లక్షల ముప్పై ఎనిమిది వేల ఎనిమిది వందల పదహారు రూపాయల యాభై పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 29.05.2025, ప్రదేశం : గుంటూరు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. M/s. అపూర్వ డెయిరీ ప్రొడక్ట్స్ & స్వీట్స్ షాప్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీమతి దోగిపర్తి విజయలక్ష్మి, షాప్ నెం. 8, గ్రౌండ్ ఫ్లోర్, జంజనం కాంప్లెక్స్, ఆంధ్రారత్న రోడ్డు, చీరాల -523155, ఆంధ్రప్రదేశ్ (ఋణగ్రహీత).
2. శ్రీమతి దోగిపర్తి విజయలక్ష్మి, భర్త: వెంకట బాబు రాజేంద్రప్రసాద్, హెచ్.నెం. 22-6-15 (ఎ), పుడ్‌నగర్, చీరాల - 523155, ఆంధ్రప్రదేశ్ (ఋణగ్రహీత).
3. శ్రీ సాంబశివరావు మక్కెన, తండ్రి: వీరయ్య చౌదరి, ఉప్పులూరు (పోస్ట్), పర్చూరు మండలం, ఆంధ్రప్రదేశ్ (హామీదారు).

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, చీరాల-II బ్రాంచ్, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ M/s. అపూర్వ డెయిరీ ప్రొడక్ట్స్ & స్వీట్స్ షాప్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీమతి దోగిపర్తి విజయలక్ష్మి (ఋణగ్రహీత పేరు), తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ. 52,17,237.74/- (అక్షరాల యాభై రెండు లక్షల పదిహేడు వేల రెండు వందల ముప్పై ఏడు రూపాయలు మరియు డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 29.04.2022 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 17.11.2023 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఈనాడు (తెలుగు) & ది హిందూ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.19.11.2023 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 29.04.2022 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 52,17,237.74/- (అక్షరాల యాభై రెండు లక్షల పదిహేడు వేల రెండు వందల ముప్పై ఏడు రూపాయలు మరియు డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 31.05.2025, ప్రదేశం:గుంటూరు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. శ్రీ కోయి చింపిరయ్య, తండ్రి: వెంకటేశ్వర్లు, 6/156, పూసపాడు గ్రామం, ఇంకొల్లు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523190 (ఋణగ్రహీత).
2. శ్రీ కోయి సురేష్ బాబు, తండ్రి: చింపిరయ్య, 6/156, పూసపాడు గ్రామం, ఇంకొల్లు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523190 (ఋణగ్రహీత).
2. శ్రీ కోయి [illegible] కుమార్, తండ్రి: చింపిరయ్య, 8/403, [illegible], ఆంధ్రప్రదేశ్-522414 (ఋణగ్రహీత).

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, [illegible] బ్రాంచ్, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ శ్రీ కోయి చింపిరయ్య [illegible] బకాయి రూ. 7,14,909/- [illegible] మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ అధీకృత అధికారి చట్టం నందలి సెక్షన్ 13(2) క్రింద 22.07.2024 వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 28.10.2024 న మీ సెక్యూర్డ్ ఆస్తులను చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును [illegible] వార్తాపత్రికలలో తేది.31.10.2024 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 22.07.2024 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ. 7,14,909/- [illegible] + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 31.05.2025, ప్రదేశం:గుంటూరు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1) శ్రీ మంచికలపాటి శివ రామ కృష్ణ, తండ్రి: చంద్రశేఖర్, హెచ్.నెం.5-98, బొడ్డూరి సెంటర్, [illegible], బాపట్ల జిల్లా-523169 (ఋణగ్రహీత).
2) శ్రీమతి మంచికలపాటి శ్రీవల్లి, భర్త: మంచికలపాటి శివ రామ కృష్ణ, హెచ్.నెం.5-98, బొడ్డూరి సెంటర్, [illegible], బాపట్ల జిల్లా-523169 (ఋణగ్రహీత).

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, [illegible] బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ శ్రీ మంచికలపాటి శివ రామ కృష్ణ & శ్రీమతి మంచికలపాటి శ్రీవల్లి [illegible] బకాయి రూ. 31,84,744.47/- [illegible] మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ అధీకృత అధికారి చట్టం నందలి సెక్షన్ 13(2) క్రింద 30.01.2023 వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 11.05.2023 న మీ సెక్యూర్డ్ ఆస్తులను చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును [illegible] వార్తాపత్రికలలో తేది. 17.05.2023 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 30.01.2023 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ. 31,84,744.47/- [illegible] + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 31.05.2025, ప్రదేశం:గుంటూరు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

నెం: 14/ఎ.టి.ఒ/నిట్ నెం. 568/2025-26, తేది: 04.06.2025

గ్రా.నీ.స & పా. డివిజన్, బాపట్ల పరిధిలోని గ్రామములో SBM(G) గ్రాంట్ ద్వారా హాస్టల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించిన 1 పనికి గాను అంచనా విలువ : రూ.15.00 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లు www.apeprocurement.gov.in నందు 11.06.2025 నుండి అందుబాటులో ఉండును.

సం/-. కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్య డివిజన్, బాపట్ల.

DIPR.NO. 16636/CL/ADVT/1/1/2022-23 తేదీ: 06.06.2025

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1) శ్రీ చందోలు వెంకట మణి కృష్ణ, తండ్రి: వెంకట రామ నరసింహారావు, డి.నెం.3-7-23/101, పాతూరు, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601 (ఋణగ్రహీత).
2) శ్రీమతి చందోలు లీలామాధవి, భర్త: వెంకట మణికృష్ణ, డి.నెం.3-7-23/101, పాతూరు, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601 (సహా-ఋణగ్రహీత).

డియర్ సర్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, నరసరావుపేట-1 బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ ఋణగ్రహీత/సంస్థ శ్రీ చందోలు వెంకట మణి కృష్ణ & శ్రీమతి చందోలు లీలామాధవి (ఋణగ్రహీత & తనఖాదారు పేరు) మరియు హామీదారులు (పైన తెలుపబడిన పేర్లు) వారిని బకాయి రూ.48,01,780.60/- (అక్షరాల నలభై ఎనిమిది లక్షల ఒక వెయ్యి ఏడు వందల ఎనభై రూపాయల అరవై పైసలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, నరసరావుపేట-1 బ్రాంచ్ అధీకృత అధికారి చట్టం నందలి సెక్షన్ 13(2) క్రింద 27.11.2024 వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.03.02.2025 న మీ సెక్యూర్డ్ ఆస్తులను చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక / భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.07.02.2025 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది.27.11.2024 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ.48,01,780.60/- (అక్షరాల నలభై ఎనిమిది లక్షల ఒక వెయ్యి ఏడు వందల ఎనభై రూపాయల అరవై పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 31.05.2025, ప్రదేశం:గుంటూరు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1) శ్రీ షేక్ మొయినుద్దీన్ [ఋణగ్రహీత], తండ్రి: లేటు షేక్ సాహెబ్ పీరన్, హెచ్.నెం. 28-1-78, పెట్రోల్ బంక్ దగ్గర, కంకరగుంట బ్రిడ్జ్, గుంటూరు – 522004.
2) శ్రీమతి. షేక్ నసీమ్ ఆర [సహా-ఋణగ్రహీత], భర్త: షేక్ మొయినుద్దీన్, హెచ్.నెం. 28-1-78, పెట్రోల్ బంక్ దగ్గర, కంకరగుంట బ్రిడ్జ్, గుంటూరు – 522004.
3) శ్రీ షేక్ బజీత్ [హామీదారు], తండ్రి: షేక్ సాహెబ్ పీరన్, హెచ్.నెం. 28-1-78, పెట్రోల్ బంక్ దగ్గర, కంకరగుంట బ్రిడ్జ్, గుంటూరు – 522004.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, బృందావన్ గార్డెన్స్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ ఋణగ్రహీత/సంస్థ శ్రీ షేక్ మొయినుద్దీన్ & శ్రీమతి షేక్ నసీమ్ ఆర (ఋణగ్రహీత పేరు) మరియు తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలుపబడిన పేర్లు) వారిని బకాయి రూ.27,91,943.49/-(అక్షరాల ఇరవై ఏడు లక్షల తొంభై ఒక వేల తొమ్మిది వందల నలభై మూడు రూపాయలు మరియు నలభై తొమ్మిది పైసలు) మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, బృందావన్ గార్డెన్స్ బ్రాంచ్ అధీకృత అధికారి చట్టం నందలి సెక్షన్ 13(2) క్రింద 04.11.2024 వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.23.01.2025 న మీ సెక్యూర్డ్ ఆస్తులను చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక / భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.29.01.2025 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది.04.11.2024 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ.27,91,943.49/-(అక్షరాల ఇరవై ఏడు లక్షల తొంభై ఒక వేల తొమ్మిది వందల నలభై మూడు రూపాయలు మరియు నలభై తొమ్మిది పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 31.05.2025, ప్రదేశం : గుంటూరు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1) శ్రీ నంబుల వెంకట రామ కోటేశ్వర రావు, తండ్రి: వెంకట అప్పారావు, హెచ్.నెం.1-4-33, రంగా కాలనీ, సత్తెనపల్లి-522403, గుంటూరు జిల్లా (ఋణగ్రహీత).
2) శ్రీ నంబుల మహేష్, తండ్రి: వెంకట రామ కోటేశ్వర రావు, హెచ్.నెం.1-4-33, రంగా కాలనీ, సత్తెనపల్లి-522403, గుంటూరు జిల్లా (సహా-ఋణగ్రహీత).
3) శ్రీమతి. నంబుల వీర కుమారి, భర్త: వెంకట రామ కోటేశ్వర రావు, హెచ్.నెం.1-4-33, రంగా కాలనీ, సత్తెనపల్లి-522403, గుంటూరు జిల్లా (సహా-ఋణగ్రహీత).
4) శ్రీ నంబుల విశ్వేశ్వరరావు, తండ్రి: వెంకట అప్పారావు, హెచ్.నెం.1-4-33, రంగా కాలనీ, సత్తెనపల్లి-522403, గుంటూరు జిల్లా (హామీదారు).
5) శ్రీ కొమ్మారెడ్డి చెంచు రెడ్డి, తండ్రి: రామి రెడ్డి, డి నెం.1-3-37, రంగా కాలనీ, సత్తెనపల్లి - 522403, గుంటూరు జిల్లా (హామీదారు).

డియర్ సర్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, సత్తెనపల్లి బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ ఋణగ్రహీత/సంస్థ శ్రీ నంబుల వెంకట రామ కోటేశ్వర రావు & శ్రీ నంబుల మహేష్ (ఋణగ్రహీత పేరు) మరియు తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలుపబడిన పేర్లు) వారిని బకాయి రూ.24,26,440/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఇరవై ఆరు వేల నాలుగు వందల నలభై రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, సత్తెనపల్లి బ్రాంచ్ అధీకృత అధికారి చట్టం నందలి సెక్షన్ 13(2) క్రింద 03.10.2024 వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.30.01.2025 న మీ సెక్యూర్డ్ ఆస్తులను చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక / భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.06.02.2025 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది.03.10.2024 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ.24,26,440/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఇరవై ఆరు వేల నాలుగు వందల నలభై రూపాయలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 31.05.2025, ప్రదేశం:గుంటూరు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


జీవితంలో విజయం సాధించడానికి మనిషికి తెలివి తేటలు ఉండి అవకాశాలు వచ్చినంత మాత్రాన చాలదు. ఏకాగ్రత, లక్ష్యం అవసరం.

-సి.డబ్ల్యు వెండెల్

# సంక్షోభంలో యువజనం!

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు, యువతీయువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు. యువజనశక్తి యుక్తులే దేశాభివృద్ధికి బాటలు అంటూ ఉపన్యాసాలిస్తూ కోట్లాది రూపాయలు వారిసంక్షేమం, అభ్యుదయం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువతీ యువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో, నగరాల్లో ఉన్న యువతీ యువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపు కాకపోయినా దేశ ప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణప్రాంతాల్లో ఉంటున్న యువత పరిస్థితి రాను రాను అత్యంత దయనీయంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకొని దుర్భరపరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజు వారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. నగరాలకు చేరుకొని అర్థాకలితో జీవనం గడుపుతూ పోటీ పరీక్షలకు తయారవుతున్న యువజనం పరిస్థితి వర్ణనాతీతం. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. కష్టపడి పని చేయాలనే ఉత్సాహం ఉంది. తమకు సంఘంలో ఒక స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంతో, అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడం లేదు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసేందుకు మెరికల్లాంటి యువతీయువకులు విదేశీబాట పడుతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి అక్కడ నానా ఇబ్బందులు పడుతూ తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడి ప్రజలకు సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్లుతున్న వారిలో ప్రపంచంలో భారత్ అగ్రస్థానంలో ఉంటే అందులో తెలుగు రాష్ట్రాలు మొదటివరుసలో ఉన్నాయని చెప్పొచ్చు. ఇలా వీరంతా ఎందుకు వెళ్లుతున్నారనేది ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఒకవేళ వీరంతా ఇక్కడే సేవలు అందించాలనుకున్నా వారికి తగిన వసతులు, వేతనాలు చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఇప్పుడు తాజాగా అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఆ దేశం నుంచి విదేశీయులను పంపేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే వేలాది మంది విద్యార్థులకు వీసాలు రద్దు చేసి వారివారి ప్రదేశాలకు పంపే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. అలా పంపడంలో చేతులకు బేడీలు వేసి తరలించే కార్యక్రమం చేపట్టేందుకు కూడా వెనుకాడడం లేదు. రానురాను అమెరికాకు వెళ్లేందుకు దారులు మూసుకుపోతున్నాయి. ఇతర దేశాల పరిస్థితి కూడా అంతంత మాత్రంగానేఉంది. ఇక స్వదేశంలో నిరుద్యోగుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక స్వయం ఉపాధి పథకాలు చేపట్టి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శస్త్రసాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాశక్తిని సంతరించుకొని శక్తియుక్తులు, ప్రతిభా సామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తి పాత్ర అత్యంత కీలమైందనే విషయం అందరికితెలిసిందే. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింప చేయాల్సిన పవిత్ర బాధ్యత యువజనుల భుజస్కంధాలపై ఉందనేది కూడా నిర్వివాదాంశం. పల్లె పల్లెల్లో, ప్రతి బస్తీల్లోనూ పరిస్థితులను చక్కదిద్ది ఆర్థికంగా, సామాజికంగా సంస్కృతికంగా యువజనులంతా కలిసి కృషిచేస్తేనే జాతి ఉజ్వల భవిష్యత్ సుసాధ్యమవుతుందని ఏనాటి నుంచో పాలకులు వక్కాణిస్తూనే ఉన్నారు. ఇలాంటి ఉపన్యాసాలు వింటూనే ఉన్నాం. వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా యువజనుల అభ్యున్నతికే పనిచేస్తున్నామని పాలకులు ఎంతగా చెప్పుకుంటున్నా నిరాశానిస్పృహలు యువజనుల్లో ఎందుకు కలుగుతున్నాయనే అనుమానం రాకతప్పదు. అటు గ్రామాల్లోని యువత, ఇటు నగరాల్లోని యువజనం కుల, మత వర్గ బేధాలు అనిలేకుండా అందరిలోనూ ఇవి వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి లక్షలాది దరఖాస్తులు వచ్చాయి. ఆ పథకంపై ఎందరో ఆశలుపెట్టుకున్నారు. ఇలా ప్రతి రాష్ట్రంలోనూ యువత సంక్షేమం కోసం పథకాలు చేపడుతూనే ఉన్నారు. అయితే కాగితాల్లోనేకాక వాస్తవాల్లోకి వెళ్లిచూస్తే గతంలో యువజన సంక్షేమం కోసం పెట్టిన పథకాలు ఏమాత్రం నిజమైన అర్హులకు అందాయో తెలుస్తుంది. అందులో రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతాన్ని ఎందుకు నిరోధించలేకపోతున్నారు. ఫలితంగా ఎన్నో పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందడం లేదు. అటు ఉద్యోగాలు రాక, ఇటు స్వయంఉపాధి పథకాలు అనర్హుల పాలవుతుంటే నిరాశానిస్పృహలకు లోనవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నవారు కూడా లేకపోలేదు. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. అందుకు ముఖ్యంగా ప్రభుత్వ వైఖరిలో మార్పురావాలి. యువజన సంక్షేమ కార్యక్రమాలు త్రికరణశుద్ధిగా అమల చేయాలి.

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మగౌరవాన్ని కోల్పోడు.



జార్జి బెర్నార్డ్ షా

సమర్థులైనవారే ఎప్పుడూ నాయకత్వం వహిస్తారు. అందరికీ మార్గదర్శకులవుతారు. తక్కినవారు వారిని అనుసరిస్తూ ఉంటారు.



సర్వేపల్లి రాధాకృష్ణన్

# ప్రజావాక్కు



### జీవితం విలువ తెలుపాలి

ఈ మధ్యకాలంలో పిల్లలు చిన్నచిన్న విషయాలను కూడా తీవ్రమైనవిగా భావించి, ఉలికిపాటుకు గురవుతున్నారు. పరీక్షల్లో తక్కువమార్కులు రావడం, తల్లిదండ్రులు, తోటి పిల్లల మాటలు కూడా వారిలో తీవ్రఒత్తిడిని కలిగిస్తున్నాయి. ఈ ఒత్తిడివల్ల వారు జీవితంపై ఆసక్తి కోల్పోయి, ఆత్మహత్య వంటి కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. చిన్న సమస్యలను పెద్దవిగా భావించడం, ఆలోచనల్లో స్థిరత లేకపోవడం, భావోద్వేగాలను వ్యక్తపరచలేకపోవడం, ఇందుకు ప్రధానకారణాలు. చిన్నసమస్యలు కూడా పరిష్కారమయ్యే మార్గాలున్నాయని, జీవితం విలువైనదని వారికి తెలియజేయాల్సిన బాధ్యత మన అందరిది.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### అభిమానం ఎక్కువైతే ఇలాగే..

బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియమ్‌లో జూన్ 5 వ తేదీన అట్టహాసంగా ప్రారంభించిన రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు ఐపిఎల్ విజయోత్సవ వేడుకలో తొక్కిసలాట సంభవించి పదకొండు మంది చనిపోగా నలభైకి పైగా అభిమానులు క్షతగాత్రులయ్యారనివార్త. తొక్కిసలాట మరణాలు కొత్తవి కావు. ఈ మధ్య ముగిసిన కుంభమేళా స్నానాల ఘట్టంలోనూ, హైద్రాబాద్‌లో సంధ్య సినిమాహాలు వద్ద పుష్పా2 రిలీజ్ సందర్భంలోను జరిగిన అనుభవాలు ప్రజలకు కనువిప్పు కలిగించకపోవడం విచారకరం. స్టేడియం వద్ద చనిపోయిన వారందరు యువకులే. హాజరైన అభిమానులే ముఖ్యమైన కారణం. కాని ప్రభుత్వాన్ని, పోలీసులను ఆడిపోసు కోవడం మామూలు అయిపోయింది.

-డా. ఎన్. ఎస్. ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### అశ్లీల వెబ్ సైట్లను నిషేధించాలి

మన దేశంలో ఇంటర్నెట్ వినియోగం పెరిగే కొద్దీ, యూత్ పయనిస్తున్న దిశలు కూడా మారిపోతున్నాయి. ముఖ్యంగా, అశ్లీల వెబ్‌సైట్లను తిలకించేసంఖ్య రోజు రోజుకు భయంకరంగా పెరుగుతోంది అన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ అశ్లీలవెబ్‌సైట్ల వల్ల యువత మానసికంగా దిగజారిపోతున్నారు. విద్యాప్రతిభ తగ్గిపోతోంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కొన్ని దేశాలలో లాగా, అశ్లీల వెబ్‌సైట్లను పూర్తిగా నిషేధించాలనే చర్య తీసుకోవాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### ఆర్సీబీ విజయోత్సవంలో విషాదం

పద్దెనిమిది సంవత్సరాల తర్వాత ఐపీ.ఎల్. లో తొలిసారిగా కప్పు గెలుచుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) విజయోత్సవాల్లో విషాదం నెలకొంది. చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 47 మంది గాయపడటం చాలా విచారకరం. స్టేడియం సామర్థ్యం కేవలం 40 వేలు మందికి మాత్రమే కాగా సుమారు రెండు లక్షల పైచిలుకు అభిమానులు తరలి వచ్చినట్లు చెబుతున్నారు. ఈ కారణంగానే భారీ తొక్కిసలాటకు దారితీసిందని భావిస్తున్నారు. అభిమానం సినిమా దీయేటర్ల వరకూ, టీవీల ముందు ఉండాలే తప్ప వీధుల్లోకి వచ్చిప్రాణాలు తీసుకొని తల్లితండ్రు లకు మానసిక క్షోభ ఇవ్వడం కాదు. ఈ సంబరాల వల్ల మృతి చెందిన ఆ కుటుంబాలకు దిక్కెవరు?. ఇలాంటి సంబరాలను ముందు ముందు ఏ రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థించడం కరెక్ట్ కాదేమో అనిపిస్తుంది.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### ప్లాస్టిక్‌ను నిషేధించాలి

జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని వార్షిక కార్యక్రమంలా జరుపుకున్నాం. వ్యర్థ పదార్థాల ద్వారా సంభవించే అనారోగ్య సమస్యల నుండి రక్షణ కలిగేలా అందరూ కలిసికట్టుగా చర్యలుతీసుకోవాలని వ్యాసాలు, ఉపన్యాసాలు చాలానే వచ్చాయి. అయితే ఇందుకు నడుంకట్టుకునేదవరనేదెవరు? దీనికి సమాధానం ప్రథమంగా ప్రభుత్వానిదే. ప్లాస్టిక్ సంచులను వాడద్దని చెబుతారేగాని ఈ ప్రొడక్ట్ ఉత్పత్తిని నిషేధించరెందుకు? పొద్దున కొనే పాల ప్యాకెట్ల నుండి సంతలో కొనే కూర గాయలను మూటగట్టే వన్నీ ప్లాస్టిక్ సంచులే. కొంత కాలక్రితం ఈసంచులను వాడద్దని షాపులవారిని హెచ్చరించారు. ఈ ప్రమాదకరమైన ఉత్పత్తిని నిషేధించాలి.

-ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

### పారదర్శకతతో సీటు ఇవ్వాలి

దేశంలో కొన్ని వందల విశ్వవిద్యాలయాలు ఉంటాయి. వాటి పరిధిలో వేల విద్యార్థుల వృత్తి విద్యా కోర్సులు లక్షలు ఖర్చు చేసి, శ్రమతో భవిష్యత్తు కోసం రిస్క్ తీసుకుంటారు. అది ఏ కోర్సు అయినా అభ్యర్థి ర్యాంకు, కేటగిరి ఒకటే. సదరు ప్రవేశ పరీక్షకు అన్నికోణాల్లో స్పష్టమైన నిబంధాలుంటాయి. కళాశాల ప్రవేశం సమానప్రతిభ ఉన్నప్పుడు, ఏఅంశం మీద ప్రాధాన్యత ఉందో తెలియపరుస్తూ అభ్యర్థికి అనుమానం నివృత్తి చేయాలి.

-బొల్లోజు మేఘానధ్, విశాఖపట్నం

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పేదలకు దూరమవుతున్న 'ప్రజారోగ్యం'!

**బ్యాంకుల నుంచి అప్పోసొప్పో చేసి నక్షత్ర హోటళ్ల స్థాయికి మించి ఆస్పత్రులను నిర్మించడం, ఆ తర్వాత పెట్టుబడిని వడ్డీతోసహా రాబట్టడం కోసం చేయకూడని, చేయరాని పనులు కూడా చేయడానికి వెనుకాడడం లేదు. ఈసంపాదన ఆరాటపు పోటీలో కొందరు నైతిక విలువలు పాటించడం లేదు. అందరూ అలాగే చేస్తున్నారని చెప్పడం లేదు కానీ అధిక శాతం ఆ మార్గంలోనే పయనిస్తున్నారు. వినడానికి కఠినంగా అనిపించినా ఇది వాస్తవం. పాలకులు కూడా ఈ విషయంలో ప్రేక్షకపాత్ర వహించడం దురదృష్టకరం. ప్రజారోగ్య రంగంలో ఇటువంటి వారిపై నిబంధనలు రూపొందించకపోవడం విచారకరం. సమీక్షలు, అధ్యయనాలు, కమిటీలతో కాలం గడుపుతున్నారే తప్ప సమగ్ర చట్టానికి రూపకల్పన జరగడం లేదు. ప్రజారోగ్య పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ఆరోగ్యవంతమైన సమాజం వైపు మనం పయనిస్తున్నామని చెప్పుకోవడం ఎంత ఆత్మవంచనో ఒకసారి మనసుపెట్టి ఆలోచించాలి.**

దామెర్ల సాయిబాబ

'అప్పిచ్చువాడు వైద్యుడు. ఎప్పుడు ఎడతెగకపారు యేరు..'లాంటి వసతులున్న ఊరినే నివాసానికిఎంపిక చేసుకోవాలని ఏనాడో సుమతీశతకకారుడు చెప్పారు. మన పెద్దలు వైద్యానికి ఎంత ప్రాముఖ్యత ఇచ్చారో ఇంతకు మించి ఉదాహరణ చెప్పక్కర్లేదు. జనారోగ్యమే జాతి మహాభాగ్యమని దేశ ప్రజలందరిని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయాల్సిన బాధ్యతపాలకులపై ఉంటుందని మనరాజ్యాంగ నిర్మాతలు స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగానే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. కేంద్రప్రభుత్వం, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. అయినా ఆ కోణంలో ఆశించిన మేరకు ఫలితాలు చేకూరడం లేదు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త కొత్త మందులు, చికిత్సా విధానాలను కనిపెడుతూనే ఉన్నారు. అయితే అంతకు రెట్టింపు స్థాయిలో వైద్యనిపుణులకు అంచనాలకు అందని రీతిలో రకరకాల రోగాలు కూడా విజృంభిస్తున్నాయి. మొన్నటివరకు మానవజాతినే గడగడలాడించిన కరోనా వ్యాధి మళ్లీ చాపకింద నీరులా విస్తరిస్తుందనేవార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. శుక్రవారం నాటికి ఐదువేలమూడు వందల మందికిపైగా ఈ వ్యాధిసోకింది. మొత్తంయాభైఐదు మందికిపైగా మరణించినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. దీనికితోడు మరికొన్ని విషజ్వరాలు విజృంభిస్తూనే ఉన్నాయి. కరోనా వ్యాధి మొదటిసారి సోకినప్పుడు దాన్ని అంతగా పట్టించుకో లేదు. కానీ రానురాను దాని ఉధృతికి ప్రపంచంలోని ఈ దేశం ఆ దేశం అనికాదు అన్ని దేశాలు భయాందోళనకుగుర య్యాయి. అగ్రరాజ్యమని విర్రవీగే అమెరికా లాంటి దేశం కూడా చిగురుటాకుల్లా వణికింది. భారతదేశం పరిస్థితి కూడా ఆందోళనకరంగా తయారైంది. ఈ రంగం, ఆరంగం అనికాదు విద్యారంగాన్ని మొదలు పెట్టుకొని ఆర్థికరంగం ఒకటేమిటి అన్ని విభాగాలపై దీని ప్రభావం తీవ్రంగా పడింది. లక్షలాది మంది వలస కార్మికులు పడ్డ ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఈ వ్యాధికి ఖచ్చితమైన చికిత్స లేదనేది వాస్తవమే కావొచ్చు. కానీ శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుకుంటే కొంతమేరకైనా వ్యాధిని నిరోధించవచ్చునని వైద్యనిపుణులు సూచించారు. ప్రస్తుతం కరోనా మళ్లీ విస్త రిస్తుందనే వార్తలు రావడంతో అప్రమత్తంగా ఉండాలని, రోగనిరోధక శక్తిని పెంచుకునే దిశలో చర్యలు తీసుకోవాలని డాక్టర్లు చెబుతున్నారు. వాస్తవంగా మనదేశంలో వైద్యఆరోగ్య రంగం డొల్లతనం కరోనా సమయంలో బయటపడింది. బెడ్లు, ప్రాణవాయువు (ఆక్సిజన్) అందక వేలాది మంది మరణించారంటే ఏమనుకోవాలి. మొదటిసారి కాదు, రెండోసారి విజృంభించినప్పుడు కూడా పరిస్థితిని అదుపు చేయ లేకపోయారు. ప్రాణాలను కాపాడలేక చేతులెత్తేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే కోవిడ్‌పై యుద్ధానికి అవసరమైన సాధన సంపత్తిని సమకూర్చుకోవడంలో విఫలమయ్యారని చెప్పొచ్చు. ప్రస్తుత పరిస్థితులు కూడా అందుకు విరుద్ధంగా లేవు. దేశ ఆరోగ్యవ్యవస్థ ఎంత బలహీనంగా ఉందో విజృంభిస్తున్న రోగాలు బయటపెడుతున్నాయి. వైద్య బృందాలు మాత్రం శక్తిమేరకు ఈ రోగాలవ్యాప్తిని అరికట్టి చికిత్స అందించేందుకు కృషిచేస్తూనే ఉన్నాయి. ఆనాటి కరోనా సమయంలో ఎందరో వైద్యులు నెలల తరబడి కుటుంబాలకు దూరంగా ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా పోరులో దాదాపు ఎనిమిది వేలమందికిపైగా సిబ్బంది బలైపోయినట్లు

## ఒక్క మాట

అప్పట్లోనే అంతర్జాతీయ నివేదికలు వెల్లడించాయి. అన్నింటికంటే ఘోరంగా వైద్య సిబ్బంది ఈ కరోనాను నియంత్రించేందుకు సిద్ధంగా ఉన్నా అవసరమైన వెంటిలేటర్లు, బెడ్లు లేకపోవడం నిస్సహాయంగా ఉండిపోవాల్సి వచ్చింది. ఏదిఏమైనా కరోనాయే కాదు విషజ్వరాల నుండి ప్రధానంగా నిరుపేదలను కాపాడడంలో విఫలమవుతున్నారనిచెప్పొచ్చు. ఇంతటి భారీ నష్టాలు చూసిన తర్వాత కూడా గుణపాఠం నేర్చుకోకపోవడం దురదృష్టం. పాలకులకు ఎన్నో ప్రాధాన్యతలు ఉంటాయి. ఓట్ల కోసం, సీట్ల కోసం, అధికారం కోసం వరాలు గుప్పించడం, అవి తీర్చేందుకు వందల కోట్లే కాదు లక్షల కోట్ల రూపాయలు వెచ్చించడం సహజమే, అవసరం కూడా. కానీ అదే సమయంలో ప్రజారోగ్యం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు నిధుల కేటాయింపులు అంశాలకు అంతగా ప్రాధాన్యత ఇవ్వడం లేదనేది కేంద్ర, రాష్ట్రాలు వైద్యరంగానికి కేటాయిస్తున్న నిధులను బట్టి తెలుస్తుంది. రోడ్లు అవసరమే. సంక్షేమ పథకాలను కాదనలేం. దారిద్ర్యరేఖకు దిగువనున్న నిరుపేద, నిర్భాగ్యులకు చేయూతనందించాల్సిందే. అందులో మరో వాదనకు తావులేదు. అదే సమయంలో వైద్యరంగాన్ని విస్మరించడం ఎంతటి ప్రమాదానికి దారితీస్తున్నదో తరచుగా బయటపడుతున్నది. కళ్లముందు ప్రాణాలు పోతున్నా కనీస ప్రయత్నం కూడా చేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నామంటే ఏమనుకోవాలి. ఎన్నో విదేశాలతో పోల్చినా భారతదేశంలో వైద్యరంగానికి కేటాయిస్తున్న నిధులు అంతంత మాత్రంగానే చెప్పొచ్చు. ఉన్న నిధులను సక్రమంగా వెచ్చించడంలోకూడా పర్యవేక్షణాలోపం స్పష్టంగా కనపడుతున్నది. అవినీతికూడా వైద్యరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మొన్న హైదరాబాద్ నడిబొడ్డులో ఉన్న ఎర్రగడ్డ మానసిక వైద్యశాలలో రోగులకు సరఫరా చేసిన ఆహారంలో కల్తీ ఉండడంతో ఒకరు మరణించడంతోపాటు తొంభైమూడు మంది అస్వస్థతకు గురయ్యారు. వారంతా విధివంచితులు. మానసిక వ్యాధిగ్రస్తులు. కళ్లముందు ఏం జరుగుతున్నా ప్రశ్నించలేరు. అలాంటి వారికి కల్తీ ఆహారం సరఫరా కావడం ఎంతటి దుస్థితిలో ఉన్నామో అర్థంచేసుకోవచ్చు. నకిలీ, నాసిరకం మందులు ఎందరి ప్రాణాలో తీస్తున్నాయి. నగరాల్లో ప్రైవేట్ వైద్యం అందుబాటులో ఉండడంతో కొంతవరకు ఖరీదైనా వైద్యం లభిస్తున్నది. కానీ గ్రామాల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రభుత్వరంగ ఆస్పత్రులు, ఆరోగ్య కేంద్రాలు మౌలిక వసతుల సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రామీణ ఆరోగ్య అవసరాల కోసం పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రపంచ ఆరోగ్యవ్యవస్థ ప్రమాణాలకు ఏ మాత్రం పోల్చడానికి వీలులేకుండా తయారవుతున్నాయనేది అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. మొన్న ఆమధ్య వెల్లడించిన లెక్కల ప్రకారం భారత్‌లో దాదాపు ఏడు లక్షలకు పైగా గ్రామాల్లో తొంభై కోట్ల మందికిపైగా ప్రజలు నివసిస్తున్నారు. ముప్పైవేల ప్రాథమిక కేంద్రాలు సేవలు అందిస్తున్నాయి. అందులో అధికశాతం ఆరోగ్య కేంద్రాలు ఒకే వైద్యుడి ద్వారా సేవలు అందిస్తుండగా ఐదు శాతం అసలు వైద్యుడే లేకుండా నడుస్తున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. దేశ ప్రజలు యేటా చేస్తున్న ఆరోగ్య వ్యయంలో రోగనిరోధక శక్తి కోసం 9.6 శాతం వెచ్చిస్తుండగా మూడు లక్షల అరవైవేల కోట్ల రూపాయలు రోగచికిత్సకోసం ఖర్చు చేస్తున్నారు. ఇక ప్రైవేట్ వైద్యం బీదాబిక్కిలకే కాదు సామాన్యులకు కూడా అందుబాటులో లేకుండాపోయింది. వైద్యం ఒక వ్యాపారం అయింది. రోగిని, రోగాన్ని పరిశీలించి, పరీక్షించి వైద్యం అందించే రోజులుపోయి రోగి జేబును చూసి వైద్యం చేసే రోజులు దాపురించాయి. బ్యాంకులనుంచి అప్పోసొప్పో చేసి నక్షత్ర హోటళ్లస్థాయికి మించి ఆస్పత్రులను నిర్మించడం, ఆ తర్వాత పెట్టుబడిని వడ్డీతో సహా రాబట్టడం కోసం చేయకూడని, చేయరాని పనులు కూడా చేయడానికి వెనుకాడడంలేదు. ఈసంపాదన ఆరాటపు పోటీలో కొందరు నైతిక విలువలు పాటించడంలేదు. అందరూ అలాగే చేస్తు న్నారని చెప్పడంలేదు కానీ అధికశాతం ఆ మార్గంలోనే పయనిస్తున్నారు. వినడానికి కఠినంగా అనిపించినా ఇది వాస్తవం. పాలకులు కూడా ఈ విషయంలో ప్రేక్షకపాత్ర వహించడం దురదృష్టకరం. ప్రజారోగ్యరంగంలో ఇటువంటి వారిపై నిబంధనలు రూపొందిం చకపోవడం విచారకరం. సమీక్షలు, అధ్యయనాలు, కమిటీలతో కాలం గడుపుతున్నారే తప్ప సమగ్ర చట్టానికి రూపకల్పన జరగడంలేదు. ప్రజారోగ్య పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ఆరోగ్యవంతమైన సమాజం వైపు మనం పయనిస్తు న్నామని చెప్పుకోవడం ఎంత ఆత్మవంచనో ఒకసారి మనసుపెట్టి ఆలోచించాలి. ఆరోగ్యం విషయంలో బాధ్యతంతా ప్రభుత్వాలపై వేయకుండాప్రజలు కూడా స్వీయనియంత్రణ పాటించాల్సిన అవసరం ఉంది. ●

# మానసిక రోగులకు వైకల్యమే శాపమా?

ఆళవందార్ వేణు మాధవ్

భారత పార్లమెంట్ ద్వారా ప్రజల హక్కులను కాపాడటానికి చట్టాలు రూపొందించబడినవి. వీటిలో కార్మికులు స్త్రీలు, బాలలు, వృద్ధులకు ప్రత్యేక హక్కులు కల్పించబడినవి. వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం సమాన హక్కులు, సమాన అవకాశాలు, గౌరవం, వివక్షత నిరోధించడానికి 'వికలాంగుల హక్కుల చట్టం2016ను పార్లమెంట్ ఆమోదించబడి 19 ఏప్రిల్ 2017 అమలు కాబడుతుంది. ఈ చట్టం ప్రకారం అంధత్వం, దృష్టిలోపం, కుష్టు, వినికిడి లోపం, చలనం లేని వైకల్యం, మానసిక వైకల్యం, మానసిక అనారోగ్యం లాంటి లోపాలు గుర్తించబడినవి. ఇలాంటి లోపాలున్న వ్యక్తులకు ప్రభుత్వాలు, ప్రభుత్వ సంస్థలు వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు కల్పించే బాధ్యత కలదు. 2014 సంవత్సరం ఒక నివేదిక ప్రకారం తెలంగాణ మొత్తం రాష్ట్ర జనాభాలో 12.2శాతం వికలాంగుల సంఖ్య ఉందని ఒక అంచనా. వికలాంగులు మానసికంగా కృంగిపోకుండా వారి మనోవికాసం కొరకు, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పునరావాసం కొరకు పింఛన్, ఇతరులపై ఆధార పడకుండా ఉన్నత విద్యలో రిజర్వేషన్లు, రైలు, బస్సులలో ప్రత్యేక రాయితీలు, బ్యాంక్, పోస్ట్ ఆఫీసులలో ప్రత్యేక క్యూలైన్ వసతి కల్పించింది. వికలాంగులు అనగానే ప్రజల మనస్సులో తళుక్కున మెరిసేవారు అంధులు, బధిరులు మాత్రమే, పుట్టుకతో కొంతమంది మానసికంగా శారీరక ఎదుగుదల లేని చాలా మంది సమాజం, కుటుంబంలో ఆదరణ లేక ఇతరులకు చెప్పుకోలేని స్థితి జీవిస్తున్నారు.




ఇలాంటి వారిని ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలు గుర్తించి వారికి అవకాశాలు కల్పిస్తున్నాయి. మానసిక వికలాంగులలో మానసిక వైకల్యం, మానసిక అనారోగ్యం అనే రెండు రకాలు. వీటిలో మానసిక వైఫల్యం పుట్టుకతో వచ్చేది. రెండవది వారు జీవించే స్థితిలో ఉంది. నేడు ఎక్కువగా మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారు. చదువుల కొరకు తల్లితండ్రులు, విద్యాసంస్థల ఒత్తిడి, ప్రేమ వైఫల్యం, నిరు ద్యోగం, పేదరికం, ఐ.టి రంగాల్లో పని భారం, మాదక ద్రవ్యాల సేవనం, రోడ్డు, రైలు ప్రమాదాల వలన కూడా మానసిక అనారోగ్యం పాలై ఎటువంటి గుర్తింపు, ఆదరణ లేక జీవచ్ఛవాలుగా జీవిస్తున్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎటువంటి సౌకర్యాలు లభించుట లేదు. రైల్వేలలో అన్ని రకాల వికలాంగులతో పాటు వారి అనుచరులకుకూడా రాయితీలు కల్పిస్తున్నారు. తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, విద్యార్థులకు వికలాంగులకు, విలేఖరులకు, బస్ పాసులు ఇస్తూ రాయితీలు ఇస్తుంది. నగరాల్లో ఉన్న మానసికవ్యాధి నిపుణుల వద్దకు మానసిక రోగులు చికిత్స కొరకు రావడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. వీరి ప్రయాణ నిమిత్తం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో పాసులు, రాయితీలు లేవు. పార్లమెంట్ ఆమోదించిన వికలాంగుల చట్టం2016 ప్రకారం మానసిక అనారోగ్యంతో బాధపడే వారికి రాయితీ లు ఇవ్వాలి. దేశంలో అత్యున్నత పార్లమెంట్‌లో ఆమోదిం చిన చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖచ్చితంగాఅమలు పరచాలి. కావున తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నడిపే బస్సులలో మానసిక వైకల్యం, మానసిక అనారోగ్యంతో బాధపడే వారికికూడా ప్రత్యేక పాసులు, రాయుతీలు ఇవ్వాలి. ●

# పోషకాహార లోపమే వ్యాధులకు మూలం!



రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని మొట్టమొదటి సారిగా 2019లో ఘనంగా జరుపుకున్నారు. 'ది ఫుచర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టి' అనే నినాదంతో జెనీవాలోని అడిస్‌అబాబా కాన్ఫరెన్స్‌లో ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలంటూ పిలుపు నిచ్చారు. ప్రజల్లో ఆహారభద్రతపై మరింత అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ ఏడాది కూడా ఈ దినోత్సవాన్ని సరికొత్త థీమ్‌తో ఘనంగా నిర్వహించనున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. ఆహార భద్రత అనేది ప్రభుత్వాలు, ఉత్పత్తిదారులు, వినియోగదారుల మధ్య భాగస్వామ్య బాధ్యత. అంతేకాదు మనం తీసుకునే ఆహారం సురక్షితమైనదేనా అని నిర్ధారించడంలో రైతు నుంచి కూలివరకు ప్రతి ఒక్కరి పాత్రఉంది. ఆహార భద్రత కోసం తగు చర్యలు తీసుకునేలా ప్రపంచ దేశాలను ప్రోత్సహించడం, ఆహార కొరత సమస్య ఉత్పన్నం కాకుండా చూడడం, ప్రజలు రకరకాల వ్యాధులను ఎదుర్కొనేలా వారికి పౌష్టికరమైన ఆహారం అందుబాటులో ఉండేలా చేయడం వంటివి తమ ప్రధాన ఎజెండాగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పేర్కొంది. ఈరోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని విలువ తెలుస్తుంది. ఆహరం పారేయడానికి ఒక్క నిమిషం చాలు, కాని ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృథా చేస్తారు. దీనికి సంబంధించే అంటే ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈరోజున ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం జరుపుకుంటారు. ఒకరు రోజంతా కష్టపడికూలి పనులు చేసి డబ్బు సంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఏసీ గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా అది కడుపు నింపుకోవడానికే. కోటి విద్యలు కూటి కొరకే. ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకంటే ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగుతామనో, లావైపోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్థలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. అలాగే వ్యాధుల బారినపడకుండా ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ఆహారం కలుషితమయ్యేందుకు, తద్వారా అనారోగ్యం కలి




గేందుకు బ్యాక్టీరియా, వైరస్, పరాన్న జీవులు కారణం. అధిక మోతాదులో వాడే రసాయనిక ఎరువులు, నిల్వ చేసేందుకు, రుచి కల్పించేందుకు ఉపయోగించే రసాయనాలు కూడా చేటు చేసేవే. ఎలాంటి జబ్బులబారిన పడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలతో పాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదం పప్పు, వాల్‌నట్స్ వంటివి ప్రతి రోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చెక్కర, ఉప్పు వాడకాన్ని చాలా తక్కువగా వాడటం ఉత్తమం. 50శాతం కేలరీలు అందిస్తున్న పంటలు 8 రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశెనగ, మొక్కజొన్న, వరి, జొన్న, గోధుమలు వీటైనంత ఎక్కువగా ఆహారంలో భాగం చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్‌ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9నెలల వరకు తల్లిపాలివ్వాలి. పుట్టగానే డబ్బాపాలను అలవాటు చేస్తే అప్పటి నుంచే వారిలో పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతోపాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గు చూపడం ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటులోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్నదేశాలలో 70శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాలవల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరవు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 75 దాటింది. దాదాపు 22దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోవే) పోషకాహార లోపం 35శాతం దాటిందని తేలింది. భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంట భూములలో పప్పు ధాన్యాలు, తదితర ఆహార ధాన్యాలతో విలసిల్లింది. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవటంతో వ్యవసాయాన్ని సమాధి చేసి, ఉన్న వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహించింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకు పోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి, మాటల్లో కాకుండా ఆచరణతో కూడిన ఆహార భద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు, జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం. ●

# గుంటూరు వార్త

## వ్యాపారులు ఆసీలు రుసుంను జిఎంసి రెవెన్యూ సిబ్బందికే చెల్లించాలి

### -కమిషనర్ పులి శ్రీనివాసులు


**గుంటూరు కార్పొరేషన్, జూన్6,ప్రభాతవార్త:** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సంగ్రీస్ మార్కెట్ చెత్త ఆస్కారం లేకుండా, ఆస్కారం కల్గిన పండ్లు దిగుమతి చేయు వారి నుండి ఆసీలు రుసుం వసూళ్లు చేసుకునే హక్కు కల్గిన టెండర్ దారు నిర్దేశిత గెజిట్ లోని నిబంధనలు పాటించనందున తన రుసుం వసూళ్లు చేసుకునే హక్కును ఈ నెల 4వ తేదీ నుండి రద్దు పరచడం



జరిగిందని, పండ్ల దిగుమతి వ్యాపారులు ఆసీలు రుసుంను జిఎంసి రెవెన్యూ సిబ్బందికే చెల్లించాలని, అలాగే నగరంలో తోపుడు బండ్ల వారు ఎవ్వరికీ ఆసీలు ఇవ్వాల్సిన అవసరం లేదని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సంగ్రీస్ మార్కెట్ చెత్త ఆస్కారం లేకుండా, ఆస్కారం కల్గిన పండ్లు దిగుమతి చేయు వారి నుండి ఆసీలు రుసుం వసూళ్లు చేసుకునే హక్కు పొందిన కాంట్రాక్టర్ షేక్ షంషీర్ నిర్దేశిత పరిధిదాటి తోపుడు బండ్లు, తాటి ముంజలు, బొప్పాయిలు, జామ కాయలు, ఈత కాయలు అమ్మే వారి నుండి కూడా ఆసీలు వసూళ్లు చేస్తున్నారన్నారు. అలాగే కేటాయించ బడిన హిమని స్వీట్ షాప్ నుండి సంగ్రీస్ పండ్ల మార్కెట్ వరకు వచ్చే చెత్తను సదరు కాంట్రాక్టరే తన స్వంత ఖర్చులతో పొత్తూరులోని డంపింగ్ యార్డ్ కి తరలించాల్సి నిబంధన ఉన్న తరలించడం లేదని అందిన ఫిర్యాదులను విచారించగా తరలించడం లేదని నిర్ధారణ జరిగిందన్నారు. సదరు కాంట్రాక్టర్ గుంటూరు నగరపాలక సంస్థ 202526 సంవత్సరం గెజిట్ నిబంధనల మేరకు నిర్దేశిత అమౌంట్ కి సంబందించి ముందస్తు చెల్లుబాటు అయ్యే చెక్ లను, లీజు అగ్రిమెంట్ రిజిస్టర్ చేయించి జిఎంసికి అందించనందున వారికి కేటాయించిన రుసుం వసూళ్లు చేసుకునే హక్కును ఈ నెల 4వ తేదీ నుండి రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. నగరంలో తోపుడు బండ్ల వారు ఎవ్వరికీ ఆసీలు ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా వసూళ్లు చేస్తే జిఎంసి కాల్ సెంటర్ 08632345103 కి ఫిర్యాదు చేస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఈద్గాలను పరిశీలించిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరుతూర్పు, జూన్6,ప్రభాతవార్త:** ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే నసీర్ బక్రీద్ శుభాకాంక్షలు...దయ, త్యాగం, సమానత్వానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులంతా సంతోషంగా జరుపుకోవాలని చెప్పే సిద్ధాంతమని వివరించారు. ఈద్గాలను పరిశీలించిన ఎమ్మెల్యే బక్రీద్ పండుగ సందర్భంగా గుంటూరు నగరంలోని ఈద్గాలను ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. పండుగ రోజు ప్రత్యేక ప్రార్థనలకు హాజరయ్యే ముస్లిం



ఎమ్మెల్యే నసీర్ ఆకాంక్షించారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ముస్లింలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఎదుటి మనిషిలో మంచితనాన్ని చూడమనే బక్రీద్ సారాంశమని పేర్కొన్నారు. పేదలకు సాయపడడంలోనే అసలైన సంతోషం ఉందని, ఇదే బక్రీద్ పండుగ సోదరులకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు, నిర్వాహకులకు సూచించారు. మంచినీటి సదుపాయం, టెంట్లు ఏర్పాటు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.

## సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవోను కోరిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, జూన్ 6 (ప్రభాతవార్త) :** సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవో మధులతను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రొంపిచర్ల మండలం గోగులపాడులో ఇంటి స్థలాల కొరకు కేటాయించిన భూమిని త్వరగా పేదలకు డాక్టర్ చదలవాడ... ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శుక్రవారం ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజల నుండి ఈ సందర్భంగా వినతిపత్రాలు స్వీకరించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు



అందించాలన్నారు. అదే విధంగా ప్రతి శుక్రవారం చేపట్టిన ప్రజావేదిక కార్యక్రమంలో పేద ప్రజలకు సంబంధించి అధిక శాతం ఇంటి స్థలాల కోసం వినతులు వస్తున్నట్టు తెలిపారు. ఇంటి స్థలాలు అందించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు విజ్ఞప్తి చేశారు. పార్టీ కార్యాలయంలో సమస్యలు స్వీకరించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున ప్రజల నుండి స్పందన వస్తుందన్నారు. ఆయా సమస్యలను సంబంధించిన పరిష్కరించాలని శాఖలవారీగా ఆదేశాలు ఇస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలియజేశారు.

## జిల్లాలో మానిటరింగ్ సిస్టంను పటిష్ఠం చేస్తాం : పల్నాడుజిల్లా ఎస్పీ

**నరసరావుపేట క్రైం, జూన్ 6 (ప్రభాతవార్త) :** జిల్లాలో మానిటరింగ్ సిస్టంను పటిష్ఠం చేస్తామని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు



తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రెండు నెలల వ్యవధిలో ఎనిమిది కేసుల్లో జీవితఖైదు, ఒక కేసులో మరణశిక్ష విధించామన్నారు. కోర్టుల్లో పూర్తి సాక్ష్యాధారాలను అందించడంలో పోలీస్ అధికారులు సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో ఎంతో కృషి చేశారని తెలియజేశారు. బక్రీద్ పండుగ త్యాగానికి, భక్తికి ప్రతీక... బక్రీద్ పండుగ త్యాగానికి, భక్తికి ప్రతీక అని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు అన్నారు. ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో శాంతి, సంతోషం తీసుకురావాలన్నారు. జిల్లాలో గోసంరక్షణ చట్టం –2017 అమలులో ఉన్నదన్నారు. గోవులను వధించడం పూర్తిగా నిషేధం అన్నారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తే చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ కె.శ్రీనివాసరావు తెలియజేశారు.

## 8న అవగాహనలో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, జూన్ 6,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 15సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈ ఆదివారం క్యాన్సర్ పై సమగ్ర అవగాహన సభను నిర్వహించనుంది.జూన్ 8వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభలో క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ టి.మహతి ప్రధానవక్తగా పాల్గొంటారు. ఆరోగ్యఖిలామలందరూ 346వ ఆరోగ్యసభగా నిర్వహించబడుతున్న ఈ సభకు హాజరు కావలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## ఆరోగ్యశాఖామంత్రిని కలిసిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, జూన్ 6 ప్రభాతవార్త :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్‌ను శుక్రవారం విజయవాడ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించి పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి గురించి చర్చించారు. మంత్రి సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.



## యోగాతో ఆరోగ్యం,మానసిక ఉల్లాసం

**బాపట్ల, జూన్6,ప్రభాతవార్త:** యోగా వలన ఆరోగ్యం,మానసిక సమతుల్యత మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. శుక్రవారం, యోగాంధ్ర లో భాగంగా ఆటవీ శాఖ ఆధ్వర్యంలో బాపట్ల మండలం నగరవనంలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ, యోగా అత్యంత ప్రాచీనమైన భారతదేశంలో రూపొందించిన ప్రక్రియ అని అన్నారు. యోగాను ఎన్నో సంవత్సరాల క్రితం ఋషులు, పూర్వీకులు రూపకల్పన చేశారన్నారు. దయచేసి జీవితంలో మానవులందరూ యోగా సాధన చేస్తే వారి శరీరం ఆరోగ్యం,మానసిక స్థితి సమతుల్యతతో అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఇటువంటి యోగ ప్రక్రియను భారతదేశానికే పరిమితం కాకుండా ప్రపంచానికి పరిచయం చేస్తే బాగుంటుందని,ప్రపంచమంతా యోగ పట్ల ఆకర్షితులు అవ్వటానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం వనికి వస్తుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి కి ప్రతిపాదించారని ఆయన తెలిపారు. అందుకు ఐక్యరాజ్యసమితి ఆమోదించి జూన్ 21వ అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని ఆయన తెలిపారు. 2014 సంవత్సరం నుండి ఇప్పటివరకు 172 దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు. యోగ పట్ల అనేక దేశాలు ఆకర్షితులై వారు యోగాను చేస్తూ వాటి ఫలాలను అనుభవిస్తున్నారని అన్నారు. గతంలో గుజరాత్ రాష్ట్రంలో లక్ష 53 వేల మందితో ఒక యోగ కార్యక్రమాన్ని నిర్వహించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో నమోదు చేశామన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్రంలో ఋషులు అందరి భాగంగా ఒక మాస్ యోగ నిర్వహించి ఆ చరిత్రను తిరగరాయడానికి జూన్ 21వ తేదీన విశాఖపట్నం ఆర్కే బీచ్ నుండి శ్రీకాకుళం వరకు 5 లక్షల మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. జిల్లాలో ఈ నెలను యోగా మహోత్సవంగా జరుపుకుంటున్నామని, దానికి యోగాంధ్ర అని పేరు పెట్టుకున్నామని తెలిపారు. దీనిలో భాగంగా యోగాను పర్యాటక ప్రాంతాలలో,బహిరంగంగా ఒక అంశంతో నిర్వహించుకుంటున్నామని ఆయన అన్నారు. జూన్ 21న రామాపురం బీచ్ మరియు సూర్యలంక బీచ్ లో పెద్ద ఎత్తున వేలాది మందితో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యోగాను బహిరంగ ప్రదేశాలలో నిర్వహించడానికి కారణం ప్రజలను ఆకర్షితులు చేసి యోగ పై ఆసక్తి పెంచి వారి ఆరోగ్యాలను మెరుగుపరచాలని సదుద్దేశంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. యోగాసనాలు వేయటానికి వచ్చిన విద్యార్థినీ,విద్యార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఈరోజు పిల్లలే రేపటి పౌరులు అని, ప్రాచీన ఋషులు అందించిన ఈ యోగా ప్రక్రియను సమగ్రంగా ఆచరిస్తూ ఆ ప్రయోజనాలను పసిగట్టి నిత్యజీవితంలో ఒక భాగం చేసుకొని వాటి ప్రతిఫలాలను అనుభవించాలని ఆయన తెలిపారు. సమాజం ఈ యోగా పరంపరను కొనసాగిస్తూ న్యాయమైన మంచి ఉత్తమ జీవితాన్ని గడపాలని ఈ యోగా యొక్క ముఖ్య లక్ష్యం అని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి గంగాధర్ గౌడ్, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, జిల్లా అధికారులు, ఎన్ సి సి విద్యార్థిని విద్యార్థులు మరియు తదితరులు

## డివిజన్‌లో శానిటేషన్ నిర్వహణ అధ్వానం

### ఎమ్మెల్యే గల్లా మాధవికి ఫిర్యాదు చేసిన తెదేపా నేతలు

**గుంటూరు క్రైమ్, జూన్ 6,ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అనేక డివిజన్లలో శానిటేషన్ నిర్వహణ చాలా అధ్వాన్నంగా ఉందని,సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని టిడిపి నేతలు ఎమ్మెల్యే గల్లా మాధవికి ఫిర్యాదు చేశారు.శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు అర్జీలు స్వీకరించి,వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే గల్లా మాధవి ఆదేశాలు జారీ చేశారు.తొలుత టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే గల్లా మాధవి కేక్ కట్ చేసి ఆయనకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. టిటి అకాడమీకి చెందిన విద్యార్థులకు ఎమ్మెల్యే గల్లా మాధవి "బ్లాక్ బెల్ట్ సర్టిఫికేట్లు "అందించారు.అదే విధంగా శ్రీలక్ష్మీనగర్,ఉడ్యోగ నగర్ లో సీసీ డ్రైన్లు,రోడ్లు నిర్మించాలని,గుడి నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఉద్యోగనగర్ కాలనీ వెల్ఫర్ అండ్ డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే గళ్ళా మాధవి కి వినతిపత్రం అందజేశారు.అదేవిధంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉన్న రజక వృత్తిదారుల కోసం శుభకార్యాలు



చేసుకోవడానికి "కమ్యూనిటీ హాల్" నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. ఆర్.ఎంసి మరియు పిఎంపి వైద్యులను హెల్త్ ప్రొవైడర్లుగా గుర్తిస్తూ జీవో నెంబర్ 46ను పునరుద్ధరించాల్సిందిగా కోరారు.వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి,సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే గల్లా మాధవి హామీ ఇచ్చారు.

## విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు : కమిషనర్

**గుంటూరుతూర్పు, జూన్6,ప్రభాతవార్త:** గుంటూరు నగరపాలక సంస్థ త్రాగునీటి సరఫరాలో ఇంజినీరింగ్ సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు



తప్పవని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం బిఆర్ స్టేడియం రిజర్వాయర్ ని ఆకస్మికంగా తనిఖీ చేసి, అనధికారికంగా త్రాగునీటిని ట్యాంకర్ల ద్వారా తరలించడం గమనించి, గతంలో హెచ్చరించినా పర్యవేక్షణ విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న ఏఈ రవి కిరణ్ ని సరెండర్ చేయాలని, రిజర్వాయర్ సిబ్బంది కేషయ్య, నాగరాజులను విధుల నుండి తొలగించాలని ఎస్ఈ ని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ త్రాగునీటి సరఫరా అనధికార తరలింపుపై తమకు అందిన ఫిర్యాదు మేరకు ఆకస్మికంగా బిఆర్ స్టేడియం రిజర్వాయర్ ను తనిఖీ చేశారు. ట్యాంకర్ల వివరాలు నమోదు రిజిస్టర్ ని పరిశీలించి, రిజిస్టర్ లో వివరాలకు, నీటిని తరలిస్తున్న ట్యాంకర్ల వివరాలకు వ్యత్యాసం ఉండడంపై సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు రిజర్వాయర్ లో అనధికార నీటి తరలింపుపై గతంలో కూడా అందిన ఫిర్యాదు మేరకు విధుల్లో సక్రమంగా ఉండాలని హెచ్చరించినా పని తీరు మార్చుకోని ఏఈని తన మాతృ శాఖకు సరెండర్ చేయాలని, సిబ్బందిని ఆప్కాస్ నుండి పూర్తిగా తొలగించాలని ఎస్ఈ ని ఆదేశించారు. నగరంలో రోజువారీ పర్యటనల్లో రిజర్వాయర్ తనిఖీలు చేస్తామని, త్రాగునీటి సరఫరాలో నిర్లక్ష్యంగా ఉండే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అడవి తక్కెళ్ళపాడు టిడ్కో గృహసముదాయాన్ని పరిశీలించి, త్రాగునీటి సరఫరాపై గత పర్యటనలో ఇచ్చిన ఆదేశాలు పాటించని ఇంజినీరింగ్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి, తక్షణం సదరు ప్రాంతానికి నీటి సరఫరా సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గడ్డిపాడు ఇన్నర్ రింగ్ రోడ్ లో ఆర్.టి.బి మంజూరు అయిందని, పనులు ప్రారంభమైతే ప్రత్యామ్నాయంగా వెంగళరావు, ఆటో నగర్ రోడ్లను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్వీఎన్ కాలనీలో పలు ప్రాంతాల్లో చేపట్టిన రోడ్డు, డ్రైన్లను పరిశీలించి, ఆయా ప్రాంతాల్లో మొక్కలు నాటాలన్నారు. పర్యటనలో కార్పొరేటర్లు వేముల్లపల్లి శ్రీరాం ప్రసాద్, షేక్ మీరావలి, డిఈలను నాగభూషణం, రమేష్ బాబు, ఎఎస్ఈ లు సోమశేఖర్, ఎన్విఎన్ ప్రసాద్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సమాజం మొత్తాన్ని కుదిపేసి తీవ్ర దు:ఖం కలిగించిన బెంగళూరు తొక్కిసలాట దృశ్యాలు

**గుంటూరు కల్చరల్, జూన్ 6,ప్రభాతవార్త :** హద్దులెరగని అభిమానం,నిర్వాహకుల అంతులేని నిర్లక్ష్యం,తమ బాధ్యతేమీలేదంటూ పూర్తిగా మరిచిన ప్రభుత్వం వెరసి బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో 11నిండు ప్రాణాలు బలయ్యాయని,50మంది గాయాల పాలై ఆస్పత్రుల్లో ఉన్నారని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది. సెలబ్రిటీలు వచ్చినప్పుడు,రాజకీయ సభలప్పుడు,మత సంబంధ ఉత్సవాల సందర్భంగా భారీ ఎత్తున జనం గుమిగూడటం,తొక్కిసలాటలు,మరణాలు రివాజుగా మారాయని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.వరుస తప్పిదాలు నిర్లక్ష్యాలు ఈ ఘటనకు దారితీశాయని మళ్ళీ మరో విషాదం చోటు చేసుకునే వరకు సంక్షోభంతా కుండా ఈ ఉదంతంతోనైనా దేశంలో అందరూ కళ్ళు తెరవాలని,ఇలాంటివి జరగనీయరాదని సంకల్పించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## వేసవి విజ్ఞాన తరగతులు ముగింపు వేడుకలు

**గుంటూరు కల్చరల్, జూన్ 6,ప్రభాతవార్త :** జిల్లా గ్రంథాలయంలోని సమావేశ మందిరంలో వేసవి విజ్ఞాన తరగతులు ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి వంకాయల సుబ్బరత్నమ్మ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి విజ్ఞాన తరగతులు 28.4.2025నుంచి 6.6.2025వరకు 40రోజులు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో గుళ్లపల్లి సుబ్బారావు,గుళ్లపల్లి చారిటబుల్ ట్రస్ట్, వి.బి.ప్రసాద్‌లింగం,కె.వి.రమణ,ఏలికె సుజాత, కె.యస్ప్లీ, ఉష గ్రంథపాలకులు కార్యాలయ సిబ్బంది కేంద్ర గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ పోలేరమ్మ తల్లిని దర్శించుకున్న కోన వెంకట్

**కర్లపాలెం, జూన్06,ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం పెద గొల్లపాలెం పంచాయితీ నక్కలవారిపాలెం గ్రామంలో వేంచేసిన శ్రీ పోలేరమ్మ తల్లి గుడిని ప్రముఖ సినీ రచయిత నిర్మాత కోన వెంకట్ గురువారం దర్శించుకున్నారు. ఆయనను మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సుబ్బారావు, మండల కన్వీనర్ ఏడుకొండలు సాదరంగా ఆహ్వానించారు సాంప్రదాయ బద్ధమైన పూజలతో ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ పోలేరమ్మ తల్లికి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఆయన



వెంట రాష్ట్ర యూత్ కార్యదర్శి జయభరత్ రెడ్డి,సచివాలయాల మండల కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, పూజారి శ్రీనివాసరావు,సర్పంచ్ లు ఏడుకొండలు,రమేష్, ఎంపీటీసీ లు లక్ష్మణ్,సుబ్బారావు,నాయకులు సోమిరెడ్డి,నాగరాజు రెడ్డి, బాబూరావు,గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జీవ ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవాలు

**పొన్నూరు, జూన్ 6,ప్రభాతవార్త:** పెదపూడి మండల పరిధిలోని శలపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగా పార్వతి సమేత చంద్రశేఖరస్వామి వారి దేవాలయంలో మొదటి



రోజు శుక్రవారం జీవ ధ్వజ స్తంభ ప్రతిష్ఠా మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. అర్చకస్వాములు ఆలయ సంబంధించిన పూజాదికార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం పుణ్యాహవచన, విష్ణు సహస్రనామ పారాయణ, రుద్రపారాయణం, పూర్వాంగ పూజలు, మంత్రపుష్పం, ప్రదక్షిణ బింధు వినియోగం నిర్వహించారు. రాత్రికి ధ్వజారోహణ, అఖండ దీపారాధన, శాంతిపఠనం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపైకి వేంచేపు చేశారు. అమ్మ, స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కమిటి సభ్యులు ఏర్పాట్లు చేశారు.

## ప్రభుత్వ షైనింగ్ స్టార్ అవార్డుకి ఎంపికైనందని స్కూల్ విద్యార్థులు

**పెదనందిపాడు జూన్ 6 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ అవార్డ్ కు పెదనందిపాడు నంది పాఠశాల విద్యార్థులు ఎన్. స్నిహిత కె. శ్రీ విద్యలు ఎంపిక అయినారు. 2024 25 విద్యాసంవత్సరానికి గాను పదోవతరగతిలో , స్నేహిత 590/600 మరియు శ్రీ విద్య 585/600 మార్కులతో ప్రతిభ కనబరిచినందుకు గాను





రాష్ట్ర ప్రభుత్వం వారి షైనింగ్ స్టార్ అవార్డ్ కు ఎంపిక చేయడం జరిగినది. ఈ అవార్డు క్రింద వారికి రూ.20 వేల నగదు పురస్కారం మరియు సర్టిఫికెట్ ని రాష్ట్ర ప్రభుత్వం వారు అందజేయట జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భముగా వారికి నంది స్కూల్ ప్రెసిడెంట్ కాకాని సత్యనారాయణ , సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దా లావు రత్తయ్య, ట్రెజరర్ లావు ఆదిశేషయ్య, జాయింట్ సెక్రెటరీ నర్రా బాలకృష్ణ,సభ్యులు నర్రా వీరయ్య .మరియు ఉపాధ్యాయ బృందమంతా అభినందనలు తెలియజేశారు.

## ప్రజల సమస్యలపై బాధ్యతగా వ్యవహరించాలి

**తిరువూరు, జూన్ 6, ప్రభాతవార్త :** సచివాలయాలకొచ్చే ప్రజల సమస్యలపై బాధ్యతగా వ్యవహరించాలని తిరువూరు చైర్‌పర్సన్ కొలికపోగు నిర్మల అన్నారు. శుక్రవారం చైర్మన్ 1, 10 సచివాలయాలను సందర్శించి అక్కడి ప్రజల సమస్యలకు సంబంధించిన అర్జీల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించడానికి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సచివాలయాల సిబ్బంది చైర్మన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ షేక్ హుస్సేన్, నాళ్ళ సురేంద్ర, పరసా సత్యనారాయణ, సుందర్‌కుమార్, మూడు దుర్గారావు, టిడిపి నేతలు కె శ్రీదేవి, జి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


**గుంటూరు నగర పాలక సంస్థ**

**ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన**

ఇ.టి.నెం 2,4,6,7,8,10,11,13 /2025-26 తేది 6-06-2025 గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను ప్రొక్యూర్మెంట్ ప్లాట్ ఫారం ద్వారా టెండరు పద్ధతిన రిజిస్టరు కాంట్రాక్టు దారుల నుండి టెండర్ కోరబడుచున్నవి.ఇతర వివరములకు www.apeprocurement.gov.in(procurement plarfrom వద్ద చూడవచ్చును.


| | |
|---|---|
| ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ఇ.టి.నెం | 2,4,6,7,8,10,11,13 /2025-26 |
| మొత్తం పనుల సంఖ్య | - 94 |
| అంచనా మొత్తం | - 29,54,39,700 |
| పనుల వివరములు | - రోడ్లు,కాలువలు,పైప్‌లైన్లు మరియు ఇతర పనులు |
| టెండరు బిడ్ కనపడుతేది | - 07.06.2025 ఉ॥10:30గం॥లకు |
| టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరు తేది | : 24.06.2025 సా॥3:00గం॥లకు |
| టెండరు బిడ్‌లను తెరచు తేది | : 24.06.2025 సా॥3:30గం॥లకు |

Superintending Engineer
Municipal Corporation,Gunrur.

# ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతాం

## గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ఎమ్మెల్యే నసీర్

**గుంటూరుతూర్పు,జూన్6,ప్రభాతవార్త:** ప్రజా దర్బార్ పేద ప్రజల సమస్యల పరిష్కారానికి వారధిగా నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే వారి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. వారి సమస్యలను సావధానంగా ఆలకించారు. ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు, మురుగునీరు, వ్యక్తిగత సమస్యల కోసం ఎక్కువ అర్జీలు ప్రజలు సమర్పించారు. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపిస్తామని, వెంటనే అధికారులకు ఆదేశాలు ఇస్తామని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. గతంలో రేషన్ కార్డుల కిఐసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ అర్హతను బట్టి మంజూర్యేలా చర్యలు తీసుకున్నామన్నారు.. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కేవలం ప్రజాదర్బార్ రోజునే కాకుండా సమస్యలు ఉంటే తనను ఎప్పుడైనా కలవచ్చని సూచించారు. వృద్ధులు పింఛన్ల కోసం అర్జీలు అందజేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం లో కేవలం 10 నెలల కాలంలోనే సీసీ డ్రెయిన్లు, రోడ్లు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వివిధ కారణాలను అడ్డుపెట్టి పింఛన్లకు ఎసరు పెట్టారని, రేషన్ కార్డులు తీసేశారని వివరించారు. అర్హతను బట్టి వీరందరికీ తిరిగి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే నసీర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గొల్ల ప్రభాకర్, హఫీజ్, సలీం, ఆంజనేయ ప్రసాద్, కందుకూరి వెంకట్, వంగర ఏడుకొండలు, అల్లం బాజీ, బ్రహ్మ సన్ని శ్రీనివాసరావు, ప్రభాకర్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్యూఆర్ కోడ్‌ల ద్వారా నాగార్జునకొండ చరిత్ర

**విజయపురిసౌత్, జూన్ 6 ప్రభాతవార్త:** ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునకొండలో క్యూఆర్ కోడ్‌ల రూపంలో నాగార్జునకొండ చరిత్రను అధికారులు అందుబాటులోకి తెచ్చారు. శుక్రవారం క్యూఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటు చేశారు. పురావస్తు శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాగార్జునకొండ కన్జర్వేటివ్ అసిస్టెంట్ యు.వెంకటయ్య ఆధ్వర్యంలో స్థానిక లాంచీస్టేషన్, నాగార్జునకొండలో క్యూఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఏ వెంకటయ్య మాట్లాడుతూ నాగార్జునకొండకు వచ్చే పర్యాటకులు ఇక్కడి చరిత్రను తెలుసుకునేందుకు క్యూఆర్‌కోడ్‌లు ఉపయోగపడతాయన్నారు. కొండలోని మాన్యుమెంట్స్‌లో చారిత్రక కట్టడాల గురించి వివరాలు పొందుపరిచినట్లు ఆయన పేర్కొన్నారు.



# శాఖా గ్రంధాలయంలో ముగిసిన వేసవి విజ్ఞాన తరగతులు

మంగళగిరి, జూన్ 6, ప్రభాతవార్త : మంగళగిరి శాఖ గ్రంథాలయంలో ఏప్రిల్28వ తేదీ నుండి జూన్ ఆరవ తేదీ వరకు జరిగిన వేసవి విజ్ఞాన తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమమునకు గ్రంథాలయ అధికారి ఎన్ ఆరోగ్యం అధ్యక్షత వహించారు, ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా నన్నపనేని నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రంథాలయమును ఉపయోగించుకుని వేసవి సెలవుల్లో విద్యార్థులు మంచి జ్ఞానాన్ని పొందే అవకాశం ఉంటుందన్నారు.ఇటు వంటి కార్యక్రమాలు పెట్టడం వలన విద్యార్థులు సెల్‌ఫోన్స్ కి టివి లకు దూరంగా ఉంచే అవకాశం ఉంటుందన్నారు.మరొక అతిథి డీఎస్కే శర్మ మాట్లాడుతూ మన గ్రంథాలయంలో అనేక రకములైన పుస్తకాలు అందుబాటులోఉన్నాయి వాటిని ప్రతిఒక్క విద్యార్థి చదివి జ్ఞానాన్ని సంపాదించుకోవాలనీ విద్యార్థులకు సూచించారు. .అనంతరం వేసవి తరగతుల్లో వివిధ పోటీలు నిర్వహించడం జరిగింది, వాటిల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమమునకు గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.



## త్యాగం, క్షమకు కట్టుబడి ప్రతి ఒక్కరూ తమలోనే స్వార్థాన్ని త్యజించాలన్నదే బక్రీద్ ప్రధానోద్దేశం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జూన్6,ప్రభాతవార్త:** పరమ పవిత్రమైన రంజాన్ తర్వాత ముస్లింలకు మరో ముఖ్యమైన పండుగ బక్రీద్ అని, త్యాగానికి ప్రతీకైన బక్రిద్ పండుగను ముస్లిం సోదరసోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పండుగలో బాగంగా మరణించిన తన పూర్వీకులు, పెద్దలకు ఇష్టమైన కానుకలు సమర్పించి వారిని స్మరించు కుంటారని అన్నారు. మానవ జీవితంలో త్యాగానికి ఉన్న విశిష్టతను చాటిచెప్పడమే బక్రీద్ పండుగ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఆటువంటి గొప్ప పండుగను నియోజకవర్గంలోని ముస్లింలందరూ సంతోషంగా జరుపుకోవాలని ప్రత్తిపాటి ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. రాగద్వేషాలకు, తారతమ్యాలకు అతీతంగా ప్రతి ముస్లిం అల్లాహ్ ఆదేశాలకు బద్ధులై జీవించాలన్నదే బక్రిద్ తెలిపే మరో గొప్ప సందేశం అని అన్నారు. బక్రీద్‌ను ఈద్‌అల్‌జుహా అని కూడా పిలుస్తారని, ఇస్లాంలోని ఐదు ప్రధాన సూత్రాలలో ఒకటైన హజ్ తీర్థయాత్రను ముస్లింలు ఈ నెలలోనే ప్రారంభించడం మరో విశేషమని ప్రత్తిపాటి తెలిపారు.



# ధ్వజారోహణము గరుడ ప్రసాద వితరణ


**గుంటూరు కల్చరల్,జూన్ 6,ప్రభాతవార్త :** స్థానిక కృష్ణనగర్ 1వ లైనులోని శ్రీగోదా పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు ధనకుదరం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో జరుగుతున్న



ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం సు ప్రభాత సేవతో ప్రారంభించి అనేక విశేష పూజలు నిర్వహించారు.అర్చక బృందం వేద మంత్రాలతో అనేక రాగ తాళాల సంగీత సమ్మేళనంతో వైనతేయని,ముక్కోటి దేవతలను ఆహ్వానించి విశేష పూజల అనంతరం ధ్వజారోహణ చేశారు.ప్రత్యేకంగా సంతానార్థులైన మహిళలకు గరుడ ప్రసాదాన్ని అందించారు.అధికసంఖ్యలో పాల్గొన్న భక్తులు,మహిళలు తీర్థప్రసాదాలను అందుకున్నారు.సాయంత్రం శ్రీ వేంకటేశ్వర సహస్రనామ స్తోత్ర పారాయణ,ఎదుర్కొలు సన్నాహం, రాయభారం కనుల పండువగా జరిగాయి.ఈ సందర్భంగా ధనకుదరం శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ శనివారం ఉదయం శ్రీగోదా పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణం,సాయంత్రం లక్ష మల్లెలార్చన,లక్ష తులసీ దళార్చన కనుల పండువగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

# కళాకారుల జీవితాలకు అండగా స్ఫూర్తి ఫౌండేషన్

**అమరావతి, జూన్ 6 ప్రభాతవార్త :** గుంటూరు నెహ్రూనగర్ 9వ లైన్ కు చెందిన మిరియాల శివప్రసాద్ జానపద కళాకారుడు 2022 వ సంవత్సరంలో కరోనా టైం లో కళాకారులకు ప్రోగ్రాం లేక వాళ్ళ కుటుంబాలు గడవలేని పరిస్థితుల్లో వాళ్ళ అబ్బాయి బాలాజీ వెంకటేష్ 6వ తరగతి చదవడానికి ఫీజు కట్టలేని పరిస్థితిలో స్ఫూర్తి ఫౌండేషన్ గురించి విని అర్జీ పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. వెంటనే స్ఫూర్తి ఫౌండేషన్ వారు స్పందించి వారి కుటుంబ పరిస్థితులు తెలుసుకొని వాళ్ళ బాబుకి 6వ తరగతి నుండి ఇప్పటివరకు 6వ తరగతికి రూ.20 వేలు, 7వ తరగతికి రూ.26,675 లు, 8వ తరగతికి 30 వేల 673 రూపాయలు, ఇప్పుడు 9 వ తరగతికి సిరిపురం స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి కడియాల శివప్రసాద్ రూ.33,500ల చెక్కు ఇచ్చి వాళ్ళ బాబు బాలాజీ వెంకటేష్ కి చదువుకోవడానికి ఇబ్బంది లేకుండా స్ఫూర్తి ఫౌండేషన్ వారు సహకారం అందించారు. విద్యార్థి తల్లిదండ్రులు స్పందిస్తూ కరోనా లాక్ డౌన్ నుండి ఇప్పటివరకు మా బాబు చదువుకోవడానికి సహాయ సహకారాలు అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీవ్యాల్ కి ఆర్థిక సహాయం అందించిన శిరీష మేడం కి స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులకు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు.




# ఏపి మోడల్‌స్కూల్‌లో దరఖాస్తుల స్వీకరణ

**రొంపిచర్ల, జూన్ 6 ప్రభాతవార్త :** మండలంలోని వి.రెడ్డిపాలెం గ్రామంలో ఏపి మోడల్ స్కూల్లో 7,8,9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ చేసేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రవినాయక్ శుక్రవారం కోరారు. ఆయా తరగతులలో కొద్దిసీట్లు మాత్రమే ఉన్నాయన్నారు. ఈ నెల 20లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 24న పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపికైన పెదకూరపాడు విద్యార్థులు

**పెదకూరపాడు, జూన్ 6 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్‌హైస్కూల్ పెదకూరపాడు విద్యార్థులు షేక్.రెహనా, షేక్.ఆసిఫ్ ఎంపికయ్యారు. వీరు ఇరువురు ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నారు. జాతీయ ప్రతిభా స్కాలర్‌షిప్ ప్రతి సంవత్సరం రూ.12 వేల చొప్పున నాలుగు సంవత్సరాలు వరుసగా కేంద్ర ప్రభుత్వం నుంచి స్కాలర్‌షిప్ అందుతుంది. వీరు ఇరువురు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా మంచి ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులు ఎస్కె ఆసిఫా రాష్ట్రస్థాయి హాకీ జట్టు కి రెండు పర్యాయాలు ఎంపికైంది. విద్యార్థుల ఎంపికపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి. రమణ స్కాలర్‌షిప్ కి ఎంపిక కావడానికి కృషి చేసినటువంటి జె.నరేష్‌ని, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.





# జంతు సంరక్షణకై గోవధ నిషేధం : సిఐ సురేష్

పెదకూరపాడు, జూన్ 6 ప్రభాతవార్త : బక్రీద్ పర్వదినం సందర్భంగా ఆవులు, దూడలు, ఒంటెలను వధిస్తే జంతువుల సంరక్షణ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని పెదకూరపాడు సర్కిల్ సి.ఐ. సురేష్ హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జంతు సంరక్షణకై గోవధ నిషేధమన్నారు. క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు జంతు వధ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. పండుగ ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన కోరారు.




# డబ్ల్యుహెచ్‌ఓ కార్యకలాపాల సవరణలకు కృషి

**విజయవాడ, జూన్ 6, ప్రభాతవార్త :** డబ్ల్యుహెచ్ఓ పాలన, కార్యకలాపాల్లో గణనీయమైన సవరణల కోసం తాము కృషి చేస్తున్నట్లు కనూ్య్మర్ ఛాయిస్ సెంటర్ ఎండి ఫ్రెడ్ రోడర్ తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ పారదర్శకత, సంస్కరణలకు కట్టుబడి, సీనియర్ పరిహార ప్యాకేజీలు తగ్గించి, రోగి సంరక్షణకు ప్రాధాన్యతనిచ్చే ప్రోగ్రాం నిధులకు తనకు తాను అంకితం చేసుకునే వరకు జాతీయ ప్రభుత్వాలు విరాళాలను తిరస్కరించాలన్నారు. పొగాకు నియంత్రణ ఆధునీకరించడం, రైతు పరివర్తనలను ప్రారంభించడం, ప్రజారోగ్యం, ఆదాయాలకు హానిచేసే అక్రమ వాణిజ్యం నిరోధిస్తేనే డబ్ల్యుహెచ్ఓ నిధులు వినియోగించేలా షరతు పెట్టాలన్నారు.

# రైతుల ప్రయోజనం కోసం పనిచేయండి

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సూచన

**పొన్నూరు, జూన్ 6,ప్రభాతవార్త:** జిల్లా జీడీసీ ఎమ్మెస్ ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వడ్రాణం హరిబాబును ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అభినందించారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ జీడీసి ఎమ్మెస్ ద్వారా రైతుల ప్రయోజనానికి శక్తివంచన లేకుండా పనిచేయాలని



ఛైర్మన్ హరిబాబుకు సూచించారు. రైతు కుటుంబంలో పుట్టిన హరిబాబుకు రైతుల కష్టాలు, బాధలు తెలుసునని, జీడీసి ఎమ్మెస్ ద్వారా రైతుల ప్రయోజనం కోసం శ్రమిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తన నియోజకవర్గ పరిధిలో వ్యక్తి జీడీసి ఎమ్మెస్ ఛైర్మన్‌గా నియమాకం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఈ పదవిని కట్టబెట్టారని, వారి నమ్మకాన్ని వమ్ము కాకుండా పదవికి వన్నె తెచ్చేవిధంగా నడుచుకొంటానన్నారు. రైతుల ప్రయోజనాలే అజెండాగా నరేంద్రకుమార్ సూచనలను, సలహాలను తీసుకొని ముందుకు సాగుతానన్నారు.

# కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేయాలి

## -ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు

**పొన్నూరు, జూన్ 6,ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమర యోధుడు, భూ పోరాట రథసారధి, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట సేనాని కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ఆశయ




సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో శుక్రవారం జరిగిన చంద్ర రాజేశ్వరరావు 111వ జయంతి సభలో ఆయన మాట్లాడారు. దున్నే వానికే భూమి దక్కాలని, లక్షలాది ఎకరాలు భూమిని నిరుపేదలకు భూ పోరాటం ద్వారా పంచిపెట్టిన భూ పోరాట యోధుడన్నారు. బెనారస్ యూనివర్సిటీలో డాక్టర్ చదవడానికి వెళ్ళి మార్క్సిజం పట్ల ఆకర్షితులై భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా నాయకునిగా, ఆదర్శ కమిటీ నాయకుడిగా సుస్థిర స్థానాన్ని పొందారన్నారు. నిజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని నడిపి పదివేల గ్రామాలకు విముక్తి కల్పించి, పది లక్షల ఎకరాలు పేద ప్రజలకు పంచారన్నారు. తొలుత రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు బాషా, శ్రీను, రామారావు, సుబాని,నిమ్మకాయల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# నేటి నుంచి జీవ ధ్వజ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం

**పొన్నూరు, జూన్ 6,ప్రభాతవార్త:** శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 8వ తేదీ ఉదయం 7.58గంటలకు జీవధ్వజ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ శుక్రవారం తెలిపారు. ప్రతిష్ఠామహోత్సవ సందర్భంగా 7వ తేదీన ఉదయం 8గంటలకు విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచన, వాస్తుహోమం, వాస్తుబలి, అఖండ దీపస్థాపన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. సాయంత్రం 4గంటలకు అంకురారోపణ, ప్రధానమండపారాధన, ప్రధానహోమములు ధాన్యాధివాసం, పుష్పశయ్యాదివాసము కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 8వ తేదీ ఉదయం 6గంటలకు నిత్యవిధి కార్యక్రమాలు 7.58గంటలకు జీవధ్వజ ప్రతిష్ఠాకార్యక్రమం జరుగుతాయన్నారు. మధ్యాహ్నం 12గంటల నుంచి అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, స్వర్ణపుర పట్టణ పురప్రజలు, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కారుమూరి ప్రకాష్ కోరారు.

# సాయినామస్మరణతో మార్మోగిన శలపాడు

**పొన్నూరు, జూన్ 6,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని శలపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయి బాబా మందిరంలో సాయిబాబా మందిరం 11వ వార్షికోత్సవ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఉదయాన్నే శ్రీ షిరిడి సాయిబాబా వారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని విశేషంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఓం సాయి....శ్రీ సాయి...జయజయ సాయి...ఓం సాయి...శ్రీ సాయి....జయజయ సాయి అనే సాయినామ స్మరణ జరిగింది. అష్టోత్తరం, సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయి నాథునికి ఇష్టమైన అప్పాలు, చపాతీలు, పటికబెల్లం, కొబ్బరి పలుకులు తదితర నైవేద్యాలను సమర్పించి భక్తిప్రపత్తులు చాటుకున్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శ్రీ షిరిడి సాయిబాబా మందిరం కమిటి సభ్యులు ఏర్పాట్లు చేశారు.



# విజయవంతంగా శామ్‌సంగ్ ఆర్అండ్‌డి ఇన్స్టిట్యూట్ 3వ స్టార్టప్ సమ్మిట్

**విజయవాడ, జూన్ 6, ప్రభాతవార్త :** నోయిడాలో ఆర్ అండ్ డి ఇన్స్టిట్యూట్ మూడవ స్టార్టప్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు శాంసంగ్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. ఈ డైనమిక్ ఈవెంట్ విఘాతకర సాంకేతికతను ప్రదర్శించేందుకు, ప్రభావవంతమైన భాగస్వామ్యాలను ప్రోత్సహించేందుకు, భవిష్యత్ ఆవిష్కరణలపై చర్చలకు ప్రేరణనివ్వడమే లక్ష్యంగా నిర్వహించామన్నారు. ఆరోగ్య రక్షణ, లాంగ్వేజ్ మోడల్స్, ఆడియో డీప్ ఫేక్ డిటెక్షన్, ఎక్స్టెండెడ్ రియాలిటీల్లో అత్యాధునిక పురోగతులపై దృష్టి సారించి తాజా ఎడిషన్ ఏఐ ఫస్ట్ స్టార్టప్‌లు, గ్లోబల్ టెక్ లీడర్లను ఒక చోట చేర్చిందన్నారు.

# అధికారుల తీరుపై అగ్రహం వ్యక్తపరిచిన ఎంపీపీ, ఎంపీటీసీలు

**యడ్లపాడు, జూన్ 6, ప్రభాతవార్త :** మండల సర్వ సభ్య సమావేశం అంటే ప్రతి 90రోజుల కొకసారి మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరియు కొత్తగా గుర్తించవల్సిన పనులు, వివిధ గ్రామాలలోని సమస్యలు తెలపటం, వాటికి అధికారుల నుండి వచ్చే సమాధానాల కోసం ఎదురు చూస్తామని అయితే అధికారుల తీరు మాత్రం సరిగాలేదని, మండల అభివృద్ధిపై వీరికి




సరిగా పట్టనట్లుగా వ్యవహరించటం సరికాదని మండల పరిషత్ అధ్యక్షురాలు పిడతల ఝాన్సీసాగర్ మరియు ఎంపీటీసీ సభ్యులు ముక్తకంఠంతో అగ్రహం వ్యక్త పరిచారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఇందులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సరిగా రాకపోవటంతో వచ్చిన ముగ్గురు, నలుగురు అధికారుల సమాచారంతో సర్దుకు పోవల్సి రావటంతో అసంతృప్తికి లోనైనారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తదుపరి సమావేశంలో అన్ని శాఖల అధికారులు రావల్సిందేనని అందరూ కోరటం జరిగింది. ఇందులో ప్రధానంగా ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగితే సమీపంలో వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారని, దీనిని వైద్యశాఖ అధికారులు గుర్తించి జాతీయ రహదారిపై నిత్యం అందుబాటులో ఉండేవిధంగా వైద్య కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వివరిస్తూ ఖరీప్ పంటకు సంబంధించి అన్ని రకాల పచ్చిరొట్ట ఎరువులు సబ్సీడిపై అందుబాటులో ఉన్నాయని, దీనిని రైతులు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ఐసిడిఎస్ అధికారులు వివరిస్తూ నేడు సమాజంలో జరుగుతున్న మార్పుల కారణంగా మైనర్‌లు వివిధ రకాల ఇబ్బందులలో పడుతున్నారని, దీనిపై తల్లిదండ్రులు గుర్తించి వారికి తెలియజేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. జియో ట్యాగ్ అనుమతులు ఇంకా రాలేదని అవి వచ్చేవరకు గృహనిర్మాణాలు ప్రారంభించ వద్దని, అనుమతులు వచ్చిన తదుపరి వెంటనే తెలియజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడివో వి హేమలతాదేవి, ఇవోపిఆర్‌డి జాకీర్‌హుసేన్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# శారీరక వ్యాయామము మానసిక ఒత్తిడిని జయస్తుంది

**యడ్లపాడు, జూన్ 6, ప్రభాతవార్త :** శారీరక మరియు మానసిక అరోగ్యానికి క్రీడలు చాలా ఉపయోగపడతాయని, శారీరక వ్యాయమం వలన మానసిక ఒత్తిడిని జయించి అరోగ్యంగా జీవితకాలాన్ని అరోగ్యవంతంగా జీవించవచ్చునని ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్, ఎంపీడీవో వి హేమలతాదేవి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయం నందు కిశోర వికాసం కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, కిశోర బాలికలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఐసిడిఎస్ సిబ్బంది, వెలుగు, ఎన్‌అర్‌జిఎస్ అధికారులు పాల్గొన్నారు.




# కాలుష్య నియంత్రణక చర్యలు చేపట్టండి

**యడ్లపాడు, జూన్ 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు పంచాయితీ శివారు గ్రామం బోయపాలెం గ్రామానికి చెందిన జనసేన నాయకులు శుక్రవారం ఎంపీడివో వి హేమలతాదేవికి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ గ్రామంలోని సుప్రియ స్పిన్నింగ్ మిల్లు, వసుంధర స్పిన్నింగ్ మిల్లు, విశ్వతేజ స్పిన్నింగ్ మిల్లు, రంగనాయక స్పిన్నింగ్ మిల్లు, సక్కు మిల్లుల నుండి ఇబ్బందులు పడుతున్నామని, వీటి కారణంగా ఎన్నో వ్యాధులకు బలికావల్సి వచ్చిన పరిస్తితులు వస్తున్నాయని, వీరు విడుదల చేస్తున్నటువంటి హానికర రసాయనాల కారణంగ పరిసర ప్రాంతంలోని నీటితో పాటు వాటర్ ప్లాంట్, వాయు కాలుష్యం, శబ్దకాలుష్యం బాగా వస్తున్నాయని, ఇవన్నీ చెరువులో కలవటం అక్కడ నీటి కాలుష్యం రావటం జరుగుతుందని, కావున సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామని పార్టీ నాయకుడు ఈ శ్రీకాంత్ మరి కొందరు కోరుతున్నారు.




# పురపాలక సంఘం అంజుమన్ కమిటి ఆధ్వర్యంలో బక్రీద్ పండుగ ఏర్పాట్లు : టిడిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్

**చిలకలూరిపేట,జూన్6,ప్రభాతవార్త:** మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆదేశాల మేరకు చిలకలూరిపేట పురపాలక సంఘం, అంజుమన్ కమిటి ఆధ్వర్యంలో బక్రీద్ పండుగ ఏర్పాట్లు జరుగుతున్నాయని టిడిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంజుమన్ కమిటి ఆధ్వర్యంలో నేడు బక్రీద్ పండుగ ఏర్పాట్లు అడ్డరోడ్డు ఈద్గా సెంటర్, పురుషోత్తమపట్నం ఈద్గా వద్ద, మద్ది నగరంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పండుగ రోజున ఈద్గాకు వచ్చే ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని సమద్‌ఖాన్ తెలిపారు.



## పట్టణంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి చొరవతో అన్ని వార్డులలో అభివృద్ధి పనులు : మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని


**చిలకలూరిపేట,జులై6,ప్రభాతవార్త:** పట్టణంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి చొరవతో అన్ని వార్డులలో అభివృద్ధి పనులు నిర్వహించుకునేందుకు తగిన నిధులు మంజూరు అయ్యాయని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ షేక్ రఫాని ఛాంబర్‌లో



నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే అనేక అభివృద్ధి పనులు చేయడమే కాకుండా పనులు చేసేందుకు తగిన నిధులు మంజూరు కావడం హర్షణీయమని అన్నారు. పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, మంచినీటి చెరువులకు నిండుగా మంచినీటిని నింపటం, నూతన రోడ్లు, మరమ్మత్తులకు నిధులు కేటాయింపులు తదితర అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. పురపాలక సంఘ పరిధిలోని అన్ని వార్డులలో పనులు వేగవంతమవుతాయని తెలిపారు. 116 కోట్లతో 38 కిలోమీటర్ల పైప్‌లైనని తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే ప్రత్తిపాటికే దక్కుతుంది : 22వ వార్డు కౌన్సిలర్ కూనల ప్రమీల ఈ సందర్భంగా 22వ వార్డు కౌన్సిలర్ కూనల ప్రమీల మాట్లాడుతూ పురపాలక సంఘంలోని చిలకలూరి ఎట ప్రజల దాహర్తిని తీర్చేందుకు మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి చూపిన నిబద్ధతను ఆమె ప్రసంశించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రూ116 కోట్లతో 38 కిలోమీటర్ల పైప్‌లైన్‌తో శాశ్వత పరిష్కారం చూపారని అన్నారు. చిలకలూరిపేట అభివృద్ధి ప్రధాత ప్రత్తిపాటి గతంలో నియోజకవర్గ అభివృద్ధికి ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. ఆయన నాయకత్వంలో పట్టణం అభివృద్ధి వేగంగా పయనించిందని ఆమె తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే నాయకుడిని ఎన్నుకోవడం ప్రజలకు అదృష్టమని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా శాసనసభ్యులు ప్రత్తిపాటికి ఆమె శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు కనమర్లపూడి లక్ష్మీతిరుమల, బేరింగ్ మౌలాలి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు



పొన్నూరు, జూన్ 6,ప్రభాతవార్త: ఈ నెలలో 10వ తేదీ నుంచి3వ తేదీ వరకు, 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నిర్వహించే ఆధార్ క్యాంపులను అవసరార్థులు సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళరమేష్‌బాబు కోరారు. అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 10,11తేదీలలో నాగులచెరువు సచివాలయం, 9వ సచివాలయంలో క్యాంపులు జరుగుతాయన్నారు. 12,13తేదీలలో ఎపి స్కూల్ జరుగుతాయన్నారు. 24,25 తేదీలలో 9వ వార్డు మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాల, నేతాజీనగర్ మునిసిపల్ హైస్కూల్‌లో ఈ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. 26,27తేదీలలో 14వ వార్డు మునిసిపల్ ఎలిమెటరీ పాఠశాలలో ఆధార్ క్యాంపులు జరుగుతాయన్నారు. సంబంధిత పత్రాలతో కేంద్రాలకు వెళ్ళి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఈ క్యాంపులు సూచించిన ప్రదేశాలలో జరుగుతాయన్నారు.

## ప్రజా వ్యతిరేక పాలనతోనే వైకాపాను ప్రజలు తిరస్కరించారు : తెలుగుయువత

**నరసరావుపేట టౌన్, జూన్ 6 ప్రభాతవార్త :** ప్రజా వ్యతిరేక పాలనతోనే వైకాపాను ప్రజలు తిరస్కరించారని తెలుగుయువత నాయకులు గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఇటీవల కాలంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుపై ఆరోపణలు చేయడాన్ని ఖండించారు. వైఎస్సార్‌సీపీ వెన్నుపోటు దినోత్సవం పేరుతో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజా వ్యతిరేక విధానాలపై చేసే పోరాటాలకు అనుమతి ఇవ్వకుండా నాయకులను అరెస్ట్ చేసే వారని గుర్తు చేశారు. వైకాపా నాయకులు ప్రజా హక్కులను కాలరాశారని విమర్శించారు. ఇప్పటికైనా ఆత్మ విమర్శ చేసుకొని ప్రజా తీర్పును గౌరవించాలని తెలుగుయువత నాయకులు గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.

## శ్రీలక్ష్మీ చెన్నకేశవ జూనియర్ కళాశాల విద్యార్థినికి ప్రతిభ పురస్కారం అందజేత




**మాచర్ల, జూన్ 6 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ 2025 ప్రతిభా పురస్కారాలకు స్థానిక శ్రీలక్ష్మీ చెన్నకేశవ ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని గన్నెబోయిన ఊర్మిళ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ విభాగంలో ఎన్నికైనట్లుగా కళాశాల ప్రిన్సిపల్ డి.విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఊర్మిళను ఆదర్శంగా తీసుకొని లక్ష్యంతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. మట్టిలో మాణిక్యం అన్నట్లు పేద కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి ఇంటర్ ఫలితాల్లో వెయ్యికి 955 మార్కులు సాధించి ప్రతిభా పురస్కారానికి ఎంపికవడం గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం ఊర్మిళను వైస్ ప్రిన్సిపల్ డి.విజయకుమారి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మాచర్ల నారాయణ స్కూల్ విద్యార్థినికి ప్రతిభ పురస్కారం అందజేత



**మాచర్ల, జూన్ 6 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని నారాయణ స్కూల్ విద్యార్థిని ఎన్.విజయశ్రీసాయి తేజస్విని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డుకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఉల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల విద్యాశాఖాధికారి అల్లి సురేష్, నారాయణ స్కూల్ జిల్లా ఏజీఎం లక్ష్మణ్‌రెడ్డి పాల్గొని విద్యార్థిని తేజస్వినిని శాలువాతో సన్మానించి మెమెంటోను బహూకరించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉల్లారెడ్డి, ఎంఈఓ సురేష్, స్కూల్ జిల్లా ఏజీఎం లక్ష్మణ్‌రెడ్డి, విద్యార్థిని తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ కత్తి వ్రాసిన పలు పుస్తకాలు కేశవరావుకు అందజేత



**పొన్నూరు, జూన్ 6,ప్రభాతవార్త:** మహాకవి, అభినవ అంబేద్కర్, దళిత ఉద్యమనేత డాక్టర్ కత్తి పద్మారావు రచించిన పలు పుస్తకాలను తెలంగాణా పోరాట వీరుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావుకు లోకాయుత పబ్లికేషన్స్ డైరెక్టర్ కత్తి చేతన్ అందజేశారు. డాక్టర్ కత్తి పద్మారావు రచించిన 91వ పుస్తకం దేశం మన రాజ్యాంగం, 92వ పుస్తకం సావిత్రిబాయిపూలెతోపాటు పలు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ డాక్టర్ కత్తి పద్మారావు సామాజిక దృక్పధంతో పుస్తకాలు వ్రాస్తారని, ఆయన పుస్తకాలు సమాజంలో చైతన్యాన్ని తెచ్చిపెడతాయన్నారు. దళితుల అభ్యున్నతికి నాడు అంబేద్కర్ పాటుపడితే నేడు కత్తి పద్మారావు పాటుపడుతున్నారన్నారు. దళితుల పక్షాన నిలిచి ఉద్యమాలు నడిపి దళితుల అభ్యున్నతికి అవసరమైన ఎన్నో ప్రయోజనాలను సాధించిన ఘనుడు డాక్టర్ కత్తి పద్మారావు అని కొనియాడారు. డాక్టర్ కత్తి పద్మారావు రచించిన పుస్తకాలను ప్రతి ఒక్కరూ చదవాలన్నారు. తద్వారా సమాజం గురించి తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు.

## అమెరికాలో డిగ్రీ అందుకున్న నాగరాణికి అభినందనలు



**పెదనందిపాడు జూన్ 6 (ప్రభాతవార్త):** పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎమ్.సి.ఎ పూర్వ విద్యార్థి వేముల నాగరాణి అమెరికా లోని డెలావేర్ న్యూ క్యాస్టల్ లోని విల్మింగ్టన్ యూనివర్సిటీ నుండి లీలీ డిగ్రీ ని అందుకున్నారు సందర్భంగా జరిగిన యూనివర్సిటీ కాన్వకేషన్ ఫంక్షన్ లో "MS ఇన్ ఇన్ఫో సిస్టమ్స్ టెక్నాలజీస్" లో 3.88 బిశితి తో మాస్టర్ డిగ్రీ ని అందుకున్నారు. వేముల నాగరాణి .ప్రత్తిపాడు మండలం బొర్రావారిపాలెం గ్రామానికి చెందిన సామాన్య మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చారు పెదనందిపాడు పి.ఎ.ఎస్ కళాశాలలో బి.ఎస్సి, ఎమ్.సి.ఎ పూర్తి చేసి కొంతకాలం ఇన్ఫోసిస్ లో జాబ్ చేసి తదనంతరం అమెరికాలో లీలీ డిగ్రీ పూర్తిచేయడం పట్ల కళాశాల పాలకవర్గ అధ్యక్షులు విశ్రాంత విజిలెన్స్ ఎస్పి కాళహస్తి సత్యనారాయణ . కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్. విజ్ఞాన సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య . కోశాధికారి లావు ఆదిశేషయ్య. జాయింట్ సెక్రటరీ నర్రా బాలకృష్ణ. కళాశాల పాలకవర్గ సభ్యులు నర్రా వీరయ్య. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వీర రాఘవయ్య. వైస్ ప్రిన్సిపాల్ కే. ప్రతాప్ కుమార్ . ఫీజికల్ డైరెక్టర్ డాక్టర్ పాతూరి శ్రీనివాసరావు. కళాశాల అధ్యాపక. అధ్యాపకేతర సిబ్బంది. వారి కుటుంబ సభ్యులు శుభాశీస్సులు తెలిపారు.

## ముగిసిన శాఖ గ్రంధాలయవేసవి విజ్ఞాన శిబిరం



**పెదనందిపాడు జూన్ 6 (ప్రభాతవార్త) :** పుస్తక పఠనం వలన మానసిక ఉల్లాసం కలుగుతుందని, విషయ పరిజ్ఞానం పెరుగుతుందని ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, గ్రంథాలయ పుస్తక పఠనం వలన ప్రపంచ జ్ఞానం కలుగుతుందని కూటమి నాయకులు.దాత రావి శివరామకృష్ణయ్య అన్నారు. పెదనందిపాడు శాఖ గ్రంథాలయం లో ఏప్రిల్ 28 నుండి గత 40 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా శుక్రవారం గ్రంథాలయ నిర్వహకురాలు పి సుభాషిని అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రావి శివరామకృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునేందుకు గ్రంథాలయాలు ఎంతగానోఉపయోగ పడతాయన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందిన .గ్రంథాలయ ప్రాధాన్యతను మరువకూడదని, గ్రంథాలయ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు మాట్లాడుతూ నీతి కథలు, కథనాలు, నీతి పద్యాలు, చిత్రలేఖనం వంటి సృజనాత్మక కృత్యాలు నిర్వహించడం వలన విద్యార్థులలో నైతికవిలువలు పెరుగుతాయని, సృజనాత్మకత నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు ఖాళీ సమయాలలో గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం అలవరుసుకోవాలని కోరారు. 40 రోజులుగా శిక్షణ శిబిరంలో పాల్గొని విద్యార్థులు నేర్చుకున్న చిత్రలేఖనం, నీతి పద్యాలు,నీతి కథలు, పెన్సిల్ ఆర్ట్, క్యారమ్స్, నృత్యం, పాటలు తదితర అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిరంజీవి,విశ్రాంత ఉపాధ్యాయులు శిఖ శామ్యూల్ బాబు, విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు గారపాటి రమేష్. బిరుదు రాజు లక్ష్మణ్ రాజు. సుజాత .పుష్పావతి .మంజుల. పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## 1వ తరగతి విద్యాహక్కు చట్టం ఉచిత ప్రవేశాలకు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయండి

### -ఎంఈవోలకు సమగ్రశిక్ష సూచన

**గుంటూరు విద్య,జూన్ 6,ప్రభాతవార్త :** విద్యాహక్కు చట్టం 2009సెక్షన్ 12(1)సి ప్రకారం జిల్లాలోని ప్రైవేటు పాఠశాల్లో ఒకటో తరగతిలో 25శాతం ఉచిత సీట్లకు విద్యార్థుల ప్రవేశం కొరకు మొదటి విడతలో 1150సీట్లు కేటాయించడమైందని,ఈ క్రమంలో జిల్లాలోని అన్నిమండల విద్యాశాఖాధికారులు తమ కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసిన ఆర్‌టిఈ 12(1)సి క్రిం సీటు పొందినవారు ఆయా పాఠశాల్లో ప్రవేశం అగునట్లు తగు చర్యలు తీసుకొనవలెనని సమగ్ర శిక్ష గుంటూరు జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఏ.పద్మావతి ఆదేశించారు.ఏ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం కూడా ఏ విద్యార్థి యొక్క ప్రవేశం ఎటువంటి కారణం లేకుండా నిరాకరించకూడదు.ఏ పాఠశాల యాజమాన్యమైన ప్రవేశం నిరాకరించినట్లయితే సంబందిత తల్లిదండ్రులు మీ యొక్క రాతపూర్వక ఫిర్యాదును సంబంధిత మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించవలసిందిగా తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.ఎంపిక జాబితాలో పేర్లున్న తలిదండ్రులు వేంటనే మీ మెయిల్‌కి వచ్చిన మేసేజ్ ను చెక్ చేసుకొని మీకు కేటాయించబడిన పాఠశాలను సంప్రదించి ప్రవేశం నిర్ధారణ చేసుకొనవలెనని ప్రవేశం కొరకు ఏ ఒక్కరూ కూడా ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.అలాగే మండల విదా ్యశాఖాధికారులు అందరూ కూడా మీకు జిల్లా కార్యాలయం నుండి పంపించబడిన మొదటి జాబితాను పరిశీలించి తల్లిదండ్రులు మరియు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పరస్పర సమన్వయం చేసుకొని వారందరికీ ప్రవేశం పూర్తయ్యేలాగా చర్యలు తీసుకొనవలెనని సూచించారు.ఈ జాబితాలో పేర్లున్న తల్లిదండ్రులు పిల్లవాని ప్రవేశం 10.6.2025సాయంత్రం 5.00గంటల లోపు పూర్తి చేసుకొనవలెను.వారికి ఎలాంటి సమస్యలు ఉత్పన్నమైనా సంబంధిత మండల విద్యాశాఖాధికారిని సంప్రదించవలెనని గుంటూరు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఏ.పద్మావతి పేర్కొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

గుంటూరు విద్య,జూన్ 6,ప్రభాతవార్త : ముస్లీం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలను స ్వరాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ తెలిపారు.రాష్ట్ర ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులుండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని,పేదల పట్ల జాలి,దయ కలిగి ఉండడమే ఈ పండుగ ఇచ్చే సందేశమన్నారు.

## బక్రీద్ రోజు జంతువధ నిషేధం

### -కమిషనర్ వేణుబాబు

మాచర్ల, జూన్ 6 ప్రభాతవార్త: బక్రీద్ పండుగ రోజున మాచర్ల పట్టణంలో అనధికార జంతువధను నిషేధించినట్లు మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు తెలిపారు. పల్నాడు జిల్లా కలెక్టరు ఉత్తర్వుల మేరకు శనివారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని మాచర్ల పట్టణంలోని అనధికార జంతువధను నిషేధించారన్నారు. అనధికారికంగా దున్నలను, ఆవులను, గేదెలను, ఒంటెలను, గొర్రెలను, మేకలను, కోళ్లను తరలించడం నిషేధమన్నారు. ఇందుకు విరుద్ధంగా చేస్తే భారత రాజ్యాంగం ఆర్టికల్ 48, ఆంధ్రప్రదేశ్ గోహత్య నిషేధం, జంతు సంరక్షణ చట్టం 1977, జంతువుల పట్ల క్రూరత్వ చర్య చట్టం 1960 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అధికారికంగా దొరికే వాటిని మాత్రమే కొనుగోలు చేసి పండుగను జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బ్రక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయాన్ని అన్ని గ్రామ పంచాయితీలలో విస్తరింపచేయాలి

**బాపట్ల,జూన్6,ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరింపచేయటానికి వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది సమన్వయం తో పని చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వై రామకృష్ణ అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ఏపిసిఎన్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఈటిసి బాపట్ల నందు 4వతేది నుండి 6వ తేది వరకు మూడు రోజుల పాటు ఎడిఎ లకు, మండల వ్యవసాయ అధికారులకు, ఉద్యానవన శాఖాధికారులకు, ఏపిసిఎన్‌ఎఫ్ క్యాడర్ కు జిల్లా స్థాయిలో శిక్షణా ముగుంపు కార్యాక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి వై రామకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నసన్న కారు, కౌలు రైతులు అందరికీ ప్రకృతి వ్యవసాయ విధానాలపైన , ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి రైతు పిఎమ్‌డిఎస్ సాగు చేసి భూమిలో కలియ దున్నుట ద్వారా భూమిలో సేంద్రీయ కర్బనం పెంచుకోవచ్చునని, తద్వారా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వి.వాణిశ్రీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే విఏఏ లకు, విహెచ్ఎ లకు, విఎస్ఎ లకు ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, అందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో రిసోర్స్ పర్సన్స్ కు శిక్షణ ఇస్తున్నామన్నారు.



ఉద్యానవన శాఖాధికారి జెన్నిమ్మ మాట్లాడుతూ ఉద్యానవన పంటల సాగు లో ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటించుట ద్వారా మంచి ప్రయోజనాలు పొందవచ్చునన్నారు. ఇంటి వద్ద ఉన్న ఖాళీ స్థలంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో పెరటి తోటలు పెంచుకొని పురుగు మందుల అవశేషాలు లేని కూరగాయలను, పండ్లను తినడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చనన్నారు.అమృతాలు, కషాయాలు తయారీ విధానాన్ని తెలిపారు.రాబోయే రోజుల్లో డివిజన్ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి రైతు సేవా కేంద్రం నిర్వాహకులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగం రాష్ట్రస్థాయి అధికారులు రామచంద్రం, భాగ్యలక్ష్మీ,అడిషనల్ డిపిఎం మోహన్, ఎడిఎ లు, ఎఓ లు, హెచ్ఓ లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డు నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**నరసరావుపేట, జూన్ 6 ప్రభాతవార్త :** నరసరావుపేట వ్యవసాయ మార్కెట్‌యార్డు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా పూనాటి శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్‌గా కాసా ఆంజనేయులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి పార్టీ



సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ పులిమి రామిరెడ్డి కార్యక్రమంలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండలంలోని పలు గ్రామాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు హాజరయ్యారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు టిడిపి తగిన గుర్తింపును ఇస్తుందన్నారు. సముచిత స్థానాన్ని అందించి పార్టీ గౌరవాన్ని అందిస్తుందన్నారు. మండలంలో రైతుల సంక్షేమం, ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించేందుకు వ్యవసాయ మార్కెట్‌యార్డు నూతన పాలకవర్గం కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ పూనాటి శ్రీనివాసరావుతో పాటు మరో 13 మంది డైరెక్టర్లుగా నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయడం సంతోషంగా ఉందన్నారు. మార్కెట్‌యార్డుకు ఎంతో చరిత్ర ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా 61 మంది రైతులకు రూ.12 లక్షల 5516ల విలువైన తైవాన్ స్ప్రేయర్లు, వ్యవసాయశాఖ పనిముట్లను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కడియాల రమేష్, వ్యవసాయశాఖ అధికారులు ఏడిఏ మస్తానమ్మ, ఏవో నరేంద్రబాబు పాల్గొన్నారు.

## విద్యుత్తుశాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు

**నరసరావుపేట టౌన్, జూన్ 6 ప్రభాతవార్త :** విద్యుత్‌శాఖ విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ టి.విజయ్‌కుమార్ ఆధ్వర్యం లో విస్తృతంగా శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని డి-2 సెక్షన్ నందు విస్తృత తనిఖీలు జరిగాయి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి.హెచ్. రాంబొట్లు, వెంకటేశ్వరరావు వివరాలను తెలియజేశారు. 45 బృందాలు 135 మంది సిబ్బందితో 3219 సర్వీసులకు సంబంధించి తనిఖీలు చేశారు. ప్రధానంగా పిఎంసూర్యఘర్ గురించి తెలియజేశారు. సోలార్ విద్యుత్ గురించి తెలియజేసి ప్రజలకు కలిగే లాభం గురించి తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీని వివరించారు. వినియోగదారులు నెలసరిగా సోలార్ విద్యుత్‌ను వినియోగించుకుంటే మిగిలిన విద్యుత్ గ్రిడ్‌కు చేరుతుందన్నారు. అదే విధంగా తనిఖీలలో అధికారులు 68 మందికి రూ.3,60, 800లు అపరాధ రుసుం విధించారు. అనుమతించిన కేటగిరి కాకుండా ఇతర కేటగిరిలో ఉన్నవారికి రూ.8 వేలు



ఫీజును చెల్లించాలని ఆదేశాలిచ్చారు. ఈ దాడులలో ఏడిఏ ఎన్.వి.ప్రసాద్, డిఈఈ జి.ఎన్.వి.ప్రసాద్, ఏఈ కె.నాగసురేంద్ర పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి



**నరసరావుపేట టౌన్, జూన్ 6 ప్రభాతవార్త :** నియోజకవర్గ ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. భగవంతుని పట్ల విశ్వాసానికి, త్యాగనిరతికి సంస్థ మానవాళి పట్ల ప్రేమానురాగాలకు బక్రీద్ పండుగ నిదర్శనమన్నారు. ఒకరి పట్ల ఒకరు ప్రేమ, దయాగుణంతో ఉండాలన్నారు. సేవాభావంతో జీవించాలని బక్రీద్ పండుగ సూచిస్తుందన్నారు. ముస్లిం సోదరులు కుల,మతాలకు అతీతంగా ఈ పండుగను సాంప్రదాయంగా జరుపుకోవడం సంతోషమని తెలియజేశారు.


## ఘనంగా రొంపిచర్ల మార్కెట్‌యార్డు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**రొంపిచర్ల, జూన్ 6 ప్రభాతవార్త :** రొంపిచర్ల మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా మొండితోక రాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావులు కార్యక్రమంలో పాల్గొని మార్కెట్‌యార్డు నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. యార్డుల ద్వారా సబ్సిడీ విత్తనాలు, ఎరువులను అందించాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాలకవర్గం రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు పులిమి రామిరెడ్డి, కొల్లి ఆంజనేయులు, పల్లెల నాగిరెడ్డి, పల్లెల శివారెడ్డి పాల్గొన్నారు.

## నూతన కళ్యాణ మండపానికి శంకుస్థాపన

**పిట్టలవానిపాలెం,జూన్06,ప్రభాతవార్త:** చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లింగోద్భోవస్వామి వారి ఆలయ నైరుతి భాగంలో జీర్ణమైన శ్రీ స్వామివారి కళ్యాణ మండప స్థానములో నూతనముగా విశాలమైన శిలా కళ్యాణ మండపానికి వేగ జ్యూయలర్స్ అధినేత వనమా నవీన్ కుమార్ దంపతులు చేతుల మీదుగా శుక్రవారం శంకుస్థాపన మహోత్సవం నిర్వహించటం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి జి నరసింహమూర్తి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం తూర్పు భాగంలో నూతనముగా నిర్మాణం చేయబడిన పురాణ కాలక్షేప భవన ప్రారంభోత్సవము తెల్లబాటి శ్రీనివాసరావు దంపతులు, సనక రఘువంశీ దంపతులు ద్వారా నిర్వహించారు.ఈ సందర్భంగా వాస్తు హోమము శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవము జరిపి వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాద వినియోగములు నిర్వహించామని ఆలయ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమానికి నెల్లూరు సిఐ హజరత్ బాబు దంపతులు చందోలు ఎస్సై ఎం వెంకట శివకుమార్ దంపతులు హాజరై స్వామివారికి తలంబ్రాలు సమర్పించారన్నారు. ఈ కార్యక్రమాలలో చందోలు కుంచల వారిపాలెం పొన్నూరు గ్రామాల నుండి అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

## రఘుకుల తిలకా రారా గాయకుడు కొండల స్వామికి సన్మానం



**కర్లపాలెం,జూన్06,ప్రభాతవార్త:** ప్రపంచవ్యాప్తంగా భక్తి పాట అయిన రఘుకుల తిలకా రారా అనే పాటతో ఎంతో ప్రాచుర్యాన్ని పొందిన బాపట్ల జిల్లా కర్లపాలెం కి చెందిన ఆటో డ్రైవర్ కొండల స్వామిని ప్రముఖ సినీ రచయిత నిర్మాత కోన వెంకట్ ప్రత్యేకంగా సన్మానించారు. గురువారం బాపట్ల విచ్చేసిన కోన వెంకట్ రఘుకుల తిలకా రారా గాయకుడు కొండల స్వామిని ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి అనేక విషయాలపై ఆయనతో మాట్లాడారు. ఇలాంటి భక్తి గీతాలు ఎన్నో ఆలపించాలని వస్తున్న సినీ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మంచి గాయకుడిగా రాణించాలన్నారు. తాను కూడా సినిమా రంగంలో పాటలు పాడే అవకాశాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట కొండలస్వామి కుమారుడు మణికంఠ స్వామి కూడా ఉన్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ



**బాపట్ల,జూన్6,ప్రభాతవార్త:** ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలను జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. గురువారం స్థానిక జిల్లా ప్రధాన పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం సందర్భంగా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నామని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. సర్వమత సమ్మేళనమైన భారత దేశంలో ఒకరి మనోభావాలను మరొకరు గౌరవించుకోవా లన్నారు.సర్వమత సమ్మేళనమైన భారతదేశంలో ఒకరి మనోభావాలను మరొకరు గౌరవిస్తూ మత సామరస్యాన్ని చాటి చెప్పాలన్నారు. ముస్లిం సోదర, సోదరీమణులకు, బక్రీద్ పర్వదినాన్ని జరుకొనే పోలీస్ సిబ్బందికి, బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.త్యాగానికి ప్రతీక అయిన ఈద్ అల్ అధా బక్రీద్ పర్వదినంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లను జిల్లా పోలీస్ యంత్రాంగం చేసిందన్నారు.. ఐక్యత, ప్రేమ, త్యాగాలకు ప్రతీకగా జరుపుకునే ఈ పర్వదినం సందర్భంగా జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన భద్రతా చర్యలను తీసుకున్నామన్నారు. ఇప్పటికే ముస్లిం, ఇతర మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సోషల్ మీడియా ఇతర డిజిటల్ మాధ్యమాల పై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. ఎవరైనా మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించినా, వదంతులను వ్యాపింపజేస్తున్నట్లు సమాచారం తెలిసిన సంబంధిత పోలీస్ అధికారులకు లేదా టోల్ ఫ్రీ నెంబర్లు 112, 100 లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు

### భక్తులతో పోటెత్తిన దేవాలయం

తూములూరు (కొల్లిపర) జూన్ 6 ప్రభాతవార్త: అత్యంత మహిమానిత్యమైన రేణుకాదేవి అమ్మవారి 33 వార్షికోత్సవం మండల పరిధిలోని తూములూరులో వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ అవుతు శ్రీనివాసరెడ్డి,కమిటీ పర్యవేక్షణలో వార్షికోత్సవం కన్నుల పండువగా జరిగింది.కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమై వెలుగొందుతున్న ఇలవేల్పు కావటంతో చుట్టు ప్రక్కల జిల్లాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి, ప్రక్క గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.పండితులు శ్రీరేణుకాదేవి అమ్మవారికి గణపతిపూజ, పుణ్యాహవచన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి సామూహిక కుంకుమార్చన అత్యంత ఘనంగా జరిగాయి. అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ అవుతు శ్రీనివాసరెడ్డి దంపతులు శ్రీరేణుకాదేవి అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో అమ్మవారికి అలంకరించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పట్టువస్త్రాలు సమర్పించారు. అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారిని భక్తులు దర్శించారు. సందర్భంగా ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.శ్రీరేణుకాదేవి ఆలయం లక్షలాది రూపాయలతో అభివృద్ధి చేసామన్నారు .గ్రామస్తులు,కమిటీ సభ్యులు సహకారంతో గత 33 సంవత్సరాల నుంచి వార్షిక మహోత్సవం వైభవంగా





జరుపుకుంటున్నామన్నారు.ఈ కార్యక్ర మానికి అన్ని ప్రాంతాలతో పాటు కృష్ణాజిల్లా నుంచి అవుతు ఇంటిపేరు గల వంశస్థులు అందరూ హాజరై అమ్మవారిని దరి ్శంచుకుంటా రన్నారు.అనంతరం వార్షికోత్సవంకు వచ్చిన భక్తులందరికీ వుయ్యూరుకు చెందిన అవుతు రామిరెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాద వినియోగంతో పాటు అన్నదానం నిర్వహించారు. వార్షికోత్సవం పురస్కరించుకుని ఆలయాన్ని రంగురంగుల విద్యుత్‌దీపాలతో దేదీప్యమానంగా అలంకరించారు.భజన కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.కమిటీ సభ్యులు పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి.

## రేపు శివాలయం పునః ప్రతిష్టకు శంఖుస్థాపన


**కొల్లిపర,జూన్ 6 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపరలో శ్రీగంగా పార్వతీ సమేత ముక్తేశ్వరస్వామి ఆలయ పునః ప్రతిష్ట ఈ నెల 8 వ తేదీన ఆదివారం ఉదయం 7.42 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.కొల్లిపర శివాలయంలో జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ శివాలయం పునః నిర్మాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదం స్వీకరించి స్వామి వారి అనుగ్రహాన్ని పొందాలని కమిటీ సభ్యులు తెలియజేసారు.

## సురేంద్రకుమార్‌కు పలువురి అభినందనలు



**రాజుపాలెం, జూన్ 6 ప్రభాతవార్త :** బెంగుళూరు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌లో పిహెచ్‌డి సీటును సాధించిన అన్నం సురేంద్రకుమార్‌కు పలువురు అభినందనలు తెలిపారు. పిడుగురాళ్ళ వికాస్ హైస్కూల్‌లో ఇంటర్, కెఎన్‌ఆర్ విద్యాసంస్థలలోనూ చదివి ఆంధ్రా యూనివర్సిటీలో ఎంఎస్సీ కెమిస్ట్రీలో చేరడం జరిగిందని విద్యా సంస్థల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్‌రావు, అధ్యాపకులు సాధినేని నరసింహారావు, సోమశేఖర్, శ్రీనివాసరావు, సురేష్, వీరాంజనేయులు తెలియజేశారు.

## బ్లాక్ బర్లీ పొగాకు రైతులకు న్యాయమైన ధర కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యే లేఖ



**పెదకూరపాడు, జూన్ 6 ప్రభాతవార్త :** పెదకూరపాడు నియోజకవర్గంలో బ్లాక్ బర్లీ పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వ్యవసాయశాఖ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో సుమారు 59 మంది రైతులు 217.65 ఎకరాల్లో బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం రైతుల వద్ద ఉన్న బ్లాక్ బర్లీ నిల్వలు సుమారు మొత్తం 2312 క్వింటాళ్ళు, ఇందులో 1806 క్వింటాళ్ళు టాప్ లీవ్స్, 506 క్వింటాళ్ళు బాటమ్ లీవ్స్ ఉన్నాయన్నారు. పొగాకు కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గరవుతున్నారన్నారు. తగిన ధరలు రాకపోవడం వల్ల నష్టాలు పెరిగే సేవ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రవీణ్ కోరారు. లాభదాయక ధరకు బ్లాక్ బర్లీ కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపి మార్క్ఫెడ్ లేదా ఇతర ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా ధర స్థిరీకరణ చేపట్టాలన్నారు. లేకుంటే అమ్మకాలు జరిగే వరకు రైతులకు తాత్కాలిక ఆర్థిక సహాయం అందించాలని కోరారు. రైతుల శ్రమకు విలువ లభించేందుకు ప్రభుత్వం తగిన జోక్యం చేసుకోవాల్సిన అవసరం అత్యవసరం ఉందని ఎమ్మెల్యే ప్రవీణ్ అన్నారు. పొగాకు రైతులను ఆదుకునేలా కూటమి ప్రభుత్వం, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ

**సత్తెనపల్లి, జూన్ 6 ప్రభాతవార్త :** డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రభుత్వ వైద్యశాలలో జనసేన పార్టీ నాయకులు అప్పాపురపు నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. కాపుగంటి వెంకటరత్నం 140 మంది రోగులకు ఉచితంగా భోజనం అందించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు నరేంద్ర ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసి నిర్వహించడాన్ని నాయకులు పులికొండ శ్రీనివాసరావు అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ అనూష, బెల్లంకొండ నాగసాయిప్రసాద్, కె.వి.సుబ్బారావు, ఏ.సూర్యకుమారి, మహేశ్వరరెడ్డి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# 'హరి హర వీర మల్లు' కాస్త ఆలస్యం..

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాలలో హరి హర వీర మల్లు ఒకటి. ఈ చిత్ర విడుదల గురించి జరుగుతున్న ప్రచారాలు, పెరుగుతున్న ఊహాగానాలు నేపథ్యంలో నిర్మాతలు అధికారిక ప్రకటన విడుదల చేశారు. అచంచలమైన ఓపిక మరియు నమ్మకంతో హరి హర వీరమల్లు సినిమాకు తోడుగా నిలిచిన అభిమా నులు, శ్రేయోభిలాషులు మరియు సినీ ప్రేమికులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. గతంలో ప్రకటించిన జూన్ 12వ తేదీకి చిత్రాన్ని మీ ముందుకు తీసుకురావడానికి అవిశ్రాంత ప్రయత్నాలు చేస్తున్నాము. అయినప్పటికీ ఆ తేదీకి చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకు రాలేకపోతున్నామని తెలియజేస్తున్నాము. కష్టమైనయిన ప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ యొక్క ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని మరింత గొప్పగా మలచాలనేదే మా ప్రయత్నం. ప్రతి ఫ్రేమ్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నాము. అందుకే మేము మరికొంత సమయం తీసుకుంటున్నాము. మీ ఎదురు చూపులకు బహుమతిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని హామీ ఇస్తున్నాము. మరోవైపు, సామాజిక మాధ్యమాల్లో హరి హర వీరమల్లు చిత్రం గురించి తప్పుడు వార్తలు ప్రచారమవ్వడం మేము గమనించాము. చాలామంది తమకు తోచినది రాసేస్తున్నారు. ధృవీకరించని వార్తలను నమ్మవద్దని, వాటిని వ్యాప్తి చేయవద్దని మేము ప్రతి ఒక్కరినీ కోరుతున్నాము. దయచేసి మా అధికారిక హ్యాండిల్స్ ద్వారా మాత్రమే సినిమాకి సంబంధించిన అప్డేట్ల కోసం వేచి ఉండండి. అప్పటి వరకు,



ఎటువంటి ప్రచారాలను నిజమని భావించకండి. హరి హర వీరమల్లు చిత్రం ఒక అద్భుతమైన ప్రయాణం. వందలాది మంది కళాకారులు, సాంకేతిక నిపుణులు కలిసి వెండితెరపై అద్భుతాన్ని సృష్టించడానికి 24 గంటలూ తమ శక్తికి మించి కృషి చేస్తున్నారు. ఈ ఆలస్యం మన సహనాన్ని పరీక్షించవచ్చు. కానీ, అంతకంటే గొప్పది ఏదో రూపుదిద్దుకుంటుందని కూడా ఇది సూచిస్తుంది.

ప్రతి దృశ్యం ఆశ్చర్యపరిచేలా, ప్రతి శబ్దం ప్రతిధ్వనించేలా, ప్రతి సన్నివేశం ఎప్పటికీ గుర్తుండిపోయేలా చేయాలనే లక్ష్యంతో చిత్ర బృందం నిర్మాణానంతర కార్యక్రమాలతో ముందుకు సాగుతోంది. హరి హర వీరమల్లు యొక్క భారీ మరియు శక్తివంతమైన థియేట్రికల్ ట్రైలర్ త్వరలో విడుదల కానుందని తెలియజేయడానికి మేము చాలా సంతోషిస్తున్నాము. ట్రైలర్‌తో పాటు, కొత్త విడుదల తేదీని కూడా తెలియజేస్తాము. కాబట్టి భారీ ప్రకటన కోసం వేచి ఉండండి. సినిమాపై రోజురోజుకి అంచనాలు పెరిగి పోతున్నాయి. అద్భుతమైన ట్రైలర్‌ను మీతో పంచుకోవడానికి మేము ఆసక్తిగా ఎదురు చూస్తున్నాము. అద్భుతాన్ని చూడటానికి సిద్ధంగా ఉండండి. ఈ చిత్రానికి ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# ఈ నెలలోనే 'మోగ్లీ 2025' టీజర్

తన తొలి చిత్రం బబుల్ గమ్‌లో తన అద్భుతమైన నటనతో అలరించిన యంగ్ హీరో రోషన్ కనకాల ప్రస్తుతం మోగ్లీ 2025లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నింగ్ కలర్ ఫోటో డైరెక్టర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ మారేడుమిల్లిలో బిగ్ క్లైమాక్స్ యాక్షన్ షెడ్యూల్ పూర్తి చేశారు. 15 రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్ లో మ్యాసివ్ యాక్షన్ సీక్వెన్సలని షూట్ చేశారు. ఈ క్లైమాక్స్ సీక్వెన్స్‌లో రోషన్ కనకాల చాలా రిస్క్ తీసుకుని యాక్షన్ స్టంట్స్‌ని పెర్ఫార్మ్ చేశారు. ఈ సీన్స్ సినిమాలో మేజర్ హైలెట్‌గా వుండబోతున్నాయి. మారేడుమిల్లిలో మూడో షెడ్యూల్ పూర్తి చేశారు. ఇంకొక్క షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది. ఈ నెలలోనే టీజర్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాలో విజువల్స్, యాక్షన్ హైలెట్‌గా ఉండబోతున్నాయి. ఈ సినిమాలో మ్యూజిక్‌కి చాలా ఇంపార్టెన్స్ ఉంది. మోగ్లీ ఆల్బమ్, బ్యాగ్రౌండ్ స్కోర్ అవుట్ స్టాండింగ్‌గా ఉండబోతుంది. ఆడియన్స్‌కి చాలా కొత్త ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా గ్లింప్స్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ గ్లింప్స్ రోషన్‌ను హైఆక్టేన్ యాక్షన్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. ఈ చిత్రంతో సాక్షిసాగర్ మడోల్కర్ హీరోయిన్‌గా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రానికి రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. కాల భైరవ సంగీతం అందిస్తున్నారు. కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. కిరణ్ మామిడి ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ను పర్యవేక్షిస్తుండగా, నటరాజ్ మాదిగొండ యాక్షన్ సన్నివేశాలను కొరియోగ్రాఫర్ చేస్తున్నారు. స్క్రీన్‌ప్లేను రామ మారుతి ఎం, రాధాకృష్ణ రెడ్డి రాశారు. ప్రతిభావంతులైన తారాగణం, టెక్నికల్ టీంతో రూపొందుతున్న మోగ్లీ 2025 సినీ ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది.



మోగ్లీ 2025 ఈ సంవత్సరం చివర్లో విడుదల కానుంది. తారాగణం: రోషన్ కనకాల, సాక్షిసాగర్ మడోల్కర్, బండి సరోజ్ కుమార్, సాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం: సందీప్ రాజ్,నిర్మాతలు: టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్,బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంగీతం: కాలభైరవ,డిఓపి: రామ మారుతి ఎం ఎడిటర్: కోదాటి పవన్ కళ్యాణ్, ఆర్ట్: కిరణ్ మామిడి, యాక్షన్: నటరాజ్ మాడిగొండ సహ రచయితలు: రామ మారుతి. ఎం రాధా కృష్ణ రెడ్డి పీఆర్వో: వంశీ శేఖర్.

# 'వనం' టీజర్ లాంచ్

వృక్షో రక్షతి రక్షితః అన్నారు పెద్దలు. ఇలాంటి మంచి సందేశాన్నిస్తూ వనాలను సంరక్షించుకోవాలనే నేపథ్యంతో పూర్తి తెలంగాణ పల్లెటూరి బ్యాక్ డ్రాప్‌లో చిత్రీకరించిన అరుదైన సినిమా కలివి వనం. ఈ చిత్రంలో రఘుబాబు, సమ్మెట గాంధీ, విజయలక్ష్మి, బిత్తిరి సత్తి, బలగం సత్య నారాయణ, మహేంద్ర నాథ్, సతీష్ శ్రీ చరణ్, అశోక్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. హీరోయిన్‌గా నాగదుర్గ పరిచయమవుతోంది. కలివి వనం సినిమాను ఏఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజ్ నరేంద్ర రచనా దర్శకత్వంలో మల్లికార్జున్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డిలు నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న చిత్ర టీజర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు.. ఈ కార్యక్రమానికి మీడియా మిత్రులు జర్నలిస్ట్ టీ.యఫ్.జె.ఏ. ప్రెసిడెంట్ లక్ష్మీ నారాయణ,జర్నలిస్ట్ టీ.యఫ్.జె.ఏ. వైస్ ప్రెసిడెంట్ వై.జె రాంబాబు, గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డు జ్యూరీ మెంబెర్ లక్ష్మి నారాయణ, సినీజోష్ సీఈఓ రాంబాబు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాఘవ, దుష్చర్ల సత్యనారాయణల చేతుల మీదుగా చిత్ర టీజర్‌ను గ్రాండ్‌గా విడుదల చేశారు. అనంతరం దుష్చర్ల సత్యనారాయణ మాట్లాడుతూ, పంచభూతాల్లాగే చెట్టు కూడా ప్రకృతి మాత. పంచభూతాలతో పాట ఆ చెట్టు తల్లి ఆశీస్సులు ఈ చిత్రానికి ఉండాలి. వనాలు బాగుంటే జనాలు బాగుంటారు. నాకు కూడా చెట్లంటే ఇష్టం. అభివృద్ధి పేరుతో చెట్లను నరకడం అన్యాయం. కలివి వనం చిత్రంతో పర్యావరణం గురించి మంచి సందేశం ఇచ్చారు. ఈ సినిమా మన సమాజానికి ఒక మార్గం వేయాలి, పర్యావరణ రక్షణ గురించి మన ప్రజల్లో ఆలోచన రేకెత్తించాలి అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ మదీన్ ఎస్.కె మాట్లాడుతూ, నేను ఈ చిత్రానికి మ్యూజిక్ చేయగలను అని నమ్మి అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ రాజ్ అన్నకు, ప్రొడ్యూసర్స్ మల్లికార్జున్, విష్ణువర్ధన్ రెడ్డికి థ్యాంక్స్. నేను ఎక్కువగా మాట్లాడకున్నా, నేను కంపోజ్ చేసిన టీజర్ మాట్లాడుతుంది. ఈసినిమాకు మంచి మ్యూజిక్ ఇచ్చేందుకు నా వంతు ప్రయత్నం చేశానని భావిస్తున్నా. నేను రిక్వెస్ట్ చేయగానే పాట రాసిన కాసర్ల శ్యామ్‌అన్నకు థ్యాంక్స్ అన్నారు. నటుడు బలగం సత్యనారాయణ మాట్లాడుతూ, సామాజిక స్పృహతో చేసిన సినిమా కలివి వనం. బలగం చిత్రంతో నాకు ఎంత పేరొచ్చిందో ఈ చిత్రానికి కూడా అలాంటి గుర్తింపే వస్తుందని ఆశిస్తున్నా. నటుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ, అందరికీ వరల్డ్ ఎన్విరాన్ మెంట్ డే శుభాకాంక్షలు. మన పర్యావరణాన్ని మనం కాపాడుకుం దామనే మంచి కాన్సెప్ట్‌తో కలివి వనం సినిమాను డైరెక్టర్ రాజ్ రూపొందించారు. ఈ టీమ్‌తో నాకు సుదీర్ఘ అనుబంధం ఉంది. ఈ చిత్రంలో నేనొక ఇంపా ర్టెంట్ రోల్ ప్లే చేశాను. ఈ చిత్రంతో ప్రేక్షకుల రివార్డ్స్‌తో పాటు అవార్డ్స్ దక్కాలి.



# ప్రేక్షకులను థియేటర్లకు ఎలా రప్పించాలన్నదే ముఖ్యం

ఎగ్జిబిటర్స్, ప్రొడ్యూసర్స్ గ్రహించవలసింది, కరెక్ట్ చేసుకోవాల్సింది పర్సంటేజ్ సిస్టం కాదు.. ప్రేక్షకులను తిరిగి థియేటర్లకు రప్పించడం ఎలా అని..! ఇప్పుడున్న అర్ధ రూపాయి వ్యాపారంలో నీది పావుల.. నాది పావలా అని కొట్టుకోవడం కాదు.. మునపటిలా మన వ్యాపారాన్ని రూపాయికి ఎలా తీసుకెళ్లాలి అనేది ఆలోచించాలి తప్ప.. ఇలాగ సినిమా విడుదలైన 28 రోజుల్లోపే ఓటిటికి ఇవ్వాలి అనే ట్రెండ్ కొనసాగితే .. రాబోయే నాలుగైదు ఏళ్లలో 90 శాతం సింగిల్ స్క్రీన్స్ మూసుకుపోతాయి. ఈ విషయం పెద్ద హీరోలు కూడా ఆలోచించాలి. మీరు రెండు సంవత్సరాలకు ఒక సినిమా మూడు సంవత్సరాలకు ఒక సినిమా చేస్తూ పోతే థియేటర్ల నుంచి ప్రేక్షకులు కూడా దూరమైపోతారు. ఈరెండు మూడేళ్లలో చాలా మంది థియేటర్ ఓనర్స్ వాటిని మెయింటైన్ చేయలేక మూసేస్తారు. సింగిల్ స్క్రీన్స్ మూత పడిన ట్లైతే ఓన్లీ మల్టీప్లెక్స్ థియేటర్స్ అయితే పెద్ద హీరోలందరూ గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే మీ సినిమా థియేటర్స్ ద్వారావచ్చే ఆదాయం కేవలం 43 మాత్రమే నిర్మాతలకు వెళుతుంది.



నిర్మాత బన్నీ వాసు

# నాగార్జున ఇంట పెళ్లి బాజాలు

టాలీవుడ్‌కి చెందిన ప్రముఖ కుటుంబాల్లో అక్కినేని కుటుంబం కూడా ఒకటి. మరి అక్కినేని కుటుంబంలో కింగ్ నాగార్జున వారసుడు అఖిల్ అక్కినేని పెళ్లిపై గత కొన్ని రోజులు నుంచి వినిపిస్తున్న వార్తల కోసం అందరికీ తెలిసిందే. అయితే ఈ పెళ్లి ఎట్టకేలకు అట్టహాసంగా ఈ జూన్ 6 తెల్లవారు జామున 3 గంటలకి జరిగింది. నూతన వధూవరులు అఖిల్ ఇంకా జైనాబ్‌లు వేద మంత్రాలు సాక్షిగా పెళ్లి బంధంతో ఒకటయ్యారు. అక్కినేని నాగార్జున స్వగృహంలోనే ఈ పెళ్లి గ్రాండ్‌గా జరగడం విశేషం. మరి మెగాస్టార్ చిరంజీవి ఇంకా తన వారసుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ దంపతులు ఇంకా పలువురు రాజకీయనాయకులు సహా బిజినెస్ మ్యాగ్నెట్ పలువురు కూడా హాజరయ్యి కొత్త జంటకి తమ ఆశీస్సులుఅందించారు. ఈఆదివారం గ్రాండ్‌గా రిసెప్షన్‌ని ప్లాన్ చేయగా దీనికి మరింతమంది ముఖ్య అతిథులు హాజరు కానున్నారట.



# 'మిత్ర మండలి' ఫస్ట్ లుక్

బన్నీ వాస్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న నూతన చిత్రం నుంచి ఇటీవల విడుదలైన ప్రీ లుక్‌కి విశేష స్పందన లభించిన సంగతి తెలిసిందే. ముసుగు అవతారాలలో ఉన్న నటులు ఎవరో తెలుసుకోవాలనే ఆసక్తి అందరిలో కలిగింది. దీని గురించి సామాజికమాధ్యమాల్లో కూడా తెగ చర్చ జరిగింది. తాజాగా ఈ చిత్రం నుంచి టైటిల్‌తో కూడిన ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు నిర్మాతలు. ఈ చిత్రానికి మిత్ర మండలి అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. టైటిల్‌తో పాటు, అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా విడుదలైంది. ఫస్ట్ లుక్ అందరి అంచనాలను అందుకునేలా కట్టిపడేసేలా ఉంది. ఈ పోస్టర్ నీలిరంగు ముసుగుల వెనుక ఉన్న గ్యాంగ్ ను పరిచయం చేసింది. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. అపరిమిత వినోదాన్ని అందించడానికి ఈ గ్యాంగ్ సిద్ధమవుతోంది. సోషల్ మీడియా సంచలనం నిహారిక ఎన్.ఎం. మిత్ర మండలి చిత్రంతో తెలుగులోకి అరంగేట్రం చేస్తుండటం విశేషం. సోషల్ మీడియా ద్వారా వివిధ భాషల ప్రేక్షకులకు చేరువైన నిహారిక.. ఇటీవల మిషన్ ఇంపాజిబుల్ ది ఫైనల్ రెకనింగ్ కోసం టామ్ క్రూజ్‌తో కలిసి పనిచేసి వార్తల్లో నిలిచారు. అద్భుతమైన నటన, కామిక్ టైమింగ్, భిన్నమైన పాత్రల ఎంపికతో ప్రియదర్శి తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయనకు మ్యాడ్ ఫేమ్ విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా వంటి ప్రతిభగల నటులు తోడయ్యారు. ఈ నలుగురు కలిసి మిత్ర మండలితో అద్భుతమైన వినోదాన్ని అందిస్తారు అనడంలో సందేహం లేదు. బన్నీ వాస్ తాను నూతనంగా ప్రారంభించిన బి.వి. వర్క్స్ పతాకంపై మిత్ర మండలి చిత్రాన్ని సమర్పిస్తున్నారు.




# బాలీవుడ్ సినిమాలో 'రష్మిక'కు మళ్లీ ఛాన్స్

ప్రస్తుతం స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న జెట్ స్పీడ్‌లో దూసుకెళుతోంది. దక్షిణాదితో పాటు బాలీవుడ్‌లోనూ వరుసగా క్రేజీ ఆఫర్లు అందుకుంటోంది అందాల తార. ముఖ్యంగా బాలీవుడ్‌లో ఈ బ్యూటీకి వరుసగా సినిమా ఛాన్సులు వస్తున్నాయి. ఇటీవల సల్మాన్ ఖాన్‌తో కలిసి సికందర్ సినిమాలో నటించింది రష్మిక. రంజాన్ సందర్భంగా విడుదలైన ఈ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే ఒక ఫ్లాప్ సినిమా వచ్చినప్పటికీ, రష్మికకు ఇప్పుడు మరో మంచి బాలీవుడ్ సినిమా అవకాశం వచ్చింది. 2012లో విడుదలైన కాక్‌టెయిల్ సూపర్ హిట్‌గా నిలిచింది. సైఫ్ అలీ ఖాన్, దీపికా పదుకొనే, డయానా పెంటీ నటించిన ఈ మల్టీ స్టారర్ మూవీ హిందీ ఆడియెన్స్‌ను బాగా అలరించింది. ఒక మోడ్రన్ అమ్మాయి, ఒక ట్రెడిషినల్ లేడీ, ప్లేబాయ్ లాంటి అబ్బాయి మధ్య జరిగే ముక్కోణపు ప్రేమకథగా ఈ మూవీ తెరకెక్కింది. ఇప్పుడీ సినిమాకు సీక్వెల్‌గా కాక్ టెయిల్ 2 నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో రష్మికకు హీరోయిన్ పాత్ర ఇచ్చారు. కాక్‌టెయిల్ 2 చిత్రానికి లవ్ రంజన్ దర్శకత్వం వహిస్తుండగా, మ్యాడ్‌లాక్ విజయన్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కాక్‌టెయిల్ లాగే, కాక్‌టెయిల్ 2 కూడా ముక్కోణపు ప్రేమ కథగా తెరకెక్కనుంది. ఇందులో రష్మిక మందన్న ఒక కీలక పాత్రలో నటించనుంది. అలాగే కృతి సనన్ కూడా సెకెండ్ ఫిమేల్ లీడ్‌గా యాక్ట్ చేస్తోంది. షాహిద్ కపూర్ ప్లే బాయ్ పాత్రలో కనిపించనున్నాడని సమాచారం.



# 'బ్యాచిలర్స్ ప్రేమకథలు' ప్రారంభం

యస్.యం. 4 ఫిలిమ్స్ బ్యానర్ పై గీత సింగ్, కార్తీక్, కాశీ మదన్, ఇషాని, చలానా అగ్నిహోత్రి, శృతి లయ నటీనటులుగా యం.యన్. వి సాగర్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న చిత్రం బ్యాచిలర్స్ ప్రేమ కథలు. ఈ చిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ప్రముఖ దర్శకులు వి. సముద్ర కెమెరా స్విచ్ఛాన్ చేయగా, ప్రముఖ దర్శకులు వీర శంకర్ క్లాప్ ఇచ్చారు. అనంతరం చిత్ర యూనిట్ ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చిత్ర దర్శక, నిర్మాత, సాగర్ మాట్లాడుతూ, ఇంతకుముందు నేను తీసిన కాలం రాసిన కథలు సినిమాకు ప్రేక్షకులనుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ ఉత్సాహంతో దానికి సీక్వెల్‌గా బ్యాచిలర్స్ ప్రేమ కథలు సినిమా తీస్తున్నాను ఈ సినిమా ద్వారా ప్రేక్షకులకు మంచి షోషల్ మెసేజ్ ఇవ్వబోతున్నాను. అలాగే ఇందులో కూడా నూతన నటీనటులను ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాను. ఈ నెలలో షూటింగ్ స్టార్ట్ చేసుకుంటున్న ఈ సినిమాను త్వరలో షూటింగ్ పూర్తి చేసుకొని 2025 లోనే విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. నటి గీతా సింగ్ మాట్లాడుతూ, అడియన్స్ అందరూ నా పాత్రకు కామెడీ ఎక్స్పెక్ట్ చేస్తారు. కానీ అందుకు భిన్నంగా ఈ సినిమాలో ఎమోషనల్ పాత్ర చేయబోతున్నాను. ఈ సినిమా ద్వారా సెకండ్ ఇన్నింగ్ స్టార్ట్ చేసే అవకాశం కల్పించిన దర్శక, నిర్మాత సాగర్‌కి నా ధన్యవాదాలు అన్నారు. నటుడు కార్తీక్ మాట్లాడుతూ, యూత్ మెచ్చే మంచి మెసేజ్ ఉన్న ఇలాంటి సినిమా ద్వారా ఇండస్ట్రీకు పరిచయం చేస్తున్న సాగర్‌కి నా ధన్యవాదాలు. నటుడు కాశీ మదన్ మాట్లాడుతూ, ఇప్పటివరకు బ్యాచులర్స్ పై వచ్చిన సినిమాలన్నీ మంచి హిట్ అయ్యాయి. ఇప్పుడు అదే కోవలో వస్తున్న బ్యాచిలర్స్ ప్రేమకథలు సినిమాను కూడా ప్రేక్షకులందరూ ఆదరించి ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. డి ఓ పి. ప్రసాద్ ఎస్ మాట్లాడుతూ, ఇలాంటి



మంచి కాన్సెప్ట్ ఉన్న సినిమాలు యూత్‌ని ఆకట్టుకుంటాయి. నటి ఇషాని మాట్లాడుతూ, బెంగళూరులో మోడలింగ్ చేస్తూ సినిమాలో నటించాలని హంటింగ్‌చేస్తున్న నాకు యస్.యం. 4 ఫిలిమ్స్ బ్యానర్‌లో వస్తున్న బ్యాచిలర్స్ ప్రేమ కథలు సినిమాలో నటించే అవకాశం కల్పించిన దర్శక, నిర్మాత సాగర్‌కి నా ధన్యవాదాలు. నటి శృతి లయ మాట్లాడుతూ, ఈ స్టోరీ విన్నప్పుడు చాలా ఎక్సైట్‌గా ఫీల్ అయ్యాను మంచి సోషల్ మెసేజ్ ఇస్తున్న ఇలాంటి సినిమాలో నటించే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు.



ఈషా రెబ్బా న్యూ లుక్


7-6Pg5exLE.qxd:7-6Pg5exLE.qxd 01/01/01 8:40 AM Page 1



# 50వేల మంది బోగస్ ప్రభుత్వ ఉద్యోగులు

## రూ.230 కోట్ల నిధులు స్వాహా

**భోపాల్, జూన్ 6:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని కుదిపేసేలాంటి భారీ కుంభకోణం ఒకటి వెలుగు చూసింది. ఏకంగా 50వేలమందికి పైగా బోగస్ ప్రభుత్వ ఉద్యోగుల పేరిట సుమారు రూ.230 కోట్ల ప్రజాధనాన్ని కొందరు అక్రమార్కులు కొల్లగొట్టిన వైనం వెలుగులోకి వచ్చింది. వేలాదిమంది నిజమైన ప్రభుత్వ ఉద్యోగులకు ఆరు నెలలకు పైగా జీతాలు అందకపోవడంతో ఈ భారీ మోసం బయటపడింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టారు. దీంతో ప్రభుత్వ జీతాల చెల్లింపు వ్యవస్థపై అనుమానాలు తలెత్తాయి. అధికారులు లోతుగా పరిశీలించగా, అనేక అనుమానాస్పద ఉద్యోగుల కోడ్‌లు, జీతాల పంపిణీలో తీవ్రమైన అవకతవకలు ఉన్నట్లు గుర్తించారు. ప్రభుత్వ పేరోల్‌లో నకిలీ ఉద్యోగుల పేర్లను చేర్చి, ప్రజా సేవకుల కోసం కేటాయించిన భారీ మొత్తంలో నిధులను కొన్ని వ్యవస్థీకృత ముఠాలు కాజేసినట్లు ప్రాథమికంగా తేలింది. ఇటువంటి దొంగ ఉద్యోగుల కుంభకోణాలు కేవలం పరిపాలనాపరమైన పొరపాట్ల వల్ల జరిగేవి కావని, ఇవి ఉద్దేశపూర్వకంగా చేసే అవినీతి చర్యలని నిపుణులు చెబుతున్నారు. పలువురు అధికారుల కుమ్మక్కు లేకుండా ఇలాంటి మోసాలు జరగడం అసాధ్యమని తెలుస్తోంది. పేరోల్ వ్యవస్థలలో కల్పిత ఉద్యోగుల వివరాలను చొప్పించడం ద్వారా, మోసగాళ్లు ఆ జీతాలను తాము నియంత్రించే బ్యాంకు ఖాతాలకు మళ్లిస్తారు. చాలా సందర్భాల్లో ఈ కల్పిత జీతాల ద్వారా నిజమైన వ్యక్తులే లబ్ధి పొందుతారు. పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఒక ప్రణాళికాబద్ధమైన విధానం ద్వారా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తుంది. సంప్రదాయ ధృవీకరణ, పేరోల్ వ్యవస్థల్లోని బలహీనతలు ఇటువంటి కుంభకోణాలను గుర్తించడం కష్టతరం చేస్తాయి. నష్టం జరిగిన తర్వాతే విషయం బయటపడుతుంది. ప్రభావం, నివారణ చర్యలు ఇలాంటి ఘటనలు కేవలం మధ్యప్రదేశ్‌కు మాత్రమే పరిమితం కాలేదు. గతంలో ఇతర ప్రాంతాలు, రంగాల్లో కూడా ఇటువంటి కుంభకోణాలు నమోదయ్యాయి. ఉద్యోగుల ధృవీకరణ ప్రక్రియల్లోని వ్యవస్థాగత లోపాలను అంతర్గత ఆడిట్‌లు బహిర్గతం చేశాయి. ఇలాంటి మోసాలను అరికట్టడానికి ప్రభుత్వ ఉద్యోగులందరినీ క్షుణ్ణంగా మానవ వనరుల ఆడిట్ చేయడం, బయో మెట్రిక్ ధృవీకరణ చేపట్టడం వంటివి చాలా కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రభుత్వరంగ పేరోళ్ల నుంచి దొంగఉద్యోగులను ఏరివేయడానికి పబ్లిక్ సర్వీస్, అడ్మినిస్ట్రేషన్‌విభాగం, జాతీయ కోశాగారం వంటి ఆర్థిక,పరిపాలనా పర్యవేక్షణ సంస్థల మధ్య సహకారం అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఈ కుంభకోణం తీవ్రతను పూర్తిగా వెలికితీయడానికి, బాధ్యులైన వారిని గుర్తించడానికి సమగ్ర దర్యాప్తును ప్రారంభించింది. ఈ స్కామ్ వల్ల నష్టపోయిన నిజమైన ఉద్యోగులకు జీతాల చెల్లింపులను పునరుద్ధరించడానికి కూడా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఘటనతో ప్రభుత్వ యంత్రాంగంలోని లొసుగులు మరోసారి బహిర్గతమయ్యాయి.







## తొక్కిసలాటకు, మాకు ఎలాంటి సంబంధంలేదు

### కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ హైకోర్టులో పిటిషన్

**బెంగళూరు, జూన్ 6:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ విజయోత్సవ వేడుకల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది అభిమానులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి తమ అధికారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ హైకోర్టును ఆశ్రయించింది. కర్ణాటక ప్రభుత్వం నమోదు చేసిన కేసుల నేపథ్యంలో తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను సవాలు చేస్తూ కేఎస్సీఏ ఈరోజు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఊహించని విధంగా జరిగిన ఈ విషాదకర సంఘటనకు తమ అసోసియేషన్‌ను గానీ, తమ సభ్యులను గానీ క్రిమినల్‌గా బాధ్యులను చేయరాదని కేఎస్సీఏ తన పిటిషన్‌లో వాదించింది. తాము నిర్దోషులమని, చట్టపరమైన రక్షణ కల్పించాలని కోరింది. కెఎస్సీఏ దాఖలు చేసిన పిటిషన్‌ను స్వీకరించిన కర్ణాటక హైకోర్టు, అడ్వకేట్ జనరల్ సమర్పించిన స్థితిగతుల నివేదికను పరిశీలించినఅనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. కేసు తదుపరి విచారణను ఈనెల 10వ తేదీకి వాయిదా వేసింది.

## 'సిందూర్'తో ప్రపంచానికి తెలిసిన భారత్ శక్తి


### ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**నాగ్‌పూర్, జూన్ 6:** దేశ భద్రత విషయంలో పూర్తిస్థాయిలో స్వావలంబన సాధించాల్సిన అవసరం ఉందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి, అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పరిణామాల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇందుకుగాను నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని, పరిశోధనలు ముమ్మరం చేయాలని ఆయన సూచించారు. నాగ్‌పూర్‌లో జరిగిన కార్యకర్త వికాస్ వర్గ్ ముగింపు కార్యక్రమంలో మోహన్ భగవత్ ప్రసంగించారు. పహల్గామ్ దాడిలో ఉగ్రవాదులు మన దేశంలోకి ప్రవేశించి అమాయక పౌరులను అత్యంత కిరాతకంగా చంపారు. ఈ ఘటన పట్ల తీవ్రమైన ఆవేదన, ఆగ్రహం వ్యక్తం కావడం సహజం. దోషులను కఠినంగా శిక్షించాలన్న బలమైన ఆకాంక్ష వ్యక్తమైంది. ప్రతిగా కొన్ని చర్యలు తీసుకున్నారు. మన సైన్యం ధైర్యసాహసాలు, సామర్థ్యాలు మరోసారి ప్రపంచానికి తెలిసాయి. ప్రభుత్వ యంత్రాంగం పట్టుదల కూడా కనిపించింది. రాజకీయ వర్గాల్లోనూ పరస్పర అవగాహన వ్యక్తమైంది. సమాజం కూడా తన ఐక్యత సందేశాన్ని ఇచ్చింది. ఇది శాశ్వతంగా కొనసాగాలని భగవత్ అన్నారు. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే దేశాలు ఉన్నంతకాలం మనం అప్రమత్తంగా ఉండాలని భగవత్ వాదించారు. మనకు శత్రువులు లేరు, మనం సత్యం, అహింసలను అనుసరించేవారమని ఆయన అన్నారు. గతంలో పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం మోహన్ భగవత్ మాట్లాడుతూ భారత్ శక్తిమంతమైనదని నిరూపించాల్సిన సమయం వచ్చిందన్నారు. సరిహద్దుల్లో మతపరమైన ప్రదేశాలు, పౌర ప్రాంతాలపై పాకిస్థాన్ సైన్యం చేస్తున్న దాడులను ఆయన ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన అన్ని సరిహద్దుల్లో దుష్ట శక్తుల దుర్మార్గాన్ని చూస్తున్నందున, మనం శక్తిమంతంగా ఉండటం తప్ప మరో మార్గంలేదని అంతర్గత బలం ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు.

## సింధు జలాల ఒప్పందం కాలం చెల్లిన డాక్యుమెంట్: పాక్

**కరాచి, జూన్ 6:** భారత్‌తో 1972లో కుదిరిన చారిత్రక సిమ్లా ఒప్పందంపై పాకిస్థాన్‌లో భిన్న వాదనలు వ్యక్తమవుతున్నాయి. ఆ దేశ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఈ ఒప్పందం కాలం చెల్లిన డెడ్ డాక్యుమెంట్ అని సంచలన వ్యాఖ్యలు చేయగా, పాకిస్థాన్ విదేశాంగ శాఖ మాత్రం దీనిని తోసిపుచ్చింది. భారత్‌తో సిమ్లా ఒప్పందంతో సహా ఏ ద్వైపాక్షిక ఒప్పందాన్ని అధికారికంగా రద్దు చేసుకునే నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసింది. ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ, సిమ్లా ఒప్పందానికి ఇక విలువ లేదు. అది ఒక డెడ్ డాక్యుమెంట్. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేశారో లేదో తెలియదుగానీ సిమ్లా అగ్రిమెంట్ పని అయిపోయిందని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో తాము 1948 నాటి స్థితికి చేరుకున్నామని, ప్రస్తుతం ఉన్న నియంత్రణ రేఖ ఎల్ఓసీ కేవలం కాల్పుల విరమణ రేఖగా పరిగణించాల్సి వస్తుందని ఆయన పరోక్షంగా సూచించారు. 1948 భారత్ పాక్ యుద్ధం అనంతరం ఈ కాల్పుల విరమణ రేఖను ఏర్పాటు చేశారు. అయితే, రక్షణ మంత్రి వ్యాఖ్యలపై పాకిస్థాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి భిన్నంగా స్పందించారు. భారత్‌తో ఏ ద్వైపాక్షిక ఒప్పందాన్ని రద్దు చేసుకోవడానికి అధికారికంగా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో ప్రస్తుతం ఆ దేశంతో ఉన్న సిమ్లా ఒప్పందంతో సహా అన్ని ద్వైపాక్షిక ఒప్పందాలు అమల్లో ఉంటాయని ఆ ప్రతినిధి వెల్లడించారు. 1971 భారత్‌పాక్ యుద్ధం అనంతరం 1972లో సిమ్లా ఒప్పందం కుదిరింది. దీనిపై అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ, పాకిస్థాన్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో సంతకాలు చేశారు. ఈ ఒప్పందంప్రకారం, ఇరుదేశాల మధ్య శాంతియుతద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించుకోవాలని, కశ్మీర్‌తో సహా పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను మూడో దేశం జోక్యం లేకుండా ద్వైపాక్షిక చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. జమ్ముకశ్మీర్‌లో అప్పటి కాల్పుల విరమణ రేఖను నియంత్రణ రేఖగా పునర్నిర్వచించడం, దానిని ఏకపక్షంగా మార్చకూడదన్న నిబంధనకు ఇరు దేశాలు కట్టుబడి ఉండటం, బంగ్లాదేశ్ సార్వభౌమత్వాన్ని పాకిస్థాన్ గుర్తించి ఆ దేశంతో సంబంధాలను సాధారణ స్థితికి తేవడం వంటివి ఈ ఒప్పందంలోని ముఖ్యమైన అంశాలు.



## హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థుల ప్రవేశం నిలిపివేత

### కోర్టులో ట్రంప్‌కు చుక్కెదురు

**వాషింగ్టన్, జూన్ 6:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, హార్వర్డ్ విశ్వవిద్యాలయం మధ్య విభేదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో హార్వర్డ్‌లో చదవాలనుకొనే విదేశీ విద్యార్థుల వీసాలపై ఆంక్షలు విధిస్తూ ట్రంప్ జారీ చేసిన ఉత్తర్వులకు బ్రేక్ పడింది. ఆయన ఉత్తర్వులను ఫెడరల్ కోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. ట్రంప్ ఆంక్షల ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ న్యాయస్థానంలో సవాల్ చేసింది. దీనిపై విచారణ జరగ్గా ట్రంప్ ప్రకటనను తాత్కాలికంగా నిషేధిస్తున్నట్లు కోర్టు తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా అధ్యక్షుడి ఉత్తర్వులు అమల్లోకి వస్తే హార్వర్డ్‌కు కోలుకోలేని దెబ్బ తగుతుందని జడ్జి అల్లిసన్ బరోస్ వ్యాఖ్యానించారు. దీనిపై తదుపరి విచారణ ఈ నెల 16కు వాయిదా వేశారు. కాగా హార్వర్డ్ విదేశీ విద్యార్థులను చేర్చుకోవడానికి ఉన్న అనుమతిని రద్దు చేస్తూ ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని ఇప్పటికే ఫెడరల్ కోర్టు అడ్డుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే యూనివర్సిటీలో చదవాలనుకొనే విదేశీ విద్యార్థుల వీసాలపై ఆంక్షలు విధిస్తూ ఓ కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. మసాచుసెట్స్‌లోని కేంబ్రిడ్జిలో ఉన్న క్యాంపస్‌లో విదేశీ విద్యార్థులను హార్వర్డ్‌లో చేర్చుకోవడం వల్లజాతీయ భద్రతను ప్రమాదంలోకి నెట్టే ముప్పుందని ఆయన తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## గాజాలో చుక్కలంటుతున్న నిత్యావసరాలు

# పార్లే బిస్కెట్ ప్యాకెట్‌ధర రూ.2400!

**గాజాసిటీ, జూన్ 6:** ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య యుద్ధం సుమారు ఏడాదిన్నర నుంచి కొనసాగుతూనే ఉంది. యుద్ధం ఆపేందుకు పలుమార్లు చర్చలు, సంప్రదింపులు జరుగుతున్నా కూడా రెండు దేశాల మధ్య రాజీ మాత్రం కుదరడం లేదు. గత 24 గంటల్లో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో దాదాపు 100 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. ఇదిలావుండగా, మరో వైపు గాజాలో నిత్యావసర ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పది రూపాయలు విలువ చేసే వస్తువులకు వేలు ఖర్చు చేయాల్సి వస్తోంది. భారత్‌లో రూ.5లు విలువ చేసే పార్లే జీ బిస్కెట్ ప్యాకెట్.. గాజాలో ఏకంగా రూ.2,400కి విక్రయిస్తున్నారు. ఇదే కాకుండా అనేక రకాల వస్తువుల ధరలు వందలు, వేలల్లోనే ఉన్నాయి. గాజాకు చెందిన ఓ వ్యక్తి చేసిన పోస్టు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. చాలాసేపు వేచి ఉన్న తర్వాత నేను చివరకు ఈరోజు మా రవీఫ్‌కి ఇష్టమైన బిస్కెట్లు కొన్నాను. వాటి ధర 1.5 యూరోల అంటే రూ.147 నుంచి 24 యూరోలకు రూ. 2,342 పెరిగినా పిల్లలకు ఇష్టం కాబట్టి తీసుకున్నా అని చెబుతూ అతడు ఓ పోస్టు పెట్టాడు. దీంతో అక్కడి నిత్యావసర వస్తువుల ధరల అంశం సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. గాజాలోకి నిత్యావసరాల సరఫరాలు ఇజ్రాయెల్ అడ్డుకోవడంతో దారుణ పరిస్థితులు




నెలకొన్నాయి. నెలల తరబడి కొనసాగుతున్న ఇజ్రాయెల్ దాడులతో గాజాలోని చాలా మంది నిర్వాసితులయ్యారు.

మరోవైపు గాజా ప్రజలందరూ ట్రక్కుల ద్వారా వచ్చే ఆహారం, ఇతర సాయంపైనే ఆధారపడ్డారు. అయితే ఇజ్రాయెల్ వాటిని ఆపేస్తుండడంతో పరిస్థితి దారుణంగా మారింది. మూడు నెలలకు పైగా సరిహద్దులు మూసేయడంతో గాజాలోని 20 లక్షల మంది ప్రజలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందించలేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం కొన్ని నిత్యావసర సరుకులు మానవతా సహాయంగా ఉచితంగా గాజాకు సరఫరా చేస్తున్నారు. అయితే అవి కొద్ది మందికి మాత్రమే అందుతున్నాయి. మిగతా సరుకులను బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో పార్లే జీ బిస్కెట్‌తో పాటు అనేక రకాల సరుకుల ధరలు ఆకాశన్నంటుతు న్నాయి. పార్లే జీ బిస్కట్ ప్యాకెట్ రూ.2,342, 1 కిలో చక్కెర: రూ.4,914, 1 లీటర్ వంట నూనె రూ.4,177, 1 కిలో బంగాళాదుంపలు రూ.1,965, 1 కిలో ఉల్లి పాయలు రూ.4,423, 1 కాఫీ కప్పు రూ. 1,800లుగా అమ్ముడవుతున్నాయి. అంతర్జాతీయ రెస్క్యూ కమిషన్ పంపిన 6.7 టన్నుల మందులు, వైద్య సరఫరాలకు సంబంధించిన వాహనాలను గాజా వెలుపలే నిలిపేశారు. వీటిని గాజాలోకి ఎప్పుడు అనుతిస్తారో తెలీని పరిస్థితి. మరోవైపు నిత్యావసర ధరలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఓ వైపు కాల్పుల విరమణ ఒప్పందం కుదరకపోవడం, మరోవైపు అందాల్సిన సహాయం నిలిచిపోవడంతో మళ్ళీ దాడులు మొదలవుతాయేమోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

# అమెరికా అధ్యక్షుడికి మోడీ 11 సార్లు లొంగిపోయారు

## బీహార్ సభలో రాహుల్ ఎద్దేవా

**పాట్నా, జూన్ 6:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి లొంగిపోతున్నారని ఎఐసిసి నాయకుడు, లోక్‌సభా ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరిగిన సంవిధాన్ సురక్షా సమ్మేళన్‌లోమాట్లాడిన ఆయన మోడీపై తన విమర్శలను మరింతగాపెంచారు. ట్రంప్ తాను స్వయంగా మాట్లాడుతూ నరేంద్రమోడీని లొంగిపోవాలని 11 సార్లు చెప్పానని చెప్పారని, అయినా ఇప్పటివరకూ మోడీ ఆ వ్యాఖ్యలపై స్పందించలేదని ఇప్పటికీ మౌనమే వహించారని విమర్శించారు. ట్రంప్ అబద్ధాలు చెపుతున్నారని ప్రధానిమోడీ ఎందుకు చెప్పలేకపోతున్నారని ఎందుకంటే ట్రంప్‌చేసిన వ్యాఖ్యలు నిజమేనని రాహుల్ అన్నారు. అంతకుముందు భోపాల్ సభలోకూడా రాహుల్ ఇవే వ్యాఖ్యలు చేసారు. ఆపరేషన్ సిందూర్‌పరంగా ట్రంప్ మోడీకి ఫోన్‌చేసి నరేంద్ర సరెండర్ అన్నారని వెనువెంటనే మోడీ లొంగిపోయారని ఎద్దేవా చేసారు. ట్రంప్ అక్కడినుంచే సంకేతాలిచ్చారని, ఆయన ఫోన్ తీసుకుని మోడీజీ మీరేం చేస్తున్నారు. వెంటనే ఆగిపోండి నేను చెప్పిన మాటలకు లొంగిపోండి అని చెప్పారని, ట్రంప్ ఆదేశాలను మోడీ పాటించారని ఎద్దేవాచేసారు. అలాగే రాహుల్ ఆరెస్సెస్‌పైనా తీవ్ర వ్యాఖ్యలు చేసారు. ఆర్ఎస్ఎస్‌పై తాను నిరంతరం పోరాటం చేస్తున్నానని, వారు మోడీకంటే సులువుగా లొంగిపోతారని అన్నారు. క్షమాబిక్ష పిటిషన్‌లు రాయడానికి వారికి సుదీర్ఘసమయం పట్టదని, ఆధునిక టెక్నాలజీ వచ్చినతర్వాత పెన్నుపేపర్ స్థానంలో వాట్సాప్ వచ్చేసిందని రాహుల్ చమత్కరించారు. వినాయక్ దామోదర్ సావర్కర్ అప్పటి ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త బ్రిటిష్ పాలనలో అనేకసార్లు క్షమాబిక్ష పిటిషన్లు పెట్టుకున్నారని, అండమాన్ జైలులో ఆయనకు మరణశిక్ష అమలు చేసేంత వరకూ ఆయన క్షమాబిక్ష పిటిషన్లు పెట్టుకుం టూనే వచ్చారన్నారు.

అయితే రాహుల్ వ్యాఖ్యలను బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా, అధికార ప్రతినిధి సుధాంశు త్రివేదిలు తీవ్రంగా వ్యతిరే కించారు. రాహుల్ వ్యాఖ్యలు రాజద్రోహ వ్యాఖ్యలన్నారు. ఉగ్రవా దులు హాఫీజ్ సయీద్ వంటివారు చేసిన వ్యాఖ్యల కంటే రాహుల్ వ్యాఖ్యలు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు.







# భారత్‌లో స్టార్‌లింక్ సేవలకు అనుమతి

## డాట్ నుంచి లైసెన్స్ పొందిన మూడో కంపెనీ

**న్యూఢిల్లీ, జూన్ 6:** దేశంలో ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్‌లింక్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్(డాట్) లైసెన్స్ జారీ చేసింది.కంపెనీ దరఖాస్తు చేసుకున్న 15 నుంచి 20 రోజుల్లోగా ట్రయల్ స్పెక్ట్రమ్‌ను మంజూరు చేస్తామని డాట్ వర్గాలు తెలిపాయి. డాట్ నుంచి లైసెన్స్ పొందిన మూడో కంపెనీగా స్టార్‌లింక్ నిలిచింది. గతంలో వన్‌వెబ్, రిలయన్స్ జియోలకు డాట్ లైసెన్స్‌లు జారీ చేసింది. అయితే ఇప్పటివరకు ఆ సంస్థలు కార్యకలాపాలను ప్రారంభించలేదు.ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ అనుబంధ సంస్థ అయిన స్టార్‌లింక్ 100కుపైగా దేశాల్లో ఇంటర్నెట్ సర్వీసులనందిస్తోంది. సుదూర భూస్థిర ఉపగ్రహాలపై ఆధారపడే సంప్రదాయ ఉపగ్రహ సేవల మాదిరిగా కాకుండా లియో (లో ఎర్త్ ఆర్బిట్) ఉపగ్రహాల ద్వారా స్టార్ లింక్ ఈ ఇంటర్నెట్ సేవలను అందిస్తోంది. భూమికి 550 కిలోమీటర్ల ఎత్తులో ఉండే కక్ష్యలో స్టార్‌లింక్‌కు చెందిన 6,000 శాటిలైట్లు తిరుగుతుంటాయి. స్పేస్‌ఎక్స్ తన శాటిలైట్ ఇంటర్నెట్ ప్రాజెక్టును జనవరి 2015లో ప్రకటించగా, ఇప్పటికే 100కు పైగా దేశాల్లో ఈ సేవలు లభిస్తున్నాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వం లైసెన్స్ జారీ చేయడంతో త్వరలో భారత్ కూడా ఈ జాబితాలో చేరనుంది. భూమినుంచి ఈ ఉపగ్రహాలు తక్కువ దూరంలో ఉండడం వల్ల తక్కువ లేటెన్సీతో ఇంటర్నెట్ సేవలను పొందవచ్చు. స్టార్‌లింక్‌తో భాగస్వామ్యంద్వారా జియో, ఎయిర్‌టెల్ భారతదేశంలోని సాధారణ నెట్‌వర్క్‌లు చేరుకోలేని ప్రాంతాలకు టెలికాం సేవలు అందుతాయి.ముఖ్యంగా మారుమూల ప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలందించేందుకు స్టార్‌లింక్ ఉపయోగపడుతుంది. ఇది సామాన్య ప్రజలకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా వ్యాపారాలపై కూడా భారీ ప్రభావాన్ని చూపుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో దేశ ఆర్థికాభివృద్ధికి, డిజిటలైజేషన్‌కు ఈ ప్రయత్నం ముఖ్యమైన అడుగుగా మారనున్నట్లు చెబుతున్నారు.

## ఢిల్లీ సీఎంకు అధికారిక నివాసం ఎంపిక



**న్యూఢిల్లీ, జూన్ 6:** ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు ఎట్టకేలకు అధికారిక నివాసం ఖరారైంది. ఆమె పదవీ బాధ్యతలు చేపట్టిన సుమారు 100 రోజుల తర్వాత సివిల్ లైన్స్‌లోని రాజ్ నివాస్ మార్గ్‌లో ఒక బంగ్లాను కేటాయించారు. ఈ ఏడాది జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత, కొత్త ముఖ్యమంత్రి ఎక్కడ నివాసం ఉంటారనే దానిపై కొంతకాలంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ప్రజా పనుల విభాగం పీడబ్ల్యూడీ సీఎం నివాసం కోసం మూడు బంగ్లాలను పరిశీలించింది. వీటిలో రెండు మధ్య ఢిల్లీలోని డీడీయూ మార్గ్‌లో బీజేపీ కార్యాలయం, జాతీయ ప్రధాన కార్యాలయానికి సమీపంలో ఉన్నాయి. మూడవది సివిల్ లైన్స్‌లోని రాజ్‌పూర్ రోడ్డులో ఉంది. చివరికి రాజ్ నివాస్ మార్గ్‌లోని బంగ్లాను ఖరారు చేశారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి రేఖా గుప్తా తన సొంత నియోజకవర్గమైన షాలిమార్ బాగ్‌లోని తన ప్రైవేట్ నివాసంలోనే ఉంటున్నారు. గత ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసం చుట్టూ బీజేపీ ప్రచారం చేసిన నేపథ్యంలో, కొత్త సీఎంకు అధికారిక నివాసం కేటాయింపులో జాప్యం జరిగింది. ఎన్నికల ప్రచారం సమయంలో బీజేపీ నేతలు మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అధికారిక నివాసమైన 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్ బంగ్లాను సీష్ మహల్‌గా అభివర్ణిస్తూ, అక్కడ అవినీతి జరిగిందని ఆరోపించారు. కొత్త సీఎం ఈ వివాదాస్పద భవనంలో నివసించరని ఢిల్లీ బీజేపీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవా వంటి నేతలు గతంలోనే ప్రకటించారు.

# స్వర్ణదేవాలయం వద్ద ఉద్రిక్తత

## ఆపరేషన్ బ్లూస్టార్ వార్షికోత్సవంలో ఖలిస్థాన్ నినాదాలు



**అమృత్‌సర్, జూన్ 6:** పంజాబ్‌లోని అమృత్‌సర్ స్వర్ణ దేవాలయం వద్ద శుక్రవారం మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆపరేషన్ బ్లూ స్టార్ 41వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, ఖలిస్థాన్ అనుకూల నినాదాలు మిన్నంటాయి. శిరోమణి అకాలీదళ్ మాన్ వర్గం నేత సిమ్రన్‌జిత్ సింగ్ మాన్ స్వర్ణ దేవాలయానికి చేరుకున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆపరేషన్ బ్లూ స్టార్ 41వ వార్షికోత్సవ కార్యక్రమాలు శుక్రవారం స్వర్ణ దేవాలయంలో జరిగాయి. ఇదే రోజున 1984లో నాటి సైనిక చర్యలో మరణించిన జర్నైల్ సింగ్ భింద్రన్‌వాలే వర్ధంతి కూడా కావడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో శిరోమణి అకాలీదళ్ మాన్ వర్గం నాయకుడు సిమ్రన్‌జిత్ సింగ్ మాన్ స్వర్ణ దేవాలయ ప్రాంగణానికి చేరుకోగానే, ఆయన మద్దతుదారులు ఖలిస్థాన్ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ముందురోజు దల్ ఖల్సా అనే సంస్థ ఆధ్వర్యంలో అమృత్‌సర్‌లో భారీ ప్రదర్శన నిర్వహించారు. బుర్జ్ అకాలీ ఫూలా సింగ్ ప్రాంతం నుంచి స్వర్ణ దేవాలయం వరకు సాగిన ఈ ప్రదర్శనలో యువకులు, వృద్ధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆ సమయంలో కూడా ఖలిస్థాన్ అనుకూల నినాదాలు మార్మోగాయి. ఈ ప్రదర్శనలో సిమ్రన్‌జిత్ సింగ్ మాన్‌తో పాటు పంథ్ సేవక్ నాయకుడు దల్జీత్ సింగ్ కూడా పాల్గొన్నారు. ఆపరేషన్ బ్లూ స్టార్‌కు నిరసనగా శుక్రవారం అమృత్‌సర్‌లో బంద్‌కు కూడా దల్ ఖల్సా పిలుపునిచ్చింది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా స్వర్ణ దేవాలయం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రత్యేక బలగాలను మోహరించారు.

## కస్టమర్ల సొమ్మును వాడుతున్న బ్యాంక్ అధికారిణి: అరెస్టు చేసిన పోలీసులు

**జైపూర్, జూన్6:** బ్యాంకులో డబ్బు దాచుకుంటే భద్రం. అయితే బ్యాంకులోని అధికారులే ఆ డబ్బునుకాజేస్తే కస్టమర్ల పరిస్థితి ఏంటి? రాజస్థాన్‌లోని ఐసిఐసిఐ బ్యాంక్‌లో ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. కస్టమర్లు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన డబ్బును ఓ అధికారిణి స్టాక్ మార్కెట్లో పెట్టుబడిగా పెట్టేందుకు వాడుకుంది. భారీ నష్టాలు రావడంతో వాటిని తిరిగి జమ చేయలేకపోయింది. విషయం కాస్త బయట పడడంతో పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సాక్షి గుప్తా ఐసిఐసిఐ బ్యాంక్‌లో రిలేషన్‌షిప్ మేనేజర్‌గా పనిచేస్తోంది. ఈ క్రమంలో బ్యాంక్‌లో పలువురి ఫిక్స్‌డ్ డిపాజిట్ల డబ్బును దుర్వినియోగం చేసింది. 40 మందికిపైగా కస్టమర్లకు చెందిన రూ.4.58 కోట్లను అక్రమంగా వాడుకుంది. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సొమ్మును ఉపయోగించింది. అయితే అందులో ఆమెకు భారీగా నష్టాలు రావడంతో ఆ డబ్బును తిరిగి జమ చేయలేకపోయింది. ఓ వ్యక్తి తన ఎఫ్‌డి గురించి తెలుసుకునేందుకు బ్యాంక్‌కు రాగా ఈ స్కామ్ విషయం బట్టబయలైంది. దీంతో బ్యాంకు అధికారులు ఆమెపై కేసు నమోదు చేశారు. సాక్షి తన సోదరి వివాహ వేడుకలో ఉండగా పోలీసులు వెళ్లి ఆమెను అరెస్టు చేశారు.

## రాజ్యసభ ఎన్నికలకు కమల్‌హాసన్ నామినేషన్



**చెన్నై, జూన్ 6:** ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్‌ఎం) అధినేత కమల్ హాసన్ రాజ్యసభకు శుక్రవారం నామినేషన్ వేశారు. తమిళనాడు సెక్రటేరియట్‌లో ఆయన తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ హాజరయ్యారు. భాగస్వామ్య పార్టీల నేతలు వీసీకే చీఫ్ తిరుమావలన్, ఎండీఎంకే చీఫ్ వైకో, తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు సెల్వపెరుంతగై సైతం పాల్గొన్నారు. డీఎంకే ఒక రాజ్యసభ సీటును ఎంఎన్‌ఎంకు కేటాయిస్తూ కమల్‌హాసన్ పేరును ఇటీవల ప్రకటించింది. తమిళనాడు అసెంబ్లీలో 234 మంది సభ్యులుండగా, రాజ్యసభ అభ్యర్థుల గెలుపునకు ఒక్కొక్కరికి 34 ఓట్లు అవసరమవుతాయి. 158 ఎమ్మెల్యేల బలం డీఎంకేకు ఉంది. డీఎంకేకు సొంతంగా 133 ఎమ్మెల్యేల బలం ఉండగా, భాగస్వామ్య పార్టీలైన కాంగ్రెస్‌కు 17, వీసీకేకు 4, సీపీఐ, సీపీఎంలకు చెరో నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. సంఖ్యా బలం ప్రకారం 4 రాజ్యసభ సీట్లను డీఎంకే సునాయాసంగా గెలుచుకుంటుంది. కమల్ కాకుండా మరో ముగ్గురు అభ్యర్థులను డీఎంకే నిలబెట్టింది. కవి, తమిళ అధికార భాషాకమిషన్ మాజీ చైర్‌పర్సన్ సల్మా, సీనియర్ అడ్వకేట్ పి.విల్సన్, మాజీ మంత్రి ఎస్.ఆర్.శివలింగంను తమ అభ్యర్థులుగా డీఎంకే ప్రకటించింది. జూన్ 19 రాజ్యసభకు ఎన్నికలు జరగనున్నాయి. 2018లో పార్టీ కమల్‌హాసన్ 2018లో మదురై జరిగిన ఒక కార్యక్రమంలో మక్కల్ నీది మయ్యం పార్టీని ప్రారంభించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ పోటీ చేయనప్పటికీ డీఎంకే సారథ్యంలోని ఇండియా కూటమికి ప్రచారం చేసింది. 2021 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి 2.62 శాతం ఓట్లు పడ్డాయి.

# రైలు ప్రమాదం అంటూ సైరన్‌తో సిబ్బందిని అప్రమత్తం చేసిన అధికారులు

**బిట్రగుంట (నెల్లూరు), జూన్ 6, ప్రభాతవార్త :** విజయవాడ రైల్వేడివిజన్ పరిధిలోని తలమంచి రైల్వే స్టేషన్ మూడో లైన్ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం సుమారు ఒకటిన్నర ప్రాంతంలో రైల్వే గూడ్స్ పట్టాల తప్పిందని బిట్రగుంటలో సైరన్ మోగించారు. సాధారణంగా డివిజన్ పరిధిలో ప్రమాదాల సంభవించినప్పుడు రైల్వే సిబ్బందిని అప్రమత్తం చేసి విధులకు అత్యవసరంగా హాజరయ్యేందుకు సైరన్ మోగిస్తారు. అదేవిదంగా తలమంచి రైల్వే స్టేషన్ లో ప్రమాదం సంబవించిందని మోగడంతో హడావుడిగా రైల్వే అధికారులు ప్రత్యేక లూకాస్ తో మెడికల్, ఇంజనీరింగ్ సిబ్బంది సంఘటన స్థలంకు చేరుకోగా ఇది కేవలం మాక్ డ్రిల్ అని తెలియడం తో ఊపిరి పీల్చుకొన్నారు. ఈ కార్యక్రమం లో డివిజనల్ సేఫ్టీ అధికారులు కూడా పాల్గొన్నారు. ప్రమాదం జరిగినదని పేర్కొంటున్న ప్రదేశానికి వెళ్లేంతవరకు ఈ విషయాన్ని చాలా గొప్యంగా ఉంచడం గమనార్హం.



# సోమిశెట్టి కుటుంబానికి 50 లక్షల రూపాయలు అందచేసిన డి.సి.ఎం.పవన్‌కళ్యాణ్

## చెక్కులను అందచేసిన పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్

**కావలి (నెల్లూరు), జూన్ 6, ప్రభాతవార్త :** పహల్గామ్ ఉగ్రదాడిలో మృతిచెందిన జనసేన క్రియాశీలక సభ్యులు స్వర్గీయ సోమిశెట్టి మధుసూధన్‌రావు కుటుంబానికి జనసేన అధ్యక్షలు పవన్‌కళ్యాణ్ 50 లక్షల రూపాయల చెక్కును పర్యాటకశాఖామంత్రి కందుల దుర్గేష్ ద్వారా అందచేశారు. శుక్రవారం మంత్రి దుర్గేష్, ఎపిటిట్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌లు కావలిలోని మధుసూధన్‌రావు నివాసానికి వెళ్లి చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. మధుసూధన్‌రావు కుటుంబానికి జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పరామర్శించి ఆయన స్వీయ నిధులనుంచి పిల్లల చదువులకోసం 50 లక్షల రూపాయలు ప్రకటించడం జరిగిందన్నారు. ఆ చెక్కులను శుక్రవారం సోమిశెట్టి కుటుంబసభ్యులకు అందచేయడం జరిగిందన్నారు. జనసేన కుటుంబసభ్యులకు ఈ విధంగా జరగడం దురదృష్టకరమన్నారు. 22 లక్షలు, 23 లక్షల చెక్కులను మధుసూధన్‌రావు పిల్లలిద్దరికి అందచేయడం జరిగిందన్నారు. 5 లక్షల చెక్కును ఆయన తల్లిదండ్రులకు అందచేశారన్నారు. మధుసూధన్‌లేనిలోటు తీర్చలేనిదన్నారు. బిడ్డల చదువులకై పవన్‌కళ్యాణ్ పంపిన ఆర్ధిక సహాయం ఉపయోగించి వారిని వృద్ధిలోకి తీసుకురావాలని ఈ కుటుంబానికి జనసేన ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఏ సహాయం కావాలన్నా ఫోన్ ద్వారా తెలియచేయవచ్చునన్నారు. ఈ సందర్భంగా సోమిశెట్టి మధుసూధన్‌రావు సతీమణి మాట్లాడుతూ ఎంతో మంది నాయకులను చూశాము. పవన్‌కళ్యాణ్‌లాంటి నాయకుడిని చూడలేదు. చెప్పింది చెప్పినట్లుగా చేశారన్నారు. ఈ చెక్కుల విభజనలో ఆయన ఆలోచించిన విధానం మా మనసులకు ఎంతగానో హత్తుకుందని తెలిపారు. నా బిడ్డల చదువులకు ఏ విధంగా ఆర్ధిక సహాయం పవన్‌కళ్యాణ్ చేశారో అదేవిధంగా తన బిడ్డలు భవిష్యత్తులో వృద్ధిలోకి వచ్చిన తర్వాత వారి చేతకూడా సమాజానికి, జనసేనపార్టీ తరపున బిడ్డలు ఉపయోగపడేటట్లు చూస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్, జిల్లా కార్యదర్శి సమ్మన వెంకటసుబ్బయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి, సీనియర్ నాయకులు నెల్లూరు కార్పొరేషన్ సభ్యుడు నూనె మల్లికార్జునయాదవ్, లీగల్‌సెల్ నాయకుడు శ్రీరాం, బెల్లపు సుధామాధవ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, హేమచంద్రయాదవ్, మహేష్‌శర్మ, టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## భగవన్నామస్మరణతోనే మోక్షం

### - శ్రీవారిసేవలో కంచిమఠం పీఠాధిపతులు



**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో భగవన్నామస్మరణతోనే మోక్షం కలుగుతుందని, మంచి మార్గాన్ని ఎంచుకుని ప్రజలు సత్‌ప్రవర్తన కలిగిఉండాలని కంచిమఠం పీఠాధిపతులు విజయేంద్రసరస్వతి, సత్యచంద్రశేఖరసరస్వతి స్వాములు అనుగ్రహభాషణం చేశారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో లోకం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కంచిమఠం నూతన పీఠాధిపతిగా బాద్యతలు చేపట్టిన తరువాత సత్యచంద్రశేఖరసరస్వతిస్వామితో తొలిసారిగా తిరుమలకు వచ్చారు. శుక్రవారం వేకువజామున శ్రీవారి సుప్రభాతసేవలో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అలిపిరిలోనే శ్రీవారిమెట్టు దివ్యదర్శనం టోకెన్లు జారీ

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి కాలినడకన తిరుమలకు శ్రీవారిమెట్టుమార్గంలో వచ్చే భక్తులకు సౌలభ్యంగా దివ్యదర్శనం టోకెన్లు జారీ అలిపిరి భూదేవికాంప్లెక్స్‌లో ప్రారంభమైంది. రోజువారీగా 15వేలమంది నుండి 25వేలమంది వరకు భక్తులు అలిపిరి,శ్రీవారిమెట్టు కాలినడక మార్గాల్లో భక్తులు వస్తున్నారు. ప్రస్తుతం శ్రీవారి మెట్టుమార్గంలోనే భక్తులకు టోకెన్లు జారీ అవుతున్నాయి. ఈ టోకెన్లు శ్రీవారిమెట్టుమార్గం కౌంటర్లో దళారులు, ఆటోడ్రైవర్లు కు ఆసరాగా మారాయనే ఆరోపణలతో అక్కడ జారీచేస్తున్న దర్శన టోకెన్లనుశుక్రవారం సాయంత్రం నుండి అలిపిరి భూదేవికాంప్లెక్స్‌లోని కౌంటర్లలోనే జారీచేసేలా ప్రారంభించారు. ఇక్కడ పదికౌంటర్లు ఏర్పాటుచేశారు. భక్తులు సాఫీగా ఈ టోకెన్లు అందుకునేలా శ్రీవారిమెట్టు,శ్రీనివాసమంగాపురం, అలిపిరి, తిరుపతి శ్రీనివాసం, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో విస్తృతంగా భక్తులకు ప్రసారం చేస్తున్నారు. అలిపిరిలో టోకెన్లుతీసుకుని శ్రీవారిమెట్టుకు చేరుకునేందుకు ఉచిత బస్సులు ఉన్నాయి. దివ్యదర్శనం భక్తులు తదుపరి శ్రీవారిమెట్టునుండి తిరుమలకు చేరుకునేలా శనివారం స్వామివారిని దర్శించుకునేలా సౌకర్యాలు కల్పించారు. తొలిరోజు శుక్రవారం సాయంత్రం 5గంటలకు టోకెన్లు జారీ మొదలైంది. శ్రీవారిమెట్టు 1200మెట్ల వద్ద టోకెన్లు స్కానింగ్ చేసుకుని భక్తులు శ్రీవారి దర్శనానికి చేరుకోవాలి.

## తెలుగురాష్ట్రాలు మరింత అభివృద్ధి చెందాలి

### - మాజీ సిఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి



**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న సామాన్యభక్తులకు సౌకర్యాలు మెరుగుపరచి, క్యూలైన్ల నిర్వహణ అద్భుతంగా ఉందని మాజీ సిఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని, రెండు తెలుగురాష్ట్రాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఉదయం విఐపి బ్రేక్‌లో అనుచరులతో కలసి వచ్చిన కిరణ్‌కుమార్‌రెడ్డి ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో విజేతలైన నారాయణ విద్యార్థులకు ఎపి సిఎం చంద్రబాబునాయుడు అభినందన

**హైదరాబాద్ జూన్ 6, ప్రభాతవార్త :** జెఇఇ అడ్వాన్స్‌డ్ 2025 ఫలితాల్లో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10 వ ర్యాంకు సాధించి ఆంధ్రప్రదేశ్ నుండి విజయకేతనం ఎగురవేసిన విజయవాడ నారాయణ కళాశాలకు చెందిన విద్యార్థి వడ్లమూడి లోకేష్‌ని, 51వ ర్యాంకు సాధించిన భానుచరణ్ రెడ్డిని, 82 వ ర్యాంకు సాధించిన తోరాటి భరధ్వాజ్‌ని,98వ ర్యాంకు సాధించిన జస్వంత్ వెంకట రఘువీర్‌ని, వారి తల్లిదండ్రులను ఉండవల్లిలోని సిఎం క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఐఐటిలో ర్యాంకు సాధించిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఐఐటి లాంటి ప్రతిష్టాత్మక సంస్థలో ప్రవేశం సాధించటం సామాన్యమైన విషయం కాదు,మీలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులు మరిన్ని నూతన శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.జన్మభూమితో పాటు తెలుగు రాష్ట్రాల ఉన్నతికి పాటుపడాలని కోరారు. టాప్ ర్యాంకుల సాధనకు విజయసారథ్యం వహించిన నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లను ప్రత్యేకంగా ప్రశంసించారు. మరెందరోవిజేతలను ఆవిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు డా పి.సింధూర నారాయణ, శరణి నారాయణ, ప్రేమ్ పొంగూరు పాల్గొన్నారు.

# విశాఖ రైల్వే జోన్ జిఎం నియామకంతో చిగురించిన ఆశలు

## ఏ క్షణంలోనైనా గెజిట్ నోటిఫికేషన్

**గుంతకల్లు రైల్వే,జూన్ 6,ప్రభాతవార్త** విశాఖపట్నం కేంద్రంగా ఏర్పడనున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు జనరల్ మేనేజర్‌గా సందీప్ మాథూర్ నియామకంతో విశాఖ రైల్వే జోన్‌పై ప్రజలలో ఆశలు చిగురించాయి. భారతీయ రైల్వేలో 17వ జోన్‌గా కొత్తగా ఏర్పడిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో అధికారిక కార్యకలాపాలు ఏక్షణంలో నుంచి అయిన ప్రారంభం అయ్యే అవకాశాలున్నాయి. విశాఖ రైల్వే జోనల్ కేంద్రంలో పని చేసేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని రైల్వే బోర్డు అధికార ప్రతినిధి వెల్లడించారు. రాష్ట్ర పునర్విభజన చట్టం–2014 ప్రకారం కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను పది సంవత్సరాల ఆలస్యంతో ఎట్టకేలకు ప్రారంభించేందుకు నిర్ణయించడం, ఇందులో భాగంగా రూ.149కోట్లు అంచనా వ్యయంతో జనరల్ మేనేజర్ కార్యాలయం ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ ఏడాది జనవరి 8న శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. విశాఖపట్నం,విజయవాడ,గుంటూరు, గుంతకల్లు రైల్వే డివిజన్‌లను కలుపుకొని దక్షిణ కోస్తా రైల్వే జోన్ త్వరలో ప్రజలకు సేవలందించనుంది. రాబోయే రెండేళ్లలో శాశ్వత భవన నిర్మాణం పూర్తి అయ్యేవరకు విశాఖలో తాత్కాలికంగా భవనాలను అద్దెకు తీసుకుని కార్యకలాపాలను వెంటనే చేపట్టాలని రైల్వే బోర్డు సూచనాప్రాయంగా నిర్ణయించినట్లు అధికార వర్గాల సమాచారం. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం జనరల్ మేనేజర్‌ను నియమించింది. ఇక ఏ క్షణంలోనైనా కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనుంది. గెజిట్ నోటిఫికేషన్ జారీ అయిన అనంతరం అధికారిక కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. విశాఖ రైల్వే జోన్ పరిధి 3,496కి.మీల వరకు విస్తరించి ఉండగా, వీటితో పాటు రన్నింగ్ రైలు మార్గం పొడవు 5,437కి.మీలు అవసరమయ్యే సిబ్బంది 65,800లమంది. విశాఖపట్నం, గంగావరం,క్రిష్ణపట్నం, కాకినాడ ప్రధాన రైల్వే స్టేషన్లు– విశాఖపట్నం,విజయవాడ,తిరుపతి. విద్యుత్ లోకోషెడ్లు : విజయవాడ, విశాఖపట్నం ,గుంతకల్లులలో విద్యుత్‌లోకో షెడ్డులు, డీజిల్ లోకోషెడ్లు : విశాఖ,గుత్తి,గుంతకల్లు, విజయవాడలో నాలుగు డీజిల్ షెడ్లు. రైల్వే వర్క్‌షాపులు : తిరుపతిలో కోచింగ్ వర్క్‌షాప్,రాయనపాడు,విశాఖలలోని వడ్లపూడిలో రెండు వాగన్ వర్క్‌షాప్ వెరసి మొత్తం మూడు వర్క్‌షాపులు, ప్రధాన సరుకు పరీక్ష రవాణా యార్డులు : విశాఖపట్నం,కాకినాడ, విజయవాడ ,ఉత్తి, ప్రధాన కోచింగ్ డిపోలు : విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ,కాకినాడ, నర్సాపూర్, మచిలీపట్నం, గుంటూరు, ట్రాక్ మిషన్‌వర్క్ షాపులు : రాయనపాడులోని సెంట్రల్ పిరాయడికల్ ఓవర్హాలింగ్ వర్క్‌షాప్, మెమో కార్‌షెడ్ : రాజమండ్రి జోన్‌లో విధుల నిర్వహణకై అవసరమైన గెజిటెడ్ అధికారులు : జనరల్ మేనేజర్–1, అదనపు జీఎం/హైయ్యర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ (ప్రిన్సిపల్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్స్)–13మంది అధికారులు, ఎస్‌ఏ గ్రేడ్–30మంది అధికారులు,జేఏ గ్రేడ్/ఎస్‌జీ గ్రేడ్ అధికారులు–45మంది, సీనియర్ స్కేల్,జూనియర్ స్కేల్ హోదా కలిగిన అధికారులు మరో 81మంది వెరసి జనరల్ అడ్మినిస్ట్రేషన్, అకౌంట్స్, కమర్షియల్, ఇంజనీరింగ్,ఎలక్ట్రికల్, ఆపరేటింగ్, మెకానికల్, మెడికల్, పర్సనల్,ఎస్అండ్‌టి, స్టోర్స్ ,సెక్యూరిటీ విభాగాలకు సంబంధించి మొత్తం 170మంది అధికారులు విధుల నిర్వహణకై కావలసి ఉంటుంది. అలాగే ఈ విభాగాలలో నాన్–గెజిటెడ్ క్యాడర్‌లో మొత్తం 1200మంది సిబ్బంది అవసరం ఉంది. వీరిలో నాన్ మినిస్టీరియల (సూపర్‌వైజర్స్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్స్,జూనియర్ ఇంజినీర్స్ ,ఎస్ఎస్ ఓట్లు, ఎస్ఓలు,అకౌంట్స్ అసిస్టెంట్‌లు, ఐఎస్ఏలు, ఆర్‌పిఎఫ్ సిబ్బంది 700మంది కాగా, మిని స్టీరియల్ స్టాఫ్– 380 మంది, లెవెల్–1 ,సిబ్బంది–1 20మంది అవసర మవుతారు. ఇక డివిజనల్ కేంద్రాలు, అక్కడ అవసర మయ్యే ఉద్దేశ్యంతో రైల్వే శాఖ ఉన్నట్లు తెలుస్తోంది.



విశాఖ రైల్వే జోన్ జిఎం కార్యాలయం

# ప్రధాని మోడీ నేతృత్వంలో జమ్మూకాశ్మీర్‌లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైంది : సిఎం చంద్రబాబు



**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో జమ్మూకశ్మీర్‌లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు."ఎక్స్" వేదికగ ఆయన వ్యాఖ్యానం చేస్తూ సవాళ్ళతో కూడిన భూభాగంలో రెండు కీలక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి దేశానికి అంకితం చేసిన మోడీని అభినందిస్తున్నట్లు చెప్పారు.చినాబ్ బ్రిడ్జ్ ప్రపంచంలోనే ఎత్తయిన రైలు ఆర్చ్ వంతెన.దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెనను నిర్మించినట్లు వెల్లడించారు.ఉదంపూర్– శ్రీనగర్–బారాముల్ల రైలు లింక్ ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మెరుగుపరుస్తుందని.జీవనోపాది అవకాశాలను సృష్టిస్తుందని అభిప్రాయపడ్డారు.వందేభారత్ రైళ్ళ ద్వారా అన్ని వాతావరణ పరిస్థితుల్లో మాతా వైష్ణోదేవి కొలువైన కట్‌ఢా నుంచి శ్రీనగర్ వరకు రైలు కనెక్టివిటీ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# రాష్ట్రంలో మెగా డిఎస్సీ పరీక్షలు ప్రారంభం

**విజయవాడ,జూన్ 6,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాల్లోకి ఉదయం విడతలో 9 గంటల వరకు అభ్యర్థులను అనుమతించారు. 9.30 నుండి 12 గంటల వరకు ఎగ్జామ్ ఉండనుంది. ఈ నెల 30 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఏపీలో 137,తెలంగాణ,కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాల్లో 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.మెగా డీఎస్సీలో 16,347 ఉపాధ్యాయ పోస్టులకు 3,36,305 మంది అభ్యర్థులు 5,77,675 దరఖాస్తులు సమర్పించారు. మధ్యాహ్నం విడతలో 2 గంటలకు అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించనున్నారు.

2.30 నుండి 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మరో వైపు డిఎస్సీ అభ్యర్థులందరికీ సిఎం చంద్రబాబు మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## నిజామాబాద్ జిల్లాలో డ్రంకెన్ డ్రైవ్.. కానిస్టేబుల్ సస్పెన్షన్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** కామారెడ్డి జిల్లాలో మద్యం సేవించి వాహనం నడుపుతూ మరో వాహనాన్ని ఢీకొన్న కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని నిజాంసాగర్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాకేష్ గౌడ్ గురువారం నాడు చెప్పాపెట్టకుండా విధులకు డుమ్మా కొట్టడంతో పాటు మద్యం సేవించి వాహనం నడుపుతూ మరో వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటన జిల్లాలోని తాడ్వాయి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. కాగా ప్రమాదం జరిగిన ప్రాంతంలో స్థానికంగా కొంత రగడ జరిగింది. కాగా కానిస్టేబుల్‌కు పరీక్ష చేయగా మద్యం సేవించి వున్నట్లు తేలింది.

# ఈటల ఇచ్చిన వివరణ చూస్తే కెసిఆర్‌తో కుమ్మక్కైనట్లు స్పష్టం

## ఆయన వ్యాఖ్యలు వ్యక్తిగతమా? బిజెపి విధానమా? పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 6:** కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి సంబంధించి విచారణ అనంతరం ఈటల వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగించాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ తప్పేమీ లేదన్నట్లుగా, అంతా కేబినెట్ నిర్ణయం మేరకే జరిగిందని బుకాయిస్తున్నారని మండిపడ్డారు. ఆర్థిక మంత్రిగా ఉన్న వ్యక్తి ప్రాజెక్టు నిధులతో తనకు సంబంధమే లేదని అనడం హాస్యాస్పదమని వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ దేశమంతా కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని కోడై కూసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందని... వేల కోట్ల అవినీతి జరిగిందంటూ గతంలో అనేక సార్లు ప్రధాని సహా పలువురు ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. కానీ ఈటల అందుకు భిన్నంగా ఈరోజు కమిషన్ ఎదుట ఇచ్చిన వివరణను చూస్తే కేసీఆర్‌తో కుమ్మక్కైనట్లు స్పష్టమైందన్నారు. కాళేశ్వరంలో ఈటెలకు కూడా వాటాలు ముట్టినందునే కేసీఆర్‌కు అనుకూలంగా మాట్లాడారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం అవినీతిపై పల్లెత్తు మాట కూడా విచారణ కమిషన్ ఎదుట ఎందుకు చెప్పలేదని ఈటెలను ప్రశ్నించారు. ప్రజలు, రైతుల నుంచి వచ్చిన ఒత్తిళ్ల మేరకే కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలను పెంచినట్లు ఈటల చెప్పడం చూస్తుంటే ఆశ్చర్యమేస్తోందన్నారు. ఈటల ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లుందని అన్నారు. కేసీఆర్‌ను కాపాడేందుకు పూర్తిగా వకాల్తా పుచ్చుకుని వివరణ ఇచ్చినట్లు ఎంపీ మాటల ద్వారా కన్పిస్తోందన్నారు. పక్కా ప్రీ ప్లాన్ ప్రకారం కేసీఆర్, హరీష్ రావు, ఈటల కూడబలుక్కుని ఒక్కటే సమాధానాలు చెప్పాలని, అవినీతి జరగలేదని బుకాయించేందుకు సిద్ధమై వచ్చి పచ్చి అబద్ధాలువల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈటల వ్యాఖ్యలు చూస్తుంటే హరీష్ రావుతో ఆయన రహస్యంగా భేటీ అయ్యారని తాను చెప్పిన మాటలు నిజమని తేలిందన్నారు. టెక్నికల్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగానే ప్రాజెక్టు కట్టారని చెబుతున్నారన్నారు. కాళేశ్వరంలో వేల కోట్ల అవినీతి జరిగిందని మొత్తుకున్న బీజేపీ నాయకులు ఇప్పుడ ఏ ముఖం పెట్టుకుని మాట్లాడతారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌తో బీజేపీకి ఉన్న లోపాయికారి ఒప్పందం మేరకే కేసీఆర్‌ను కాపాడేందుకు ఈటలతో వివరణ ఇప్పించారా అని నిలదీశారు. దీనిపై బీజేపీ నాయకత్వం సమాధానం చెప్పాలన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
1. శ్రీమతి చెరుకూరి పద్మజ, భర్త: సాయి ప్రకాశ నాయుడు, డోర్ నెం. 7 24, రామపాలెం, వేటపాలెం, పమిడిపల్లి – 523184, ఆంధ్రప్రదేశ్ (ఋణగ్రహీత).
2. శ్రీ సాంబశివరావు మక్కెన, తండ్రి: వీర్రయ్య చౌదరి, ఉప్పులూరు (పోస్ట్), పర్చూరు మండలం, ఆంధ్రప్రదేశ్ (హామీదారు).
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, చీరాల–II బ్రాంచ్, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ శ్రీమతి చెరుకూరి పద్మజ (ఋణగ్రహీత పేరు), తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ.20,52,973.20/– (అక్షరాల ఇరవై లక్షలు యాభై రెండు వేల తొమ్మిది వందల డెబ్బై మూడు రూపాయలు మరియు ఇరవై పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 20.03.2023 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 09.11.2023 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & ది హిందూ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.14.11.2023 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 20.03.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.20,52,973.20/– (అక్షరాల ఇరవై లక్షలు యాభై రెండు వేల తొమ్మిది వందల డెబ్బై మూడు రూపాయలు మరియు ఇరవై పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ–వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 31.05.2025, ప్రదేశం:గుంటూరు సం/– అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
1. శ్రీ దేరాంగుల్ రాములు, తండ్రి: శ్రీ కోటయ్య, హెచ్.నెం. 8–56, మేదరమెట్ల, కొరిసపాడు మండలం, ప్రకాశం జిల్లా – 523212, ఆంధ్రప్రదేశ్ (ఋణగ్రహీత).
2. శ్రీ శ్రీనివాసరావు కొత్తమాసు, తండ్రి: వెంకటేశ్వర్లు, హెచ్.నెం. 2–55 పి, గుడిపాడు, కొరిసపాడు మండలం, ప్రకాశం జిల్లా – 523303, ఆంధ్రప్రదేశ్ (ఋణగ్రహీత).
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, అద్దంకి బ్రాంచ్, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ శ్రీ దేరాంగుల్ రాములు (ఋణగ్రహీత పేరు), తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ. 6,64,191/– (అక్షరాల ఆరు లక్షల అరవై నాలుగు వేల నూట తొంభై ఒకటి రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 08.05.2023 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 31.07.2023న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & ది హిందూ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.05.08.2023న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 08.05.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 6,64,191/– (అక్షరాల ఆరు లక్షల అరవై నాలుగు వేల నూట తొంభై ఒకటి రూపాయలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ–వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 31.05.2025, ప్రదేశం:గుంటూరు సం/– అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
1) శ్రీమతి ముత్యాల శారద, భర్త: ముత్యాల వీరాంజనేయులు, ముక్తేశ్వరం గ్రామం, రామాంజనేయ పురం, బల్లికురవ మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్–523303 (ఋణగ్రహీత).
2) శ్రీ గంధం కృష్ణ మూర్తి, తండ్రి : రాములు, పాతపురం, సంతమాగులూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్–523303 (హామీదారు).
డియర్ సర్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, సంతమాగులూరు బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ ఋణగ్రహీత/సంస్థ శ్రీమతి ముత్యాల శారద & శ్రీ గంధం కృష్ణ మూర్తి (ఋణగ్రహీత & తనఖాదారు పేరు) మరియు హామీదారులు (పైన తెలుపబడిన పేర్లు) వారిని బకాయి రూ.22,07,778/– (అక్షరాల ఇరవై రెండు లక్షల ఏడు వేల ఏడు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, సంతమాగులూరు బ్రాంచ్ అధీకృత అధికారి చట్టం నందలి సెక్షన్ 13(2) క్రింద 31.08.2024 వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.20.12.2024 న మీ సెక్యూర్డ్ ఆస్తులను చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక / భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.26.12.2024 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది.31.08.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.22,07,778/– (అక్షరాల ఇరవై రెండు లక్షల ఏడు వేల ఏడు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ–వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 29.05.2025, ప్రదేశం : గుంటూరు సం/– అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
1. శ్రీ సీరం వెంకట రత్నాకర్, తండ్రి: మోహనకృష్ణ, 12–4–14(3), ముత్యాలపేట, పేరాల చీరాల, ఆంధ్రప్రదేశ్–523157 (ఋణగ్రహీత).
2. శ్రీ సీరం మోహన కృష్ణ, తండ్రి: వెంకటరత్నం, 12–4–14(3), ముత్యాలపేట, పేరాల చీరాల, ఆంధ్రప్రదేశ్–523157 (హామీదారు).
డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, చీరాల–II బ్రాంచ్, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ శ్రీ సీరం వెంకట రత్నాకర్ (ఋణగ్రహీత పేరు), తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ.15,26,566.36/– (అక్షరాల పదిహేను లక్షల ఇరవై ఆరు వేల ఐదు వందల అరవై ఆరు రూపాయలు మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 10.11.2023 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 05.03.2024న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఈనాడు (తెలుగు) & ది హిందూ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.07.03.2024న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 10.11.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.15,26,566.36/– (అక్షరాల పదిహేను లక్షల ఇరవై ఆరు వేల ఐదు వందల అరవై ఆరు రూపాయలు మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే)+ వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ–వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 31.05.2025, ప్రదేశం:గుంటూరు సం/– అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

07-06Pg7exHMNWJQEL.qxd:07-06Pg7exHMNWJQEL.qxd 01/01/01 9:17 AM Page 1






## 'విశ్వశాంతి మహాశక్తి గణపతి'గా ఖైరతాబాద్ గణేశుడు

### ఈసారి 69 అడుగుల ఎత్తులో భక్తులకు దర్శనం

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా జరిగే ఖైరతాబాద్ గణేశ ఉత్సవాలకు సమయం ఆసన్నమైంది. నిర్జల ఏకాదశి రో జున జరిగే ఈ సంప్రదాయ కార్యక్రమంతో ఖైరతాబాద్ మహాగణపతి నిర్మా ణానికి శ్రీకారం చుట్టారు. ఈమేరకు శుక్రవారం గణేశుడి మండపం వద్ద కర్ర పూజ ఘనంగా నిర్వహించి గణపతి రూపాన్ని అధికారికంగా విడుదల చేశా రు. దీంతో ఈ యేడాది గణనాథుడు 'విశ్వశాంతి మహాశక్తి గణపతి'గా 69 అడుగుల ఎత్తులో భక్తులకు దర్శనమివ్వనున్నాడు. మహాగణపతికి కుడివైపు జగన్నాథస్వామి, లక్షీ ృసమేత హయగ్రీవస్వామి దర్శనమిస్తే, ఎడమవైపు లలిత త్రిపురసుందరి–శ్రీగజ్జలమ్మదేవి కూడా కొలువై ఉంటారని ఉత్సవ సమి తి సభ్యులు తెలిపారు. శ్రీగణేశ ఉత్సవ కమిటీ–ఖైరతాబాద్ గణేశ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కర్ర పూజకు ఎమ్మెల్యే దానం నాగేందర్, రాజ్యసభ ఎంపి అనిల్‌కుమార్‌యాదవ్, నగర మేయర్ గద్వాల

## కొత్త జూ. లెక్చరర్లకు శిక్షణ తరగతులు

### ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో 9 నుంచి 11 వరకు శిక్షణ

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఈ యేడాది ఏప్రిల్‌లో సుమారు 1092 మంది జూనియర్ లెక్చరర్లు కొత్తగా నియమితులయ్యారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్‌సి) ద్వారా నియామకాలను చేపట్టారు. రాష్ట్రంలో ఉన్న 430 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో దాదాపు 12 సంవత్సరాల తరువాత జేఎల్ పోస్టులను భర్తీ చేశారు. ఏప్రిల్‌లో జేఎల్స్‌గా నియమితులైన వారిలో గణితం లెక్చరర్లకు మూడు రోజులపాటు శిక్షణా తరగతులను నిర్వహించాలని ఇంటర్ విద్య శాఖ నిర్ణయించింది. 100 మంది గణితం లెక్చరర్లకి ఈ నెల 9 నుంచి 11 వరకు మూడు రోజులపాటు హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ(ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డి)లో జేఎల్స్‌కి శిక్షణా తరగతులను ఇవ్వాలని ఇంటర్ విద్య శాఖ నిర్ణయించింది. 100 మందిని రెండు బ్యాచ్‌లుగా విభజించి వారికి కెపాసిటీ బిల్డింగ్‌తోపాటు ప్రేరణాత్మకమైన శిక్షణను అందించాలని ఇంటర్ విద్యా శాఖ నిర్ణయించింది. శిక్షణ అనంతరం ఈ నెల 12 నుంచి లెక్చరర్లు తమ కాలేజీల్లో క్లాసులను బోధించనున్నారు.

## ఉద్యోగులకు బాసటగా ప్రభుత్వం

### తెలంగాణ ఉద్యోగుల జెఏసి చైర్మన్ లచ్చిరెడ్డి

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఉద్యోగులకు బాసటగా నిలుస్తుందని తెలంగాణ ఉద్యోగుల జెఏసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేయూతగా నిలుస్తుందన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తుందన్నారు. రాష్ట్ర కేబినేట్ ఉద్యోగుల విషయంలో గురువారం తీసుకున్న నిర్ణయాలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రెండు డిఎల చెల్లింపు, ఆరోగ్య పథకం అమలుకు ట్రస్ట్ ఏర్పాటు, పెండింగ్ బిల్లుల చెల్లింపునకు ప్రతి నెల రూ.700 కోట్ల విడుదల, ఎన్నికల సమయంలో జరిగిన బదలీ అయిన ఉద్యోగులు సొంత జిల్లాలకు తిరిగి పంపడం తదితర అంశాలపై తీసుకున్న నిర్ణయాల పట్ల సిఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులకు, ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలను తెలిపారు. నాంపల్లి సిసిఎల్‌ఎ కార్యాలయం ప్రాంగణంలోని డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ కార్యాలయం శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ ఉద్యోగుల జెఏసి ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ రాష్ట్రంలో ఫ్రెండ్లీ ప్రభుత్వం నడుస్తుందన్నారు. సాధారణ బదిలీలు, సాధారణ ఎన్నికల సమయంలో బదలీ అయిన అధికారులను పూర్వ జిల్లాలకు బదలీ చేయాలని కోరామన్నారు. దీనిపై కూడా కేబినేట్ సానుకూలంగా స్పందించడంతో చాలా మంది ఉద్యోగులకు లాభం జరుగుతుందన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని రెవెన్యూ ఉద్యోగ సంఘాల నాయకులు శుక్రవారం కలిసి ధన్యవాదాలు తెలిపారు.



ఇర్కోడు మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మాజీమంత్రి హరీశ్‌రావు

## పద్మశాలి సంఘం అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తా

### చదువుతోనే పేదరికం దూరం: మాజీమంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** పద్మశాలి సంఘం అభివృద్ధికి తనవంతు పూర్తి సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని మార్కండేయ దేవాలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించిన పద్మశాలి సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్స వంలో పాల్గొని ఆయన మాట్లాడారు. పద్మశాలీలు వృత్తిమీద ఆధారపడి జీవించే పరిస్థితి లేదని, పని చేసుకుందామంటే అవకాశాలు తక్కువగా ఉన్నాయని పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడం కష్టంగా మారిందన్నారు. పిల్లలను బాగా చదివించాలని చదువుతోనే పేదరికం దూర మవుతుందన్నారు. దేవాలయ, సమాజ అభివృద్ధికి తన వంతు సహా య సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి నూతన కార్యవర్గం, పద్మశాలి సమాజం ప్రతినిధులు కాముని రాజేశం, గుండు భూపేష్, గూడూరి శ్రీనివాస్, డాక్టర సతీష్, బూ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.
సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడు గ్రామంలో మహంకాళి అమ్మవారి దేవాలయ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో జరిగిన పూర్ణహుతి కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. మహంకాళి అమ్మవారి దేవాలయాన్ని కెసిఆర్ ఆశీస్సులతో రూ.50 లక్షలతో అద్భుతంగా నిర్మించుకున్నామన్నారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడకలోని పట్టాభిరామ దేవాలయాన్ని దర్శించుకొని దేవాలయ ధ్వజ స్తంభం ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించారు.
సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పెద్దలింగారెడ్డిపల్లిలో మహంకాళి అమ్మవారి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే చిన్నకోడూరు మండల పరిధిలోని రామంచ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పెద్దమ్మ దేవాలయ పునర్ నిర్మాణ పనులకు హరీష్‌రావు భూమి పూజ చేశారు.

# రాజన్న కోడెలపై రాజకీయం వద్దు

### మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాజన్న కోడెలపై ఎటువంటి రాజకీయాలు చేయవద్దని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రతిపక్ష పార్టీలకు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గడిచిన 10 యేళ్లలో వేములవాడ దేవస్థానానికి సంబంధించి దేవాదాయ శాఖకు సంబంధించి బిఆర్‌ఎస్ పాలనలో ఏంచేశారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో వేములవాడ టెంపుల్ కి కేసీఆర్ ఇచ్చిన హామీల్లో ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు. కోడెల దుస్థితికి పాపం కేసీఆర్ పాలనదేనని, కోడెల ఘటన జరిగిన వెంటనే తమ ప్రభుత్వం స్పందించిందన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఈ విషయంలో బురద రాజకీయం చేయడం సరి కాదన్నారు.
తమ హయాంలో సక్సెస్‌ఫుల్‌గా సరస్వతీ పుష్కరాలు నిర్వహించామని, 30 లక్షల మంది భక్తులు వచ్చినా ఎక్కడా చిన్న ఇబ్బంది జరగకుండా నిర్వహించామన్నారు. ఇక భద్రకాళి ఆలయం విస్తరణ పనులు కోట్లాది రూపాయలతో చేపట్టామన్నారు. యాదగిరిగుట్ట మీద కేసీఆర్ బొమ్మలను చెక్కించుకున్న వాళ్లకు అసలు దేవుళ్ల విషయంలో మాట్లాడే అర్హత ఉందా అని సురేఖ ప్రశ్నించారు. యాదగిరిగుట్టకి తాము రూ. 63 కేజీల బంగారంతో గోపురం తాపడం చేయించామన్నారు. సామూహిక కోటి దీపో త్సవం, పలు నదీ హారతి కార్యక్రమాలు, కాళేశ్వ రం, యాదగిరిగుట్టలకు మహా కుంభాభిషేకం చేశామన్నారు.గత పదేండ్ల పాటు రాష్ట్ర సంపదను ఇష్టారీతిన దోచుకున్న కల్వకుంట్ల దండుపాళ్యం బ్యాచ్ నేడు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుంటే.ఉద్వేగం పేరుతో మనల్ని ఉన్మాదులను చేసే కుట్రకు పాల్పడుతు ఒడటం బాధాకరమన్నారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత గొడవలతో బీఆర్ఎస్ నాయకులకు ఏం మాట్లాడాలో.... ఏ విధంగా స్పందించాలో అర్థం కావడం లేదన్నారు. వేములవాడ రాజన్న దగ్గర మొక్కులు మొక్కి రూ.100 కోట్లు ఇస్తానని దేవుడిని మోసం చేసిన ఘనత కేసీఆర్, కేటీఆర్ లది కాదా? అని ఆమె ప్రశ్నించారు. అప్పుడు కేసీఆర్ హామీ ఇచ్చినట్లు వేములవాడకు వంద కోట్లు ఖర్చు పెడితే గోశాల కూడా బాగుపడేది కదాని ప్రశ్నించారు. కోడెల మొక్కులు,కోడెలు సమర్పించుకోవటం భక్తుల నమ్మకం, విశ్వాసాలకు సంబంధించిందన్నారు. వాటిని కూడా రాజకీయం చేయటం బీఆర్ఎస్ పార్టీ నీచ రాజకీయానికి, ఆ పార్టీ నాయకుల నీచ మనస్తత్వానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. కేసీఆర్ పదేండ్ల అరిష్టపు పాలన ఇప్పటికీ వేములవాడను వెంటాడుతోందన్నారు. ఆ పాపం బీఆర్ఎస్ పార్టీని కూడా వెంటాడుతుందని.. అందుకే ఆ పార్టీలో లుకలుకలు తెరపైకి వస్తున్నాయన్నారు.
రాజన్న దేవాలయం విస్తరించేందుకు వేగంగా చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. ఒక్కో నెలలో భక్తులు ఎక్కువ సంఖ్యలో కోడెలను సమర్పిస్తారని, ఇది అక్కడ అందరికీ తెలిసిందేనని, కొన్నిసార్లు అనారోగ్యంతో ఉన్న కోడెలను భక్తులు ఆలయం వద్ద వదిలేసి వెళుతారని.. వాటిని కూడా సంరక్షించిన బాధ్యత ఆలయంపై ఉంటుందని అన్నారు. కోడెలు జబ్బు పడ్డప్పుడు, వాటి సంరక్షణకు 12 మందితో పశువైద్య అధికారుల బృందాన్ని తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రతి రోజూ సరిపడేంత పచ్చి గడ్డి అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గోవులను కాపాడాలని, గోశాలలను అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని గుర్తు చేశారు.

# రాజేంద్రనగర్‌లో దంపతుల దారుణహత్య

### కత్తులతో పొడిచి కిరాతకంగా చంపిన దుండగులు

### అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం : డిసిపి సిహెచ్ శ్రీనివాస్



వివరాలు వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్

**హైదరాబాద్ (అత్తాపూర్) జూన్ 6, ప్రభాతవార్త :** భార్యాభర్తలను అత్యంత కిరాతకంగా గుర్తు తెలియని దుండగులు కత్తులతో పొడిచి చంపిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జనచైతన్య ఫేస్–2లో చోటుచేసుకుంది. సమాచారాన్ని అందుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకుకొని ఆధారాలు సేకరించి మృత దేహలను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ వివరాల ప్రకారం.. హైదర్‌గూడా జనచైతన్య ఫేస్–2లో దంపతులు షేక్‌అబ్దుల్లా (70) రిజ్వానా బేగం (65)లు నివాసముంటున్నారు. వీరు 40 రోజుల క్రితమే ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. భర్త షేక్ అబ్దులా (70) బ్యాంకు ఎంప్లాయిగా చేసి రిటైర్ అయ్యాడు. భార్య ఓ ప్రైవేట్ కాలేజీలో హెచ్ఒడిగా పనిచేసి రిటైర్డ్ అయ్యారు. అయితే బిల్డింగ్‌ను వీరు సొంతంగానే నిర్మించుకొని మిగతా పోర్షన్లు రెంట్‌కి ఇచ్చి, ఒక డూప్లెక్స్‌లో నివాసం ఉంటున్నారని తెలిపారు. అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌ను విచారించగా గురువారం సాయంత్రం ఇద్దరు వ్యక్తులు వచ్చారని, మమ్మల్ని మసాజ్ గురించి బుక్ చేసుకున్నారని చెప్పడంతో వాచ్‌మెన్ యజమానికి ఫోన్‌చేసి వీళ్లను తీసుకెళ్లి వారి పోర్షన్ దగ్గర వదిలి వచ్చినట్లు తెలిపారు. అన్ని కోణాల్లో విచారణ చేపట్టామని, వీరిద్దరే దంపతులను హత్య చేసినట్లు అనుమానిస్తున్నట్లు తెలిపారు. మృతులకు నాలుగురు పిల్లలు ఉన్నారని పిల్లలు ఇద్దరు యుఎస్‌లో, ఇద్దరు లండన్‌లో ఉండడం వల్ల ఎలాంటి సమాచారం లభించలేదన్నారు. కత్తులతో పొడిచి హత్య చేసినట్లు ఆధారాలు ఉన్నాయని క్లూస్‌టీం, డాగ్స్ స్క్వాడ్‌తో అన్ని ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసి సిసి కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నామని తొందరగానే కేసు చేధిస్తామని డిసిపి వెల్లడించారు.

# గురుకులాల అద్దె బకాయిలు తక్షణమే చెల్లించాలి

### గురుకుల విద్య నిర్వీర్యానికి ప్రభుత్వం కుట్ర : ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న వివిధ గురుకులాల అద్దె బకాయిలను వెంటనే చెల్లించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని గురుకుల విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ మండిపడ్డారు. గురుకుల విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, నాణ్యమైన ఆహారం అందించడంలో సర్కార్ వైఫల్యం చెందిందన్నారు.
అద్దె భవనాల్లో కొనసాగుతున్న 650 గురుకుల పాఠశాలల కిరాయిలు దాదాపు పది నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈనెల 12 నుండి విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో .. భవన యాజమాన్యాలు ఆలోపు బిల్లులు చెల్లించకపోతే భవనాలకు తాళాలు వేస్తామని చెబుతున్నరాని.. కాబట్టి ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న గురుకులాల అద్దె బకాయిలు రూ.215 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ విద్యార్థులకు గురుకులాలు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని.. అలాంటి గురుకులాలకు కనీసం కిరాయిలు చెల్లించకుండా ప్రభుత్వం ఉండటం సిగ్గుచేటన్నారు. ఈ నెల12 నుంచి విద్యార్థులు హాస్టల్స్ వస్తే కిరాయిలు చెల్లించకపోతే భవన యాజమాన్యాలు తాళాలు వేస్తే విద్యార్థులు రోడ్డు మీద ఉండే పరిస్థితి వస్తుందని.. ప్రభుత్వం వెంటనే అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాల కిరాయిలు చెల్లించాలన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం గురుకులాలకు సొంత భవనాలు నిర్మించేలా నిధులు కేటాయించాలని, విద్యా సంవత్సరం ప్రారంభ నేపథ్యంలో గురుకుల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేసి మంచి నాణ్యమైన ఆహారం అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# అద్భుత సాహితీమూర్తి ఆచార్య ఎస్వీ రామారావు

### ఆచార్య కొలకలూరి ఇనాక్ అభినందన




ఆచార్య ఎస్వీ రామారావును ఘనంగా సత్కరిస్తున్న కొలకలూరి ఇనాక్, పద్మనాభరావు, సురేష్‌చంద్ర, ఫణీంద్ర, గౌరీశంకర్, నరసింహాచార్య, దత్తాత్రేయశర్మ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 6, ప్రభాతవార్త :** ఆచార్య ఎస్.వి.రామారావు నిరంతర అద్భుత సాహితీమూర్తి, అక్షర తపస్వి అని శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. విమర్శ అనేటువంటిది లేనిరోజుల్లో విశ్వవిద్యాలయాల్లో విమర్శ ప్రక్రియను ప్రారంభించారని, అధ్యాపకుడుగా సౌమనస్యం, సుందర భావజాలం, భావయుక్తం, మంచితనం, ప్రేమ మమకారాలు, చైతన్యం ఆయన రచనల్లో ఉన్నాయన్నారు. విద్యార్థిని ప్రేమించే గొప్పవ్యక్తిత్వం ఉన్న ఏకైకవ్యక్తి ఎస్వీరామారావు అని స్పష్టం చేశారు. సాహిత్యం అధ్యాపకధర్మంలో, ఆలోచన. పరిశోధన నిర్విరామ తపస్సుచేస్తున్న ఎస్వీ 85వ జన్మదిన మహో త్సవం విద్యార్థులంతా కలిసిచేయడం గొప్పవిశేషమన్నారు. 1924 తర్వాత 2000దాకా తెలుగుసాహిత్యంలో వచ్చిన రచయి తలందర్నీ పరిచయం చేయాలన్న ఆయన ప్రయ త్నం అనితరసాధ్యమని, నిజానికి విశ్వవిద్యా లయాల వంటివి చేయాల్సి న పని ఇదన్నారు.
బహుముఖ ప్రజ్ఞాశాలి ఆచార్య ఎస్.వి.రామారావు 85వ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యా లయం లోని డా. నందమూరి తారక రామారావు కళా వేదికలో శతజయంతి సాహితీమూర్తులు, విమర్శ నారామం ఆచార్య ఎస్వీ రామారావు సమగ్ర సాహిత్య సమాలోచన గ్రంథాల ఆవి ష్కరణ దత్తాత్రేయశర్మ, డా. లలితావాణి, సాధన నరసింహాచార్య, డా. ఆచార్య ఫణీంద్రల నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచార్య కొలకలూరి ఇనాక్ శతజయంతి (సాహితీమూర్తులు) గ్రంథాన్ని; సభాధ్యక్షుడు దూరదర్శన్ మాజీ సంచాలకుడు డా. ఆర్.అనంతపద్మనాభరావు విమర్శ నారామం (ఆచార్య ఎస్వీ రామారావు–సమగ్ర సాహిత్య సమాలోచన) గ్రంథాలను విశిష్ట అతిథులు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు, సురేష్‌చంద్రశర్మ, ఆచార్య సాగి కమలాకరశర్మ తదితరులతో కలిసి ఆవిష్కరించి ఎస్వీ రామారావును ఘనంగా సత్కరించారు. అనంతరం పద్మనాభరావు అధ్యక్షోపన్యాసంలో 85 ఏళ్లయినా నిరంతర సాహితీ శ్రామికుడని, పుస్తకాలు వ్రాస్తూనే ఉన్నారని అన్నారు. డా. ఆచార్య ఫణీంద్ర శతజయంతి; ఆచార్య టి. గౌరీశంకర్ విమర్శనారామం గ్రంథాల సమీక్ష కావించారు. చివరిగా 30 మంది ప్రముఖ సాహిత్య, సాంస్కృతిక సంస్థల సారథులకు ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. సభకు ముందు ఆచార్య సాగి కమలాకరశర్మ, ఆచార్య వేణు, ఆచార్య ఫణీంద్ర ప్రభృతులు పాల్గొన్న గోలకొండ సాహితీ వైభవం సాహిత్యరూపకం ప్రదర్శించారు.

# 18 నుంచి గ్రూప్-3 అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

### జూలై 8 వరకు కొనసాగింపు

### షెడ్యూల్ ప్రకటించిన టిజిపిఎస్‌సి

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 1388 గ్రూప్–3 పోస్టుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 18 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్‌సి) ప్రకటించింది. ఈ నెల 18 నుంచి జులై 8 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కొనసాగించనున్నట్టు కమిషన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 1388 గ్రూప్–3 పోస్టుల భర్తీ కోసం టిజిపిఎస్‌సి 2022 డిసెంబర్ 31న నోటిఫికేషన్ నంబర్.29/2022ను జారీ చేసింది. ఫలితాల ప్రకటన అనంతరం సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి ఎంపికైన అభ్యర్థులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను ఈ నెల 18 నుండి జులై 8 వరకు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు తిరిగి మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5.30 వరకు నిర్వహించనున్నారు. ఎవరైనా ఈ తేదిల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరు కాలేకపోతే వారికి రిజర్వ్ డేగా నిర్ణయించిన జులై 9న ఉదయం 10:30 నుండి సాయంత్రం 5.30 వరకు సురవరం ప్రతాప్ రెడ్డి విశ్వవిద్యాలయం పబ్లిక్ గార్డెన్ రోడ్, నాంపల్లి, హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థుల జాబితా కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులు వెరిఫికేషన్ మెటీరియల్, రోజు వారీగా షెడ్యూల్‌ను ఈ నెల 10 నుండి కమిషన్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని కార్యదర్శి ప్రకటించారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం వచ్చేటపుడు అభ్యర్థులు అవసరమైన అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్‌లను, స్వీయధృవీకరించబడిన ఫోటోస్టాట్ కాపీల సెట్‌ను తప్పకుండా తీసుకురావాలని సూచించారు.

## ఆపదలో ఉన్న వ్యక్తి ప్రాణాలు కాపాడిన డయల్ 112

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** నగరంలోని బంజారాహిల్స్‌లో గల కమాండ్ కంట్రోల్ కేంద్రంగా పనిచేస్తున్న డయల్ 112 ఆపదలో వున్న వ్యక్తి ప్రాణా లను కాపాడిన ఘటన ఇది. కమాండ్ కంట్రోల్ డైరక్టర్ కమలాసన్ రెడ్డి దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం మీడియాకు వెల్లడించారు. గురువారం రాత్రి పది గంటల ఏడు నిమిషాలకు డయల్ 112కు ఒక ఫోన్ వచ్చింది. కామారెడ్డి జిల్లా బాన్సువాడలోని తంగోపిపేట్ తాండాలో ఓ వ్యక్తిని కొందరు కత్తులతో పొడి చారని, బాధితుడి పరిస్థితి తీవ్రంగా వుందని, అతనికి వెంటనే వైద్యం అందించాల్సిన అవసరం వుందని, నిందితులను పట్టుకునేందుకు పోలీసుల అవసరం కూ డా వుందని ఫోన్ చేసిన వ్యక్తి తెలిపాడు. దీనిపై వెంటనే స్పందించిన డయల్ 112 సిబ్బంది కామారెడ్డి జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఇదే సమయంలో బాన్సువాడ రూరల్ పోలీసులను అలర్ట్ చేసి ఘటనా స్థలికి వెళ్లాలని ఆదేశించి, సమీపంలోని అంబులెన్స్‌ను కూడా అక్కడకు పంపారు. డయల్ 112 చొరవ కారణంగా పోలీసులతో పాటు అంబులెన్స్ సిబ్బంది నిమిషాల వ్యవధిలో ఘటనా స్థలికి చేరుకుని బాధితుడిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి త రలించి వైద్య సేవలందేలా చేశారు. ఇప్పుడు అతని పరిస్థితి పరవాలేదని, కోలుకుంటున్నాడని వైద్యులు తెలిపారు. కాగా బాధితుడిని కత్తులతో పొడిచి పారిపో యిన వారి కోసం బాన్సువాడ రూరల్ పోలీసులు గాలింపు చేబట్టారు. రాష్ట్రంలో ఆపదలో వున్న వారిని డయల్ 112 ఆదుకునేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని కమాండ్ కంట్రోల్ డైరక్టర్ కమలాసన్‌రెడ్డి తెలిపారు.

## మంత్రి పొంగులేటికి ట్రెసా కృతజ్ఞతలు

**హైదరాబాద్ జూన్ 6. ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల తిరుగు బదలీలు చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) కృతజ్ఞతలు తెలిపింది. శుక్రవారం ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రిని కలిశారు.ఈ సందర్భంగా మంత్రి బదిలీల విషయంలో ట్రెసా కృషిని అభినందిస్తూ బదిలీలు త్వరలోనే పూర్తవుతాయని, రెవెన్యూ ఉద్యోగులందరూ కొత్త చట్టం, రెవెన్యూ సదస్సుల నేపథ్యంలో ప్రజలకు మేలైన సర్వీసులు అందించాలని కోరినట్లు రవీందర్ రెడ్డి తెలిపారు.బదిలీల విషయంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపినందులకు ట్రెసా పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చారు.మంత్రిని కలిసిన వారిలో ట్రెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతం కుమార్, రాజ్‌కుమార్, రమన్ రెడ్డి, చక్రవర్తి, పకీల్, రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## గురుకుల కళాశాలలో తొలగించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి

### మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు హసేన్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 6, ప్రభాతవార్త:** స్టాండర్డ్ గురుకుల కళాశాలలో పనిచేస్తున్న వార్డెన్స్,అసిస్టెంట్ కేర్ టేకర్స్‌లను తొలగించడం అన్యాయమని, వెంటనే విధులోకి తీసుకోవాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమల్ల హసేన్ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి రాసిన లేఖ పత్రులను శుక్రవారం పత్రికలకు విడుదల చేశారు. కొన్ని సంవత్సరాల నుంచి నడుస్తున్న స్టాండర్డ్ గురుకుల కళా శాలలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ గురుకులాలలో పని చేస్తున్న వార్డెన్స్, అసిస్టెంట్ కేర్ టేకర్స్, 240 మంది ఉద్యోగాలను నిర్దాక్షణంగా తొలగించడం జరిగిందని, వీళ్ళందరూ 10 సంవత్సరాల బోధన అనుభవం, పోస్ట్ గ్రాడ్యుయేషన్ బి.ఎడ్ అర్హత ఉన్నవారు. వారిని ఇంటర్వ్యూ నిర్వహించి మెరిట్ ప్రాతిపదికన తీసుకున్నారని, పది సంవత్స రాల అనుభవం ఉండి, ఈ ఉద్యోగం మీదనే వారి కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారని, ఈ ఉద్యోగం లేకపోతే వారు ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలు మొత్తం రోడ్డుమీద పడే అవకాశం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

## లాసెట్-2025 పరీక్షకు 79 శాతం మంది హాజరు

### 10న ప్రాథమిక కీ విడుదల

**హైదరాబాద్ జూన్ 6. ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు లా కాలేజీల్లో యుజి, పిజి కోర్సుల్లో ప్రవేశాల కోసం శుక్రవారం నిర్వహించిన లాసెట్–2025, పిజి లాసెట్–2025 పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్షకి 79.02 శాతం మంది హాజరైనట్టు లాసెట్–2025, పిజి లాసెట్–2025 కన్వీనర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి తెలిపారు. పరీక్షకి 57,715 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 45,609 మంది హాజరయ్యారు. మూడు సెషన్‌లలో పరీక్షను నిర్వహించారు. ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు మూడు సంవత్సరాల లా కోర్సులో ప్రవేశ పరీక్షను నిర్వహించగా.. దరఖాస్తు చేసుకున్న 20,719 మందిలో 16,109 మంది(77.75శాతం) పరీక్షలకు హాజరయ్యారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2 గంటల వరకు 5 వరకు నిర్వహించిన పరీక్షకు 20,491 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 16,009 మంది(78.13 శాతం) మంది హాజరయ్యారు. 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోరుతోపాటు పిజి లా కోర్సులో ప్రవేశాల పరీక్షను సాయంత్రం 4 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహించగా.. ఇందుకు 16,505 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 13,491 మంది(81.74 శాతం) హాజరయ్యారు. ఉదయం పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 76 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. సాయంత్రం సెషన్‌కి 65 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తంగా లాసెట్, పిజి లాసెట్‌కి 57,715 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 45,609 మంది(79.02 శాతం) పరీక్షలకి హాజరయ్యారు. పరీక్షలకి సంబంధించిన ప్రాథమిక కీని ఈ నెల 10న విడుదల చేయనున్నట్టు కన్వీనర్ తెలిపారు. ప్రాథమిక కీపై అభ్యంతరాలను ఈ నెల 14 వరకు స్వీకరించనున్నట్టు ప్రకటించారు.

## మాజీ సర్పంచ్‌ల అరెస్టును ఖండిస్తున్నాం

### జెఏసి అధ్యక్షుడు సర్వి యాదయ్యగౌడ్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం జరిగిన మాజీ సర్పంచ్‌ల అరెస్టులను ఖండిస్తున్నట్లు మాజీ సర్పంచ్‌ల జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కక్ష సాధింపు చర్యకు పాల్పడుతూ రాజకీయాలు చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి ఏ జిల్లాకు పర్యటన చేస్తే జిల్లాకు సంబంధించిన ప్రశ్నించే గొంతికలను అర్ధరాత్రి ఇళ్ల ముందట పోలీసులను పెట్టి అరెస్టు చేపియ్యడం సిగ్గుమాలిన చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ ప్రజా పాలనలో అరెస్టులు నిర్బంధాలు నా పరిపాలనంటే గ్రామా అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సంబంధించిన సర్పంచులు అడుగుతే అర్ధరాత్రి పోలీసులను పెట్టి అరెస్టు చేయించడమేనా మీ ప్రజాపాలన అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని చెప్పి శంకుస్థాపనలు చేయడం ఏందో అర్థం కావడం లేదన్నారు.మా పెండింగ్ బిల్లులు చెల్లించమని 17 నెలలుగా ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇస్తూ గాంధీ మార్గంలో మార్గంలో నిరసనలు తెలుపుతూ మొత్తుకున్నా కనికరం లేని రాక్షస పాలన మాకు వద్దు అన్నారు.రేవంత్ రెడ్డి ప్రాజాపాలనకు ప్రజలు వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి బుద్ది చెబుతారాని ఆయన హెచ్చరించారు. ఈ ప్రభుత్వం ప్రజల్ని దృష్టి మళ్లించాలనే కాళేశ్వరం కమిషన్ పేరుతో ప్రతిపక్ష నేతలకు నోటీసులు ఇస్తోందని ఆయన ఆరోపించారు. కక్షపూరిత రాజకీయాలతో ప్రభుత్వం నడిపిస్తున్నారనే అంశాన్ని ప్రజలు గ్రహిస్తున్నారనే అంశాన్ని గుర్తుపెట్టుకో వాలన్నారు. మీరు ప్రజా పాలన మీద దృష్టి పెట్టి మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

7-6pg10.qxd:7-6pg10.qxd 01/01/01 8:37 AM Page 1



# లక్నో టీమ్‌లో భారీ మార్పులు

## కోచింగ్ స్టాఫ్, ప్లేయర్లపై వేటు

## యాజమాన్యం కఠిన నిర్ణయాలు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 18వ సీజన్ ముగిసి పట్టుమని వారం రోజులైనా కాలేదు. అప్పుడే కొన్ని జట్లు కోచింగ్ సిబ్బంది మార్చే పనిలో బిజీగా మారాయి. ఇందులో భాగంగా వరుసగా రెండుసార్లు సీజన్లలో నిరాశపరిచిన లక్నో సూపర్‌జెయింట్స్ తన టీమ్‌లో భారీ మార్పులకు సిద్ధం అవుతోంది. కెప్టెన్ కెఎల్ రాహుల్‌తో జట్టు నిర్వహణ సమస్యల కారణంగా లక్నో సూపర్ జెయింట్స్ టీమ్‌ను పూర్తిగా మార్చాల్సి వచ్చింది. గతేడాది జరిగిన ఐపిఎల్ మెగా వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు కొంతమంది మంచి ఆటగాళ్లను జట్టులోకి తీసుకుంది. అయితే, ఈ ఏడాది కూడా వారు ట్రోఫీని గెలవలేకపోయారు. ఈ సీజనులో ఆడిన 14 మ్యాచ్‌లలో 6 మ్యాచ్‌లలో మాత్రమే వారు గెలిచారు. ప్రారంభంలో గెలిచి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నప్పటికీ, సీజన్ చివరి నాటికి వారు 7వ స్థానంలో ఉన్నారు. దీని కారణంగా, జట్టు యాజమాన్యం కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. తమ ఫ్రాంచైజీ నిరుడు, ఈ ఏడాది ప్లే ఆఫ్స్‌కు చేరకపోవడంతో లక్నో ఫ్రాంచైజీ చైర్మన్ సంజీవ్ గొయెంకా అసంతృప్తిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో కోచింగ్ స్టాఫ్‌లోని కొందరిపై వేటు తప్పదన్న వార్తలు కూడా వినిపిస్తున్నాయి. వీళ్లలో మెంటార్ జహీర్ ఖాన్ పేరు కూడా ఉండే అవకాశం ఉందని లక్నో వర్గాలు చెబుతున్నాయి. టీమిండియా 2011లో వరల్డ్ కప్ గెలుపొందిన తర్వాత జట్టులో సభ్యుడైన జహీర్ ఖాన్ నిరుడు లక్నో కోచింగ్ యూనిట్లో చేరాడు. హెడ్ కోచ్ జస్టిన్ లాంగర్ తో కలిసి మెంటార్‌గా వ్యూహరచనలు చేశాడు మాజీ పేసర్. అయితే ఈ ఐపిఎల్ 18వ సీజన్ లక్నో తీవ్రంగా నిరాశపరిచింది. ఆరంభంలో అదుర్స్ అనిపించినా కీలక మ్యాచుల్లో మాత్రం ఓడిపోయింది. 14 మ్యాచుల్లో 6విజయాలతో ప్లేఆఫ్స్ బెర్తుకు దూరం అయ్యింది. ఇక వేలంలో రికార్డు ధర పలికిన కెప్టెన్ రిషభ్ పంత్ ఆఖరి మ్యాచులో సెంచరీ మినహా పెద్దగా రాణించినట్లు అనిపించలేదు. అతన్ని సానబెట్టడంలో మెంటార్‌గా జహీర్ ఖాన్ విఫలమయ్యాడని సంజీవ్ గొయెంకా భావిస్తున్నారు.

అయితే ఈ సీజన్‌లో చెలరేగి ఆడాలనుకున్న లక్నో మైదానంలో మాత్రం తేలిపోయింది. మరోవైపు హిట్టర్ నికోలస్ పూరన్, మిడిలార్డర్‌లో సమద్ తేలిపోవడంతో ఆ జట్టు విజయావకాశాలు దెబ్బతిన్నాయి. దాంతో వచ్చే సీజన్‌కు పక్కాగా సిద్ధం కావాలనే ఆలోచనతో ఉన్న ఆయన కొత్త మెంటార్ కోసం చూస్తున్నాడని తెలుస్తోంది. అదే నిజం అయితే లక్నో మెంటార్‌గా జహీర్ పదవీ కాలం ఈ ఏడాదితో ముగియనుందని చెప్పవచ్చు.



# ఫిఫా ప్రపంచ కప్ విజేత అల్వారెజ్

## 1-0తో చిలీ ఔట్

**న్యూఢిల్లీ:** ఫిఫా ప్రపంచ కప్-2026 క్వాలిఫైయర్‌లో అర్జెంటీనా ప్రత్యర్థి చిలీని ఓడించడంతో జూలియన్ అల్వారెజ్ విజేతగా నిలిచాడు. శాంటియాగోలో శుక్రవారం జరిగిన వారి ఫిఫా ప్రపంచ కప్ 2026 క్వాలిఫైయర్ అర్జెంటీనాకు 1-0 తేడాతో పేలవమైన విజయంగా ముగిసింది, జూలియన్ అల్వారెజ్ 23వ నిమిషంలో విజేతగా నిలిచాడు. ఇప్పటికే ప్రపంచ కప్‌కు అర్హత సాధించిన అర్జెంటీనా, దాని కెప్టెన్ మెస్సీతో ఆటను ప్రారంభించింది. నికో పాజ్, జూలియన్ అల్వారెజ్ మరియు గియోవన్నీ సిమియోన్ వంటి యువకులు తమ జట్టును గెలిపించుకునేందుకు తీవ్ర యత్నాలు చేశారు. అయితే, లక్ష్యం వైపు తొలి షాట్ చిలీ కొట్టింది. అలెక్సిస్ సాంచెజ్ బాక్స్ వెలుపల నుండి గోల్ కొట్టాడు, 3వ నిమిషంలో ఎమిలి యానో మార్టినెజ్ దానిని సేవ్ చేశాడు. చివరి మూడవ బంతిలో థియాగో అల్మాడ అల్వారెజ్‌కి త్రూ బాల్‌ను అందించాడు, అతను బంతిని గోల్ కీపర్ బ్రయాన్ కోర్టెస్‌పైకి చిప్ చేశాడు. దీంతో బంతి వుడ్‌వర్క్ లోపలి భాగాన్ని తాకిన తర్వాత లైన్‌దాటింది. విరామం తర్వాత చిలీ తిరిగి ఆటలోకి ప్రవేశించడానికి ప్రయత్నించింది, గంట సమయం తర్వాత దాదాపు కొన్ని నిమిషాల పాటు గోల్ చేసే ప్రయత్నం చేసింది, లక్ష్యాన్ని మూడుసార్లు షూట్ చేసింది. కానీ మార్టినెజ్ యొక్క శీఘ్ర ప్రతిచర్యలు మరియు అర్జెంటీనా యొక్క అప్రమత్తమైన తక్కువ బ్లాక్ అల్బిసెలెస్టేకు పూర్తి పాయింట్లను నిర్ధారించాయి. ఈ ఫలితం స్టాండింగ్స్‌లో అర్జెంటీనాకు తిరుగులేని ఆధిక్యాన్ని ఇచ్చింది, ఫలితంగా చిలీ పట్టికలో అట్టడుగున నిలిచింది, దీంతో ప్రపంచ కప్ కల బహుశా ముగిసే అవకాశం ఉంది. తదుపరి మ్యాచ్‌లో అర్జెంటీనా కొలంబియాతో తలపడనుంది, చిలీ బొలీవియాతో తలపడనుంది, రెండు మ్యాచ్‌లు ఈ నెల 10న జరగనున్నాయి. టాప్ ఆరు జట్లు 2026 ప్రపంచ కప్‌కు అర్హత సాధిస్తాయి.





## ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్ 3..

# వరుస ఓటములతో భారత్ ఆర్చర్లు

**న్యూఢిల్లీ:** చైనాలో జరిగిన మునుపటి దశలో 2 స్వర్ణాలు, ఒక రజతం, 4 కాంస్య పతకాలను సాధించిన భారతదేశ ఆర్చర్లు, ప్రస్తుతం జరుగుతున్న ఈవెంట్‌లో ఇంకా విజయాల మార్కును దాటలేకపోయారు. టర్కీలోని అంటాల్యలో శుక్రవారం జరిగిన ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్ 3లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన కాంపౌండ్ ఆర్చర్లు టర్కీలో నిరాశపరిచే ప్రచారాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. మహిళల వ్యక్తిగత ఈవెంట్ క్వార్టర్ ఫైనల్‌లో మెక్సికన్ మరియానా బెర్నాల్ 159-152 తేడాతో విజయం సాధించడంతో భారత్‌కు చెందిన మధుర ధమన్ గోంకర్‌కు నిష్క్రమణ తప్పలేదు. బెర్నాల్ స్వదేశీయురాలు ఆండ్రియా బెకెరా ప్రపంచ ఛాంపియన్, భారత్‌కు చెందిన అదితి స్వామిని 152-147 తేడాతో ఓడించింది. ఇక ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌లో అభిషేక్ వర్మను 157-154 తేడాతో ఓడించిన భారత్‌కు చెందిన రిషబ్ యాదవ్, పురుషుల విభాగంలో క్వార్టర్స్‌లో ఫ్రెంచ్‌కు చెందిన నికోలస్ గిరార్డ్ చేతిలో 149-157 తేడాతో ఓడిపోయాడు. అలాగే ప్రపంచ ఛాంపియన్ భారత్‌కు చెందిన ఓజాస్ డియోటేల్ అమెరికన్ జేమ్స్ లూట్జ్ చేతిలో తొలి రౌండ్‌లో షాక్ తిన్నాడు, ఆ మ్యాచ్‌లో అతను 157-161 తేడాతో ఓడిపోయాడు. కాగా కాంపౌండ్ టీమ్ ఈవెంట్ నుంచి భారత్ నిష్క్రమించింది. అయితే కాంపౌండ్ మరియు రికర్వ్ ఈవెంట్లలో మిక్స్‌డ్ విభాగంలో వరుస అపజయాల నుండి బయట పడాలని భారత్ ఆర్చలు పట్టుదలతో ఉన్నారు.



## టెన్నిస్ టోర్నీలో.. హైదరాబాద్ అమ్మాయి

# రష్మిక సంచలనం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య డబ్ల్యూ75 మహిళల టోర్నమెంట్‌లో హైదరాబాద్ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక సంచలనం సృష్టించింది. అమెరికాలోని సౌత్ కరోలినాలోని సమ్టర్‌లో జరిగిన ఈ టోర్నీలో సింగిల్స్ విభాగంలో తొలి రౌండ్ మ్యాచ్‌లో ప్రపంచ 335 ర్యాంకర్ రష్మిక 3-6, 6-3, 6-3తో టాప్ సీడ్, ప్రపంచ 212వ ర్యాంకర్ అమెరికాకు చెందిన హనా చాంగ్‌ను బోల్తా కొట్టించింది. 2 గంటల 31 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రష్మిక ఒక ఏస్ కొట్టి, నాలుగు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తన సర్వీస్‌ను ఐదుసార్లు కోల్పోయిన రష్మిక ప్రత్యర్థి సర్వీస్‌ను ఆరుసార్లు బ్రేక్ చేసింది. ప్రి క్వార్టర్ ఫైనల్లో అమెరికాకే చెందిన జూలియా ఫ్లిగ్నెర్‌తో రష్మిక తలపడనుంది. కాగా డబుల్స్‌లో రష్మిక (భారత్)-కేథరిన్ సెబోవ్ (కెనడా) జోడీ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. తొలి రౌండ్‌లో రష్మిక-కేథరీన్ ద్వయం 7-6 (8/6), 6-4తో అమెరికా ద్వయం అక్లి-డలేనా హెవిట్‌పై గెలిచింది.

## ఇండొనేసియా ఓపెన్ బ్యాడ్మింటన్‌లో..

# సాత్విక్-చిరాగ్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఇండోనేషియా ఓపెన్ బ్యాడ్మింటన్‌లో భారత్‌కు చెందిన డబుల్ ద్వయం రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-శెట్టి చిరాగ్‌లు ఓటమి పాలయ్యారు. సాత్విక్-చిరాగ్ ఓటమితో పోటీలో భారత జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. దీంతో ఈ టోర్నీలో భారత్ క్రీడాకారుల పోరు ముగిసింది. బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్‌లో వరుసగా రెండో వారం, మాజీ ప్రపంచ నంబర్ 1 పురుషుల డబుల్స్ జోడీ, భారత్‌కు చెందిన సాత్విక్-చిరాగ్ చివరి వరకూ పోటీలో నిలిచారు, కానీ ఇండోనేషియా ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్‌లో వారి ప్రచారం అర్ధంతరంగా ముగిసింది. జకర్తాలో శుక్రవారం 43 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో 19-21, 16-21 తేడాతో మలేషియాకు చెందిన ప్రపంచ నంబర్ 7 మాన్ వీ చోంగ్-టీ కై వున్ చేతిలో భారత్ జోడీ ఓటమిపాలైంది. జకార్తాలో జరిగిన ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో వారు మరోసారి వెనుకబడి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. ఇది ఈ సంవత్సరం మూడవ బ్యాడ్మింటన్ మేజర్ ఈవెంట్. 2023 ఛాంపియన్‌లైన స్వాత్విక్-చిరాగ్, 68 నిమిషాల రెండవ రౌండ్ పోరులో ప్రపంచ 16వ ర్యాంక్ డానిష్ జంట రాస్మస్ క్జెర్ మరియు ఫ్రెడరిక్ సోగార్డ్‌పై 16-21, 21-18, 22-20 తేడాతో విజయం సాధించి, ఒత్తిడిలో కూడా గొప్ప స్వభావాన్ని ప్రదర్శించారు. గత వారం సింగపూర్ ఓపెన్ సూపర్ 750లో సెమీఫైనల్‌కు చేరుకున్న సాత్విక్-చిరాగ్ జకార్తాలో తమ అత్యుత్తమ ప్రదర్శనను కనబరచలేదు. సింగపూర్‌లో జరిగిన సెమీఫైనల్‌కు వెళ్లే మార్గంలో కొత్త ప్రపంచ నంబర్ 1 జోడీ గో స్జె ఫీ మరియు నూర్ ఇజ్జుద్దీన్‌లను ఓడించారు, అక్కడ వారు చివరికి ఆరోన్ చియా మరియు సోహ్ వూయి యిక్‌లలో తమ ప్రత్యర్థు చేతిలో ఓడిపోయారు.

# ఆర్‌బిఐ రెపోరేట్ @ 0.5%

**ముంబై, జూన్ 6:** విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ముచ్చటగా మూడోసారి ఆర్‌బీఐ సవరించింది. ఈసారి రెపో రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. తాజా తగ్గింపుతో రెపో రేటు 6 శాతం నుంచి 5.50 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన సంగతి తెలిసిందే. తాజా ప్రకటనతో కలుపుకుంటే.. ఈ ఏడాదిలో ఇప్పటివరకు రెపోరేటు ఒకశాతం వరకు తగ్గింది. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణగ్రహీతలపై వడ్డీ భారం ఇంకాస్త తగ్గనుంది. అంతేగాక, మార్కెట్‌లో ద్రవ్య లభ్యత పెరగనుంది. ఇక, స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటును 5.25 శాతంగా, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటును 5.75శాతం ఉంచినట్లు గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. ద్రవ్య పరపతి విధాన కమిటీ సర్దుబాటు వైఖరి నుంచి స్థిర విధానానికి మారాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితులు నెలకొన్నా భారత ఆర్థికవ్యవస్థ బలంగా, స్థిరంగా కొనసాగుతోంది. వేగంగా వృద్ధి చెందుతోంది. పెట్టుబడిదారులకు అపార అవకాశాలు కల్పిస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.5శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసికంలో 6.7శాతం జీడీపీ నమోదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధి రేటు వరుసగా 6.6 శాతం, 6.4శాతం ఉండొచ్చు. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పడుతుండటంతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాలను 4 శాతం నుంచి 3.7 శాతానికి తగ్గిస్తున్నాం. బ్యాంకుల వద్ద నగదు నిల్వల నిష్పత్తిని 100 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తున్నాం. రూ.2.5లక్షల కోట్ల బ్యాంకు నిధులను విడుదల చేయనున్నాం. దీంతో బ్యాంకు మరిన్ని రుణాలు మంజూరు చేసేందుకు వీలు కల్పించినట్లవుతుంది. ఈఏడాది జనవరి నుంచి రూ.9.5లక్షల కోట్లు ద్రవ్యాన్ని వ్యవస్థలోకి తీసుకొచ్చాం. విదేశీ మారక నిల్వలు 691.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. దీంతో మరో 11 నెలల వరకు దిగుమతులకు ఇబ్బంది ఉండదు. ఈక్విటీల్లో లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం ఇవి 1.7 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.



# టెస్లాకు 150 బిలియన్ డాలర్ల లాస్!

**వాషింగ్టన్, జూన్ 6:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య స్నేహ బంధం చెడింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు సొంత డబ్బును నీళ్లలా ఖర్చు చేసిన మస్క్ ఇప్పుడు అదే ట్రంప్ వైఖరిని తప్పుబడుతు న్నారు. ఇటీవల డోజ్ శాఖ నుంచి వైదొలిగిన మస్క్.. బహిరంగంగానే ట్రంప్‌పై సంచలన ఆరోపణలు చేస్తున్నారు. అదే సమయంలో మస్క్‌కుట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్ కూడా ఇస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో మస్క్‌కు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆయన సంస్థ టెస్లా షేర్లు భారీగా పతనమయ్యాయి. గురువారం నాటి ట్రేడింగ్‌లో టెస్లా షేర్లు ఏకంగా 14శాతం పతనమయ్యాయి. దాదాపు 152 బిలియన్ డాలర్ల సంపద ఆవిరైంది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.13 లక్షల కోట్లన్నమాట. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 1 లక్ష కోట్ల మార్క్‌ను కోల్పోయి 916 బిలియన్ డాలర్లకు పడిపోయింది. టెస్లా సంపద ఒక్క రోజులోనే ఈ స్థాయిలో తరిగిపోవడం సంస్థ చరిత్రలోనే ఇదే తొలిసారి కావడం గమనార్హం. అమెరికన్లకు పన్ను తగ్గించేందుకు బిగ్ ట్యాక్స్ బ్రేక్ బిల్లును ట్రంప్ యంత్రాంగం తీసుకొచ్చింది. ట్రంప్‌మస్క్ మధ్య దూరానికి ఈ బిల్లే ప్రధాన కారణమని చెప్తున్నారు. ఈ బిల్లుతో ధనికులకు 4.5 లక్షల కోట్ల డాలర్ల మేర లబ్ధి చేకూరి, పేదలకు ఉద్దేశించిన సంక్షేమ పథకాలు మరుగున పడుతాయని మస్క్ తప్పుబడుతున్నారు. ఇదో అసహ్యకరమైనబిల్లుగా ఆయన అభివర్ణించారు. రుణ పరి మితిని పెంచి అమెరికా ఆర్థికాన్ని దివాలా తీయించేలా ఉన్న ఇలాంటి బిల్లుకు మద్దతిచ్చిన వారికి సిగ్గు ఉండాలని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కిల్ ది బిల్ అంటూ ట్వీట్ చేశారు. అయితే, ఎలక్ట్రిక్ కార్లకు రాయితీ తగ్గింపు అంశం బిల్లులో ఉండటం వల్లే మస్క్ దీన్ని వ్యతిరేకిస్తున్నారని ట్రంప్ వర్గం ఎదురుదాడికి దిగుతున్నది.



## చిన్న మొత్తం గోల్డ్ లోన్స్‌కు ఆర్‌బిఐ సవరింపులు

**న్యూఢిల్లీ, జూన్ 6:** బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలను జారీ చేయనున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ఒకటి రెండు రోజుల్లో కొత్త రూల్స్ వస్తాయని పరపతి విధాన సమీక్ష నిర్ణయాల వెల్లడి సందర్భంగా ఈ అంశంపై ఆయన మీడియాతో మాట్లాడారు. రూ.2.5 లక్షల కంటే తక్కువ రుణాలు తీసుకునే వారికి లోన్‌టువాల్యూ 75 శాతం నుంచి 85 శాతానికి సవరిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ సూచన మేరకు ఆర్‌బీఐ తన మార్గదర్శకాలను సవరించినట్లు తెలుస్తోంది. పసిడి రుణాల విషయంలో బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలకు ఒకేతరహా నిబంధనలు ఉండాలన్న ఉద్దేశంతో ఆర్‌బీఐ ముసాయిదా మార్గదర్శకాలను జారీ చేసిన సంగతి తెలిసిందే. రుణ గరిష్ఠ విలువ, తనఖా రుణం తరహా, చెల్లింపులకు సంబంధించిన రూల్స్‌ను ఇందులో పొందుపరిచింది. మరోవైపు ఆర్‌బీఐ గవర్నర్ నుంచి ఈ ప్రకటన రావడంతో బంగారం తాకట్టు పెట్టి రుణాలు జారీ చేసే సంస్థల షేర్లు రాణించాయి. ముఖ్యంగా మణప్పురం షేర్లు 5.64 శాతం మేర రాణించి రూ.247వద్ద, ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు 6.98శాతం లాభంతో రూ.2,454 వద్ద స్థిరపడ్డాయి.



# తగ్గనున్న హోమ్‌లోన్ ఇఎంఐ భారం


# వాణిజ్యం

**న్యూఢిల్లీ, జూన్ 6:** నెలవారీ చెల్లింపుల వాయిదా భారం మోస్తున్న గృహ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి శుభవార్త చెప్పింది. కీలక వడ్డీరేట్లను ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించి మరింత ఊరట కల్పించింది. ఆర్‌బీఐ ఇలా రెపోరేటును సవరించడం ఈ ఏడాదిలో ఇది మూడోసారి. మొత్తంగా ఇప్పటివరకు ఒక శాతం వరకు వడ్డీరేటును తగ్గించింది. తాజా నిర్ణయంతో గృహ రుణగ్రహీతలపై ఈఎంఐ భారం మరింత తగ్గనుంది. ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకున్న వారికి సవరించిన వడ్డీరేటు ఆధారంగా ఊరట లభించనుంది. 2019 అక్టోబర్ 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటుతో జారీ అయినవే. కాబట్టి వారికి బ్యాంకులు ఆ మేరకు వడ్డీ రేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు.. కొత్తగా రుణాలు తీసుకునే వారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తంరుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణగ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. ఉదాహరణకు ఈ ఏడాది జనవరిలో 20 ఏళ్ల కాల వ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుందాం. అప్పట్లో బ్యాంకు వడ్డీరేటు 8.50శాతం ఉంటే.. నెలకు రూ.43,391 చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు ఆర్‌బీఐ మూడు దఫాల్లో వడ్డీ రేట్లను సవరించడంతో ఈఎంఐ మొత్తం రూ.40,280కి తగ్గనుంది. అంటేనెలకు దాదాపు రూ.3వేల పైనే ఆదా అవుతుంది. దీర్ఘకాలంలో మొత్తంగా దాదాపు రూ.7.12 లక్షల మేర వడ్డీ భారం తగ్గుతుంది. ఒకవేళ ఈఎంఐని స్థిరంగా ఉంచుకొని కాలవ్యవధిని మార్చుకుంటే గనుక.. రుణ చెల్లింపు గడువు దాదాపు మూడు సంవత్సరాల వరకు తగ్గుతుంది. ఈ ఏడాది జనవరిలో 240 నెలల కాల వ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుంటే.. ఆర్‌బీఐ ఊరటతో ఈ కాలవ్యవధి 206 నెలలకు తగ్గుతుంది. అంటే వడ్డీ భారం దాదాపు రూ.14.78 లక్షల మేర ఆదా అవుతుంది.



# ఫీచర్ ఫోన్లలోనూ ఫోన్‌పే!

**న్యూఢిల్లీ, జూన్ 6:** ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే ఫీచర్ ఫోన్ వినియోగదారుల కోసం యూపీఐ ఆధారిత చెల్లింపు సేవల్ని ప్రవేశపెట్టనుంది. దీనికోసం జీఎస్‌పే టెక్నాలజీ కన్వర్జేషనల్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్ గప్‌చుప్‌ను కొనుగోలు చేసింది. ఈ విషయాన్ని కంపెనీ స్వయంగా వెల్లడించింది. రానున్న త్రైమాసికాల్లో భారత్‌లో కొత్త ఫీచర్ ఫోన్‌ల కోసం సొంత యూపీఐ మొబైల్ యాప్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపింది. జీఎస్‌పే అనేది నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అభివృద్ధి చేసిన యూపీఐ 123పే ఆధారంగా పనిచేస్తుంది. ఫీచర్ ఫోన్లు వినియోగించే వారికి యూపీఐ సేవలు అందించేందుకు ఇది సాయపడుతుంది. ఫోన్‌పే ఫీచర్ ఫోన్ల కోసం తీసుకురానున్న కొత్త యాప్ ద్వారా పీ2పీ లావాదేవీలు, ఆఫ్‌లైన్ క్యూఆర్ చెల్లింపులు, ఇతర యూపీఐ వినియోగదారుల నుంచి మొబైల్ నంబర్ ద్వారా చెల్లింపులు చేయడం వంటి ఫీచర్లు అందించనుంది. దీంతో ఫీచర్ ఫోన్‌లు, స్మార్ట్‌ఫోన్‌ల మధ్య చెల్లింపులు చేయడం కూడా త్వరలో సాధ్యం కానుంది. ప్రస్తుతం నోకియాకు చెందిన కొన్ని ఫీచర్ ఫోన్లలో గప్‌చుప్ అప్లికేషన్ అందుబాటులో ఉంది. ఈ యాప్‌లో ఎస్సెమ్మెస్ ద్వారా మీ అకౌంట్ నంబర్‌ను అనుసంధానం చేయొచ్చు. తర్వాత యాప్‌లోని పే ఆప్షన్ ఉపయోగించి మొబైల్ నంబర్ లేదా యూపీఐ ఐడీ ద్వారా పేమెంట్స్ చేయొచ్చు. త్వరలో ఇదే స్థానంలో ఫోన్‌పే కొత్త అప్లికేషన్ తీసుకురానుంది. ఫీచర్‌ఫోన్ వినియోగదారులకు డిజిటల్ చెల్లింపుల సేవలు అందిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫోన్‌పే సహ వ్యవస్థాపకుడు, సీఈఓ సమీర్ నిగమ్ తెలిపారు.




# రెపోరేట్ ఎఫెక్ట్: లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, జూన్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఆర్‌బీఐ ప్రకటనకు ముందు ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కీలక వడ్డీ రేట్ల సవరించిన అనంతరం దూసుకెళ్లాయి. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లోనూ కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. ఇప్పుడు ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. అప్పటి వరకు నష్టాల్లో ట్రేడయిన సూచీలు ఈ ప్రకటనతో లాభాల బాట పట్టాయి. బ్యాంక్, ఆటో, రియాల్టీ షేర్లు రాణించాయి. ఒక దశలో సెన్సెక్స్ 800 పాయింట్ల మేర పెరగ్గా.. నిఫ్టీ 25,000 పైన స్థిరపడింది. సెన్సెక్స్ ఉదయం 81,434.24 పాయింట్ల (క్రితం ముగింపు 81,442.04) వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఆర్‌బీఐ ప్రకటన ముందు కాసేపు నష్టాల్లో ట్రేడయింది. ఆ తర్వాత రాణించిన సూచీ ఇంట్రాడేలో 82,299.89 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 746 పాయింట్ల లాభంతో 82188.99వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 25,029 వద్ద గరిష్ఠాన్ని చేరి, చివరకు 252 పాయింట్ల లాభంతో 25003 వద్ద ముగిసింది. బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, మారుతీ సుజుకీ, ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫిన్ సర్వ్, ఎటర్నల్, టాటాస్టీల్, ఎంఅండ్ఎం, కోటక్ మహీంద్రా బ్యాంక్, టైటాన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఎస్బీఐ, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్‌సిమెంట్ షేర్లులాభపడ్డాయి. భారతీఎయిర్ టెల్, సన్‌ఫార్మా మాత్రమే నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.06 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3,379 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14